ఈనాడు
పశ్చిమగోదావరి

సోమవారం 14 ఆగస్టు 2017 | 16 పేజీలు

సాగు'నీరు' గారి.. ఆశలు తడారి..!

కృష్ణా ఆయకట్టును వెన్నాడుతున్న దుర్భిక్షం

10 వేల ఎకరాల్లో పడని నాట్లు

కృష్ణా ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగు నీరు అందిస్తామని ప్రభుత్వం ముందుగానే ప్రకటించింది. ఆ దిశగా జులై మొదటి వారంలో కృష్ణా- ఏలూరు కాలువకు నీరు వదిలారు. రైతులు ఎంతో సంబరపడి సాగు పనులు మొదలుపెట్టారు. ఇదంతా మూణ్నాళ్ల ముచ్చటగానే మిగిలింది. కొద్ది రోజులకే కాలువలో నీరు అడుగంటింది. ఇప్పుడు నారుమడులు, నాట్లు తడులు సక్రమంగా అందక అన్నదాతలు తీవ్ర నిరాశలో కూరుకుపోయారు.



ఏలూరు మండలం పోణంగి వద్ద నీరందని పొలాలు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే

కృష్ణా ఏలూరు కాలువ పరిధిలో పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల్లో 58 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ఒక్క పశ్చిమగోదావరి జిల్లాలోనే 55 వేల ఎకరాల వరకు వరి మాగాణి ఉంది. పెదపాడు, ఏలూరు, దెందులూరు మండలాల్లో విస్తరించి ఉన్న 55 వేల ఎకరాల్లో ఏటా ఖరీఫ్, రబీలలో వరి పంటలు, మూడో పంటగా పెసర, మినుము సాగుచేస్తూ వస్తున్నారు. రాష్ట్ర విభజన తర్వాత తలెత్తిన పరిణామాలతో కృష్ణా- ఏలూరు కాలువకు నీటి విడుదల పూర్తిగా తగ్గిపోయింది. గత మూడేళ్లుగా రెండు పంటలు పండించే పరిస్థితి లేకుండా పోతోంది. ఈ ఏడాది మాత్రం పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా జులై నెలలోనే ప్రభుత్వం ఈ కాలువకు సాగునీరు విడుదల చేసింది. దీంతో పాటు ముందస్తుగా ఖరీఫ్ సాగు చేపట్టాలని జిల్లా అధికారులు రైతుల వెంట పడ్డారు. ఈ నేపథ్యంలో 55 వేల ఎకరాలకు సరిపోయేట్టుగా రైతులు నారుమళ్లు వేశారు. ప్రారంభంలో కృష్ణా నీరు వదలడం, వర్షాలు కురవడంతో కొంతమంది నాట్లు కూడా వేశారు. క్రమంగా పరిస్థితులు మారిపోయాయి. కాలువ ఎండి పోయింది. దీంతో 10 వేల ఎకరాల్లో ఇంకా నాట్లు పడలేదు. ప్రధానంగా పెదపాడు, ఏలూరు మండలాల్లో సాగు ముందుకు సాగడంలేదు. ప్రస్తుత ఖరీఫ్‌లో పెదపాడు మండలంలో 6,600 హెక్టార్లలో నాట్లువేయాల్సి ఉండగా.. 4500 హెక్టార్లలో మాత్రమే వేశారు. ఏలూరు మండలంలో 3700 హెక్టార్లలో నాట్లు వేయాల్సి ఉండగా 2 వేల హెక్టార్లలో మాత్రమే వేశారు. కొద్ది రోజుల క్రితం నీరు అందక నాట్లు వేసిన పొలాలు (మిగతా 7లో)



☛ ఆచంట మండలం వల్లూరు శివారు శీలంవారిపాలేనికి చెందిన ఈ యువకుడు పేరు కడలి జనార్దనరావు. డిగ్రీ వరకు చదువుకున్నా ఎటువంటి ఉద్యోగం రాలేదు. సొంతగా ఫ్యాన్సీ దుకాణం పెట్టుకొని వ్యాపారం చేసుకుందామని బీసీ కార్పొరేషన్ ద్వారా 2016లో స్వయం ఉపాధి సోపానం పథకంలో దరఖాస్తు చేసుకున్నారు. ఇంటర్వ్యూ అనంతరం రుణం మంజూరుకు ఎంపీడీఓ భీమలాపురం ఆంధ్రా బ్యాంక్‌కు సిఫార్సు చేశారు. కానీ, ఏడాది గడిచినా నేటివరకు బ్యాంకు ప్రతినిధులు రుణం మంజూరు చేయలేదు. బ్యాంకు చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగారు. సదరు మేనేజరు మాత్రం రుణం ఇచ్చేది లేదని తేల్చేశారు. చివరకు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా నేటి వరకు సమాధానమూ రాలేదు. మరో విశేషమేమిటంటే ఇదే బ్యాంకునకు 2016 ఏడాదిలో 235 యూనిట్లు కేటాయించగా ఇప్పటి వరకు 35 మందికి మాత్రమే రుణాలు మంజూరు చేశారు.



☛ ఆచంట మండలం కొడమంచిలికి చెందిన చెల్లా సుభాకర్ 10వ తరగతి వరకు చదువుకుని కార్పెంటర్ పని చేస్తున్నారు. చిత్రిక మిషన్ కొనుగోలు చేసుకుందామనే ఆలోచనతో 2016లో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణం మంజూరుకు దరఖాస్తు చేసుకున్నారు. అధికారులు ఎంపిక చేయడంతో ఆరు నెలల క్రితం రూ. 50 వేల రాయితీ కూడా మంజూరైంది. బ్యాంకు అధికారులు మాత్రం నేటి వరకు రుణం అందించలేదు.

స్వయం ఉపాధి దా'రుణం'

✷ అందని ఆర్థిక సాయం ✷ ఆందోళనలో లబ్ధిదారులు

నిరుద్యోగులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం రాయితీతో వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాలు మంజూరు చేస్తోంది. జిల్లాలో అనేక మంది స్వయం ఉపాధి సోపానం పథకం కింద దరఖాస్తు చేసుకున్నా రుణాలు మాత్రం అందడం లేదు. బ్యాంకు అధికారుల అలసత్వం ఇందుకు కారణంగా తెలుస్తోంది.

భీమవరం; ఆచంట, న్యూస్‌టుడే

జిల్లాలో దరఖాస్తుల లక్ష్యాలు, ప్రభుత్వం కేటాయించే రుణ మొత్తం పెద్ద సంఖ్యలో కనిపిస్తోంది. క్షేత్ర స్థాయిలో రుణాలు పొందే వారి సంఖ్య మాత్రం చాలా తక్కువగా ఉంటోంది. రుణాలకోసం చేసుకున్న దరఖాస్తులను ఎంపీడీఓ, పురపాలక సంఘాధికారులు వాటి పరిధిలోని బ్యాంకులకు పంపించేస్తున్నారు. అంతవరకు అంతా బాగానే ఉంటోంది. రుణం ఇచ్చే బ్యాంకుల వద్దే సమస్య ఎదురవుతోంది. ఫలానా గ్రామం నుంచి ఎవరూ రుణాలు చెల్లించడం లేదని కొన్ని బ్యాంకుల అధికారులు, దరఖాస్తుదారుపై నమ్మకం లేదని మరికొన్ని బ్యాంకుల అధికారులు సాకులు చెబుతూ రుణాలు మంజూరు చేయడం లేదు. వచ్చిన దరఖాస్తుల్లో సగం మందికైనా రుణాలు ఇచ్చిన పాపాన పోలేదు. ఫలితంగా యువత బ్యాంకుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. గత ఆర్థిక వత్సర లక్ష్యాలు పూర్తి కాకుండానే నడుస్తున్న ఆర్థిక సంవత్సరానికి(2017-18) మళ్లీ రుణాలు ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించింది. వివిధ కార్పొరేషన్ల ద్వారా 25128 మందికి రూ.523 కోట్ల రుణాలివ్వడానికి ప్రతిపాదనలు తయారు చేసింది. ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకు (మిగతా 2లో)



గంజాయి, మత్తు ఇంజక్షన్లు, నిషేధిత ఔషధాలు, అధిక సామర్థ్యం కలిగిన దగ్గు మందులు, గుట్కాలు. . వెరసి జిల్లా యువత మత్తు ఊబిలోకి కూరుకుపోతోంది. పచ్చని పశ్చిమలో విష సంస్కృతి కోరలు చాస్తుంటే చాకచక్యంగా పని చేయాల్సిన పలు శాఖల అధికారులు మత్తు నిద్రలో జోగుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రంగాల ప్రముఖులు, ధనవంతుల పిల్లలు మాదక ద్రవ్యాలు వినియోగిస్తున్నారంటున్న ఆరోపణల నేపథ్యంలో జిల్లాలో చాప కింద నీరులా విస్తరిస్తున్న మత్తు పదార్థాల మహమ్మారి ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నిరోధక చట్టం (ఎన్.డి.పి.ఎస్.) ప్రకారం మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా, గంజాయి సాగు, వివిధ నిషేధిత ఉత్పత్తుల దిగుమతులు, అమ్మకాలను అధికారులు అడ్డుకోవాల్సి ఉంది. జిల్లాలో మితిమీరుతున్న మత్తు సంస్కృతి, వివిధ శాఖలు చేపట్టాల్సిన చర్యలు, పట్టుబడిన ఉదంతాలపై 'ఈనాడు-ఈటీవీ' పరిశీలన కథనం.

మత్తు.. యువత చిత్తు!

శాఖల మధ్య సమన్వయ లోపం... అక్రమార్కులకు వరం

జిల్లాలో పెరుగుతున్న మాదకద్రవ్యాల రవాణా, వినియోగం

లింగపాలెం, జంగారెడ్డిగూడెం అర్బన్, న్యూస్‌టుడే

పోలీసు, ఆబ్కారీ, నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో, రెవెన్యూ, కస్టమ్స్, ఇంటలిజెన్స్, వ్యవసాయ, ఉద్యాన, అటవీ తదితర శాఖలు సమష్టిగా ప్రజల సహకారంతో గంజాయి సాగు, రవాణా, మాదకద్రవ్యాల అమ్మకాలు, వినియోగం వంటి వాటిని అదుపుచేయాల్సి ఉంది. అయితే నిఘా విభాగం సమాచారం మేరకు జిల్లాలో పోలీసులు మాత్రమే ఆ దిశగా తనిఖీలు, దాడులు చేస్తున్నారు. ఇతర శాఖల అధికారులు తమకు పట్టీపట్టనట్లు వ్యవహరించడం పలు ఆరోపణలకు కారణం అవుతోంది. వ్యసనాలకు బానిసలైన యువతను ఆసరాగా (మిగతా 7లో)



దాడుల్లో పట్టుబడిన గంజాయిని దహనం చేస్తున్న అధికారులు(దాచిన చిత్రం)

వనం మనం.. పచ్చదనం కనం...

☛ ప్రచారానికే పరిమితమైన కార్యక్రమం ☛ నాటిన మొక్కలు వేలల్లో.. బతికినవి వందల్లో

తణుకు, న్యూస్‌టుడే

పశ్చిమను పచ్చని వనాలతో నింపాలి.. ప్రతీ పట్టణం, పల్లె మొక్కలతో స్వాగతం పలకాలి. ఇందుకు అంతా సహకరించాలి. అప్పుడే కాలుష్య నివారణ జరిగి పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందంటూ మంత్రులు, నాయకులు, అధికారులు గతంలో పిలుపునిచ్చారు. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. అయితే అవి ఆచరణకు నోచుకోలేదు. ఫలితంగా మొక్కల సంరక్షణ మొక్కుబడిగా మారింది. దీంతో వనం-మనం లక్ష్యం అనుకున్న విధంగా సాగటం లేదు.

జిల్లాలో చేపట్టిన వన మహోత్సవం ప్రచారానికే పరిమితమవుతోంది. వర్షాకాలంలో మొక్కలు నాటితే అవి బతికి వేగంగా పెరుగుతాయని భావించి నియోజకవర్గానికి 10 నుంచి 15 వేల మొక్కలు నాటాలని సంబంధిత శాసనసభ్యులు అధికారులు, కిందిస్థాయి ప్రజాప్రతినిధులు, నాయకులను ఆదేశించారు. అయితే వారు అంతగా పట్టించుకోలేదు. కొన్ని ప్రాంతాల్లో మాత్రం అట్టహాసంగా చేపట్టారు.

1.25 కోట్లు నాటాలని లక్ష్యం..

వన మహోత్సవం ద్వారా జిల్లా వ్యాప్తంగా గతేడాది కోటి మొక్కలు నాటితే ఈ ఏడాది 1.25 కోట్లు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్రస్తుతం వర్షాకాలం సగం పూర్తయింది. ఇప్పటి వరకు సుమారు 30 వేలు నాటినట్లు అంచనా. ఒక్కో దానికి రూ.10 నుంచి రూ.20 ఖర్చయినట్లు అధికారులు చూపించారు. నాటిన వాటిల్లో 60 శాతం మేర సరైన సంరక్షణ లేక చనిపోయాయి. కొన్ని పట్టణాల్లో పశువులకు మేతగా ఉపయోగపడుతున్నాయి. ఏలూరు, భీమవరం, తణుకు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, పాలకొల్లు, నరసాపురం, కొవ్వూరు వంటి పట్టణాల్లో డ్రెయినేజీల నుంచి రహదారుల వరకు అంతా కాంక్రీట్ జంగిల్‌గా మార్చారు. కొంత మందికి మొక్కలను పెంచాలని ఆసక్తి ఉన్నా స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం రహదారుల పక్కన, పాఠశాలలు, ప్రభుత్వ ఖాళీ స్థలాలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో నాటాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా వనం-మనం, నీరు-చెట్టు, వన మహోత్సవం వంటి పేర్లతో ఏటా వనాలు నాటే కార్యక్రమం చేపడుతోంది. నాటిన మొక్కలు వృక్షాలయ్యేంత వరకు సంరక్షించాల్సి ఉన్నా కనీస రక్షణ చర్యలు చేపట్టడం లేదు సరికదా ఉన్న వాటిని తొలగిస్తున్నారు. ఉదాహరణకు తణుకు పురపాలక సంఘ పరిధిలో వెంకట్రాయపురం నుంచి వీరభద్రపురం వెళ్లే ఆర్‌అండ్‌బీ రహదారిలో మానులైన వృక్షాలను నరికివేయడంతో అటుగా వెళ్లే ప్రయాణికులకు నీడ కరవైంది. గతేడాది వనం-మనం కార్యక్రమంలో పది వేల మొక్కలు నాటితే వందల సంఖ్యలో మాత్రమే ప్రస్తుతం ఉన్నాయి. పాలకొల్లు పురపాలక సంఘ పరిధిలో మొక్కల పెంపకాన్ని తెలుసుకోనేందుకు జియో ట్యాగింగ్ చేసినా ఫలితాలు అంతంత మాత్రమే.



తణుకు-వేల్పూరు రహదారిలో మోడులుగా మిగిలిన చెట్లు

నాటిన మూడు రోజులకే మాయం..

నారు పోసే వారు ఉన్నా నీరు పోసే వారు లేక నాటిన కొన్ని మొక్కలు మూడు రోజులకే మృత్యువాత పడుతున్నాయి. ప్రధానంగా పట్టణాల్లో సరైన రక్షణ ఏర్పాట్లు చేయకపోవటంతో కనుమరుగవుతున్నాయి. మరోవైపు ఏపుగా పెరిగినవి పశువులకు మేతగా ఉపయోగపడుతున్నాయి. తద్వారా రూ.కోట్ల ప్రజాధనం వృథా అవుతోంది. ఇప్పటికైనా మొక్కల సంరక్షణకు పటిష్ఠ చర్యలు చేపట్టి పర్యావరణాన్ని పరిరక్షించాలని వృక్ష ప్రేమికులు కోరుతున్నారు.

మొక్కలు పంపిణీ చేయడమే మా బాధ్యత

పట్టణాలు, పల్లెలు అని తేడా లేకుండా రహదారుల పక్కన నాటేందుకు అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలను ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. ఎన్ని అవసరమైనా ఇచ్చేందుకు సిద్ధం. సరఫరా చేయడం వరకే మా బాధ్యత. వాటిని సంరక్షించాల్సిన బాధ్యత పంచాయతీలు, పురపాలక సంఘాలదే. రహదారులు, భవనాల విస్తరణ సందర్భంగా చెట్లను తొలగించాలంటే అటవీ శాఖ అనుమతి తీసుకోవాలి.

- బి.రామకృష్ణ, అటవీ శాఖ అధికారి,, ఏలూరు.



తణుకు పురపాలక సంఘ పరిధిలో మొక్కలకు సంరక్షణగా ఏర్పాటు చేసిన ట్రీగార్డుల దుస్థితి

చనిపోయిన అడవిపంది స్వాధీనం

ఇద్దరిని అదుపులోకి తీసుకున్న అటవీశాఖ అధికారులు

జంగారెడ్డిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం శివారు భైరేరు వంతెన వద్ద చనిపోయిన అడవి పందిని జంగారెడ్డిగూడెం అటవీశాఖ అధికారులు ఆదివారం స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. జంగారెడ్డిగూడెం అటవీ క్షేత్రాధికారి కె.శ్రీవాణి కథనం ప్రకారం... గోపాలపురం మండలం కొవ్వూరుపాడుకు చెందిన ప్రధాన నిందితుడు దేవరకొండ వీరబాబు(23)ను మరొక కాపలాదారుడు(పైలెట్)ను జంగారెడ్డిగూడెం సమీప ప్రాంతాలలో అడవి పందిని అమ్ముడానికి వస్తున్నారనే సమాచారం మేరకు కాపు కాసి పట్టుకున్నామని అటవీశాఖ అధికారులు తెలిపారు. వచ్చిన రహస్య సమాచారం మేరకు నిందుతుల నుంచి చనిపోయిన అడవి పందిని స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. పశువైద్యులు సెలవులో ఉండటంతో పందిని అటవీశాఖ కార్యాలయంలో భద్రపరిచినట్లు తెలిపారు. ఏడాదిన్నర వయస్సున్న అడవి పంది 48 కిలోల బరువు ఉన్నట్లు డీఆర్వో కరుణాకరన్ తెలిపారు. సోమవారం పట్టుకున్న అడవి పందికి శవపంచనామా నిర్వహించి నిందుతులను అరెస్టు చేస్తామని క్షేత్రాధికారి కె.శ్రావణి తెలిపారు. ఈ దాడుల్లో పారెస్టు బీట్ అధికారి కె.సత్యనారాయణ, అసిస్టెంట్ బీటు అధికారి పి.శ్రీనివాసులు పాల్గొన్నారు.



నిందుతుడు వీరబాబు



స్వాధీనం చేసుకున్న అడవిపంది

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

జొబ్లిరోడ్డు (తాడేపల్లిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి (35) మృతి చెందిన ఘటన ఆదివారం చేబ్రోలు రైల్వేస్టేషన్‌లో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉంగుటూరు మండలం చేబ్రోలు రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి పట్టాలు దాటుతూ ఎగువకు వెళ్లే రైలు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు నలుపు, ఎరుపు, తెలుపు, సిమెంట్ రంగు గళ్లు కలిగిన పొడుగు చేతుల చొక్కా, ముక్కుపొడి రంగు బనియన్, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు. కుడిచేతిపై 'వి' రమణ అని పేరుగల పచ్చబొట్టు ఉంది. ఈ ఘటనపై రైల్వే ఎస్సై బి.సూర్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుని వివరాలు తెలిసిన వారు 94943 98937 నంబర్కు ఫోన్‌చేసి సమాచారం తెలియజేయాలని సూచించారు.



సంఘటన ప్రాంతంలో మృతదేహం

(మొదటిపేజీ తరువాయి) లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియ చేపట్టనున్నారు.

ఏటా వందల కోట్లలో నిధులు కేటాయిస్తున్నా లబ్ధిదారులకు మాత్రం ఆ స్థాయిలో అందడం లేదు. రుణాలు మంజూరయ్యాయంటూ అధికారులు దరఖాస్తులు కోరడం, ఇంటర్వ్యూలు నిర్వహించడం వంటివి ఏటా తంతులా జరిగిపోతోంది. రుణం పొందేటప్పటికి చాలామందికి రావడం లేదు. బ్యాంకుల్లో పరపతి ఉన్నవారికి.. సిఫారసులు చేసుకునేవారికి.. బ్యాంకు ప్రతినిధులను ప్రసన్నం చేసుకున్న వారికి మాత్రం రుణాలు మంజూరవుతున్నాయనే ఆరోపణలు లేకపోలేదు. ఇటీవల కొన్నిచోట్ల రుణం మంజూరు చేస్తున్నా వాటిని డిపాజిట్లు చేసుకుని ప్రభుత్వం ద్వారా వచ్చే రాయితీ సొమ్ము మాత్రమే లబ్ధిదారులకు అందజేస్తున్నారు. దరఖాస్తు చేసుకున్న 40 శాతంమంది కూడా రుణం పొందలేకపోతున్నారు.

స్వయం ఉపాధి దా'రుణం'

దరఖాస్తు దారులు కార్యాలయాల చుట్టూ తిరగడానికి రూ.వేలల్లో ఖర్చుచేస్తున్నారు. పనులు మానుకొని సమయం కేటాయిస్తున్నా ఆఖరికి దరఖాస్తుదారుకు శ్రమ, ఖర్చే మిగులుతుంది.

అందరికీ రుణాలు మంజూరవుతున్నాయి

వివిధ కార్పొరేషన్లలో దరఖాస్తు చేసుకున్న అందరికీ రుణాలు మంజూరవుతున్నాయి. రుణాలు మంజూరు కాకపోవడం వంటివి జరగలేదు. ఈ రుణాలను వినియోగించుకుని చాలామంది ఉపాధి పొందుతున్నారు.

- పి.సూర్యారావు లీడ్‌బ్యాంకు మేనేజరు

2016-17 సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలు.. వచ్చిన దరఖాస్తులు

కార్పొరేషన్	లక్ష్యం		బ్యాంకులకు పంపించిన దరఖాస్తులు	
	దరఖాస్తులు	రుణం (రూ.కోట్లు)	దరఖాస్తులు	రుణం (రూ.కోట్లు)
ఎస్సీ కార్పొరేషన	6368	170.73	6055	82.04
కాపు కార్పొరేషన్	7630	131.79	11646	158.15
బీసీ కార్పొరేషన్	10394	106.84	8803	114.35
మైనారిటీ కార్పొరేషన్	315	6.02	212	2.62
క్రిష్టియన్ కార్పొరేషన్	190	3.76	212	3.60
ఎస్టీ కార్పొరేషన్	355	5.10	298	3.38
మొత్తం	25252	424.25	27226	364.18

2017-18 ఆర్థిక సంవత్సరంలో వివిధ కార్పొరేషన్ల రుణాల వివరాలు

కార్పొరేషన్	లబ్ధిదారులు	రుణ మొత్తం
ఎస్సీ కార్పొరేషన్	9252	రూ.198 కోట్లు
బీసీ కార్పొరేషన్	5348	రూ.107 కోట్లు
కాపు కార్పొరేషన్	9000	రూ.180 కోట్లు

విశాఖపట్నం జట్టు ఘన విజయం

కడప క్రీడలు, న్యూస్‌టుడే: అండర్-16 అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా స్థానిక వైఎస్ఆర్ఆర్-ఏసీఏ స్టేడియంలో జరుగుతున్న చివరి రోజు మ్యాచ్‌లో విశాఖపట్నం ఇన్నింగ్స్ 30 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఓవర్‌నైట్ స్కోరు 10/1తో బ్యాటింగ్ ప్రారంభించిన పశ్చిమగోదావరి జట్టు 90 పరుగులకు ఆలౌట్ అయింది.

స్కోరు వివరాలు: పశ్చిమ గోదావరి జట్టు మొదటిఇన్నింగ్స్ 168/10, విశాఖ జట్టు మొదటి ఇన్నింగ్స్-288/10, పశ్చిమగోదావరి జట్టు రెండో ఇన్నింగ్స్ 90/10 చేసిన విషయం తెలిసిందే.

బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, వేలేరుపాడు న్యూస్‌టుడే

కొండల్లో బతుకులు... పైగా పోషకాహారలోపం. చిన్నారులు, బాలింతలు, గర్భిణులు అయితే రక్తహీనతతో బాధపడుతుంటారు. అందుకే ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పోషకాహారం ఇవ్వాలని నిర్ణయించింది. కేఆర్‌పురం ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, అంగన్‌వాడీల్లో గిరిజన విద్యార్థులు, మహిళలకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందిస్తున్నారు. లక్ష్యం మంచిదే అయినా.. ఆచరణలో గిరిజనుల కడుపు కొడుతున్నారు.

'గుడ్డు'లో మెల్ల



★ మన్యంలో నాసిరకం, కుళ్లిపోయిన కోడిగుడ్ల సరఫరా

★ అవే పిల్లలు, బాలింతలు, గర్భిణులకు పోషకాహారం

ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో గిరి గోరుముద్దలు, అన్న అమృతహస్తం వంటి ప్రత్యేక పథకాల అమలు చేస్తూ పోషకాహారాన్ని అందిస్తోంది. ఈ కేంద్రాలకు సరకులు ఎప్పుడూ సకాలంలో సక్రమంగా అందవు. దీనిపై పర్యవేక్షణ కూడా ఉండదు. సరకుల సరఫరా గుత్తేదారుల ఇష్టారాజ్యంగానే నడిచిపోతూ ఉంటుంది. మారుమూల గ్రామాల్లో పరిస్థితి మరింత దయనీయం.

అంగన్‌వాడీ కేంద్రాలు

బుట్టాయగూడెం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో 248 ప్రధాన, 99 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో 0-5 సంవత్సరాల వయసు ఉన్న 11,360 మంది చిన్నారులు, 1339 మంది గర్భిణులు, 1122 మంది బాలింతలు ఉన్నారు. పోలవరం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో 70 ప్రధాన, 19 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. గర్భిణులు 363, బాలింతలు 341, చిన్నారులు 2740

ఇవీ పథకాలు

★ మన్యంలో గిరి గోరుముద్దలు పథకం కింద 6 నెలలు నుంచి 3 ఏళ్ల వయసు లోపు పిల్లలకు కేంద్రాల్లో ఆహారం వండిపెడతారు. వీరికి 26 రోజులకు 3 కిలోల బియ్యం, అరకిలో చొప్పున కందిపప్పు, మంచినూనె కేటాయిస్తారు. రోజూ ఒక కోడిగుడ్డు, 100 ఎంఎల్ పాలు ఇవ్వాలి.

★ అన్న అమృతహస్తం పథకం కింద గర్భిణులు, బాలింతలకు ప్రతిరోజూ 30 గ్రాముల కందిపప్పు, 125 గ్రాముల బియ్యం, 16 గ్రాముల మంచినూనె ఇవ్వాలి. కేంద్రాల్లో ఉడికించిన ఒక కోడిగుడ్డు, 200 ఎంఎల్ పాలు ఇవ్వాలి.

★ 3 నుంచి 5 ఏళ్ల లోపు వయసు కలిగిన పిల్లలకు రోజూ 75 గ్రాముల బియ్యం, 15 గ్రాముల కందిపప్పు, 5 గ్రాముల మంచినూనె ఇవ్వాలి. వీటితో పాటూ ఒక కోడిగుడ్డు, 100 ఎంఎల్ పాలు ఇవ్వాలి. ప్రతి నెలా 1వ తేదీన కేంద్రాల్లో పోషకాహార ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించి సరకులను గర్భిణులు, బాలింతలకు ఇళ్లకు ఇవ్వాలి. కేంద్రాలకు సరకులను 25 రోజులకు సరిపడా సరఫరా చేయాలి. కోడిగుడ్లను మాత్రం ప్రతి 15 రోజులకు ఒకసారి సరఫరా చేయాలి.



కామయ్యకుంటలో భోజనాలు చేస్తున్న విద్యార్థినులు



సరఫరా చేసిన నాసిరకం కోడిగుడ్లు

★ కామయ్యకుంట ఆశ్రమ బాలికల పాఠశాలలో 3 నుంచి 10వ తరగతి వరకూ 204 మంది బాలికలు ఉన్నారు. ఆహారపట్టిక ప్రకారం ఉదయం విద్యార్థినులకు కిచిడీ, మధ్యాహ్నం కాయకూర కలుపుతో కూడిన పప్పు, సాంబారు, ఉడికించిన కోడిగుడ్డు, మజ్జిగతో భోజనం పెట్టాలి. 'న్యూస్‌టుడే' పరిశీలనలో కోడిగుడ్లు నాసిరకంగా కనిపించాయి.



ఐసీడీఎస్ మార్క్‌తో కె.బొత్తప్పగూడెం అంగన్‌వాడీ కేంద్రానికి సరఫరా చేసిన గుడ్లు

★ బుట్టాయగూడెం మండలం కె.బొత్తప్పగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో ఆయా ఈ ఏడాది జనవరిలో పదవీ విరమణ చేశారు. అప్పటి నుంచీ ఈ ఉద్యోగం భర్తీ కాలేదు. దీంతో అంగన్‌వాడీ కార్యకర్తే ఆహారాన్ని వండి పెడుతున్నారు. గ్రామంలోని గిరిజన సంక్షేమ పాఠశాల ఆవరణలోని ఒక రేకుల షెడ్డులో ఈ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. పైకప్పు నుంచి లోపల వర్షం కురవడంతో నిర్వహణకు పలు ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉండగా నాణ్యత లేని కోడిగుడ్లనే అందిస్తున్నారు.

పాడైపోతున్నాయి



అంగన్‌వాడీ కేంద్రం ద్వారా పౌష్టికాహారం సక్రమంగానే అందిస్తున్నారు. కానీ నాకు ఇచ్చే కోడిగుడ్లు పాడైపోతున్నాయి. వీటి విషయమై అంగన్‌వాడీ కార్యకర్తకు చెబితే వేరే వాటిని అందిస్తున్నారు.

- పెయ్యల సుహాసిని, గర్భిణి, దిబ్బగూడెం

పది రోజులు ఇవ్వలేదు



నాకు ఆరు నెలల బాబు ఉన్నాడు. నేను, మా బాబు అంగన్‌వాడీ కేంద్రంలో పది రోజుల పాటు కోడిగుడ్లు ఇవ్వలేదు. ఈ నెల 7వ తేదీ నుంచి ఇస్తున్నారు. కొత్తగా సరఫరా చేసిన కోడిగుడ్లు నాసిగా ఉంటున్నాయి.

- పైదా కనకరత్నం, బాలింత, కె.బొత్తప్పగూడెం

గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాల్లో విద్యార్థులకు పోషకాహారాన్ని అందించేందుకు కేఆర్‌పురం ఐటీడీఏ ద్వారా గిరిజన సంక్షేమ శాఖ ఏటా సుమారు రూ.6 కోట్ల వరకూ ఖర్చు చేస్తోంది.

ఏటా రూ.6 కోట్లు

ఈ నిధులు నాలుగు విడతలుగా విడుదల అవుతున్నాయి. ఈ విద్యా సంవత్సరంలో ఇంతవరకూ రెండు విడతలుగా రూ.2.11 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. కాస్మోటిక్స్ కోసం ఒక్కో విడతలో సుమారు రూ.17 లక్షలు విడుదల చేస్తోంది.

ప్రతి నెలా రూ.9 లక్షలు

జిల్లాలో 18 అంగన్‌వాడీ ప్రాజెక్టులు ఉన్నాయి. ఒక్కో ప్రాజెక్టు పరిధిలోని కేంద్రాలకు ప్రతి నెలా గుడ్లు సరఫరా చేసేందుకు గుత్తేదారుకు రూ.8 -9 లక్షలు ఖర్చు చేస్తున్నారు. పత్రిక ధరతో పాటు రవాణా ఛార్జీలను అదనంగా చెల్లిస్తున్నారు. 15 రోజులకు ఒకసారి సరఫరా చేస్తున్నారు. అవి నిల్వ ఉండకుండా రంగులతో ముద్రలు వేస్తున్నారు. ఆకుపచ్చ రంగు మొదటి వారం, పసుపు రంగు రెండో వారం వాడాలి.

టెండర్ల ప్రక్రియ ఇలా

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు ఐటీడీఏ పరిధిలో 25 ఉన్నాయి. వీటిలో 6200 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరికి పోషకాహారాన్ని అందించేందుకు సరకులను సరఫరా చేయడానికి గిరిజన సహకార సంస్థ ద్వారా గుత్తేదారులకు ప్రతి మూడు నెలలకు ఒకసారి టెండర్ల ప్రక్రియను నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది జూన్‌లో ఐటీడీఏ వద్ద దాదాపు 25 రకాల సరకులు సరఫరా చేసేందుకు నిర్వహించారు. కోడిగుడ్లను నాణ్యతతో 40 నుంచి 50 గ్రాముల బరువు కలిగినవి సరఫరా చేయాలి. ఆ రోజు ఉన్న మార్కెట్ ధరకు అదనంగా ఒక్కో గుడ్డుకు 0.45 పైసలు గుత్తేదారుకు చెల్లించాలి.


లోపాలు లేకుండా సరఫరా చేస్తున్నాం

ఆశ్రమ పాఠశాలలకు సరకులను సక్రమంగా సరఫరా చేస్తున్నామని **జీసీసీ మేనేజరు జి.రామారావు** తెలిపారు. కోడిగుడ్లను నిర్దేశించిన బరువు ఉన్న వాటినే అందించాలి. సరఫరా చేసే సరకుల నమూనాలను ఏటీడబ్ల్యూవోలు అన్ని పాఠశాలలకు అందించారు. వాటి ప్రకారం నాణ్యతతో సరకులను సరఫరా చేస్తారని అన్నారు.

★ అంగన్‌వాడీ కేంద్రాలోని చిన్నారులకు ఉదయం అందించే పాల ప్యాకెట్లు లీకవుతున్నాయి. వేలేరుపాడు మండలం బండ్లబోరు, శివకాశీపురం అంగన్‌వాడీలతో పాటు అన్ని కేంద్రాల్లో చిన్నారులకు పాలు సక్రమంగా అందడం లేదు. దీంతో కేంద్రానికి వచ్చే కొద్దిమంది చిన్నారులకు కార్యకర్తలు భోజనం పెడుతున్నారు.



లీకవుతున్న పాల ప్యాకెట్లు



నకిలీ పురుగుమందులపై వ్యవసాయశాఖ నిర్లక్ష్యం

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: నకిలీ పురుగు మందులను అరికట్టడంలో వ్యవసాయశాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ విమర్శించారు. 'నకిలీ పురుగు మందులు- నష్టపోతున్న రైతులు' అనే అంశంపై ఏలూరు అన్నేభవనంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏటా నకిలీ పురుగు మందుల వల్ల జిల్లాలో రైతులు కోట్లాది రూపాయల మేర నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వినియోగంలో ఉన్న పురుగు మందుల్లో 40శాతం నకిలీవేనని అనేక సర్వేల్లో తేలిందన్నారు. వీటి నియంత్రణ బాధ్యత వ్యవసాయశాఖదేనని, అయితే ఆ శాఖ నిఘా ఎక్కడా కనిపించడంలేదన్నారు. గత ఏడాది కాలంలో వీటిపై పట్టుమని పది కేసులు కూడా నమోదు కాలేదన్నారు. ఈ విషయంలో వ్యవసాయశాఖ కార్యాచరణను ప్రకటించాలని కోరారు.

16న ఎల్‌ఎల్‌ఆర్ మేళా

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: రవాణేతర ఆటో రిక్షా కలిగి ఉండి ట్రాన్స్‌పోర్ట్ లైసెన్సు లేనివారి కోసం ఈనెల 16 నుంచి 19వ తేదీ వరకు ఏలూరులో జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో ఎల్‌ఎల్‌ఆర్ మేళా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు జిల్లా రవాణాశాఖ ఉప కమిషనర్ ఎస్.సత్యనారాయణమూర్తి ఆదివారం తెలిపారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వేడుకగా మావుళ్లమ్మ జాతర

బ్యాంకుకాలనీ (భీమవరం ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: శ్రావణమాసం పురస్కరించుకుని భీమవరం పట్టణ ఇలవేల్పు మావుళ్లమ్మ జాతర వేడుకలు ఆదివారం రెండు వార్డుల్లో నిర్వహించారు. 28వ వార్డులో 54వ వార్షిక జాతర సంబరాలను కమిటీ సభ్యులు జరిపారు. ప్రధాన వీధుల్లో అమ్మవారిని హంస వాహనంపై ఉంచి తీన్‌మార్ డప్పులు, కోయ, శక్తి వేషధారులు, ఆసాదుల నృత్యాల మధ్య ఊరేగించారు. కార్యక్రమంలో డాక్టర్ ముల్లు నరసింహమూర్తి, సందక అప్పారావు, సారికి వెంకట్రావు, సూరిబాబు, ఏకే.నాయుడు, అడపా రాము తదితరులు పాల్గొన్నారు. ★ 3వ వార్డులోని యాదావుల వీధిలో మావుళ్లమ్మ జాతర కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారిని ఆసాధుల నృత్యాలు, శక్తి వేషధారుల మధ్య హంస వాహనంపై ఊరేగించారు. వార్డులోని ప్రధాన వీధుల మీదుగా ఘనంగా సాగింది.



రెస్టుహౌస్ రోడ్డులో శక్తివేషధారుల నృత్యాలు

బంగారం అందజేత

మావుళ్లమ్మగుడి వీధి (భీమవరం ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: పట్టణ ఇలవేల్పు మావుళ్లమ్మకు భక్తులు సమర్పించిన చీరలకు బహిరంగ వేలం పాట ఆదివారం జరిగింది. ఈ పాటలో రూ.20,890 ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు దేవరపల్లి వెంకటేశ్వరరావు, శిరిగినీడి చంద్రశేఖర్, కట్టా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ★ పట్టణానికి చెందిన ఆచంట వేంకటేశ్వరరావు, లక్ష్మిసత్య దంపతులు అమ్మవారికి కాసు బంగారం ఆదివారం అందించారు. ఆలయ ఇన్‌ఛార్జి ఈవో ఎన్ఎస్.చక్రధరరావు, సూపరింటెండెంట్ సత్యనారాయణ, ధర్మకర్తలు అడ్డాల సత్యనారాయణ, కట్టా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



హంస వాహనంపై అమ్మవారి ఊరేగింపు

సిమెంటు రహదారిపై నిలిచిన నీరు

అలుగులగూడెం (దెండులూరు), న్యూస్‌టుడే: దెండులూరు మండలం అలుగులగూడెంలో నీరు పారకుండా అడ్డుకట్ట వేయడంతో సీసీ రహదారిపై నీరు నిలిచింది. ఇటీవల గ్రామంలో డ్రెయిన్లలో పూడికను తొలగించారు. స్థానిక సామాజిక భవనం ముందు రహదారిపై వార్డు మెంబరు ఇంటికి సమీపంలో రహదారిపై అడ్డుకట్ట వేశారు. రహదారికి ఇరువైపుల, డ్రెయిన్‌లో కూడా కట్ట వేయడంతో సీసీ రహదారిపై వర్షంనీరు నిలిచింది. స్థానికులు నీటిలోనే రాకపోకలు సాగిస్తున్నారు. రహదారిపై అడ్డుకట్ట వేసిన విషయాన్ని సర్పంచికి తెలియచేసినట్లు వార్డు సభ్యురాలు నిర్మల తెలిపారు.


సిమెంటు రహదారిపై వేసిన అడ్డుకట్ట



పెదపాడు, న్యూస్‌టుడే:

అమృతలింగం పేట, వసంతవాడ (పెదపాడు), న్యూస్‌టుడే : గ్రామంలోని పలు కాలనీల్లో వీధి దీపాలు వెలగడంలేదని కాలనీవాసులు తెలిపారు. మరమ్మతులు చేయించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. మరమ్మతులు చేయించడానికి చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి వి.వి.ఎస్.కుమార్ తెలిపారు.

పునుకొల్లు (పెదపాడు), న్యూస్‌టుడే: పునుకొల్లు నుంచి తోటగూడెం వెళ్లే జడ్పీ రహదారి అధ్వానంగా తయారైందని గ్రామస్థులు తెలిపారు. రహదారిని నిర్మించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు సర్పంచి డి.సీతారామప్రసాద్ తెలిపారు.

ఏలూరు గ్రామీణ న్యూస్‌టుడే:

ప్రత్తికోళ్లలంక: ప్రత్తికోళ్లలంక ఎస్సీ, బీసీ కాలనీల్లో కనీస సదుపాయాలు సరిగా లేక ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగాలేక కొద్దిపాటి వర్షానికి వర్షపునీరు, మురుగునీరు ఏకమై రహదారులమీదకు చేరుతోందని, నడవటానికి కూడా వీలుపడని పరిస్థితి ఏర్పడుతోందని వాపోతున్నారు.

గుడివాకలంక: గుడివాకలంక నుంచి కొక్కిరాయిలంకకు వెళ్లే దారిలో వాల్వ్ లీకేజీతో నీరు వృథాగా పోతోందని, లీకేజీ వల్ల శివారు ప్రాంతానికి నీరు సరిగా అందటం లేదని కొక్కిరాయిలంక గ్రామస్థులు పలువురు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైపులీకేజీలకు మరమ్మతులు నిర్వహించి నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

పోరాటాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా మాజీ అధ్యక్షురాలు తమ్మల ఝాన్సీ లక్ష్మీబాయి వర్ధంతి సభను ఆదివారం ఏలూరు ఐద్వా జిల్లా కార్యాలయంలో పి. కిషోర్ అధ్యక్షతన నిర్వహించారు. సభలో ఐద్వా జిల్లా నాయకులు జి. విజయలక్ష్మి మాట్లాడుతూ ఝాన్సీలక్ష్మీ ఏలూరులో మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాడారని గుర్తుచేశారు. సీపీఎం జిల్లాకమిటీ నాయకుడు బి.సోమయ్య, పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మావూరి శ్రీనివాసరావు, ప్రజాసంఘాల నాయకులు జి. శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

15న సాంస్కృతిక పోటీలు

భీమడోలు, న్యూస్‌టుడే: భీమడోలులోని బ్రహ్మకుమారీ పాఠశాల ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆగష్టు 15వ తేదీ సాయంత్రం 5గంటల నుంచి బ్రహ్మకుమారీ పాఠశాల ఆవరణలో శ్రీకృష్ణుడుకు సంబంధించి ఆధ్యాత్మిక సాంస్కృతిక కళల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందిస్తామన్నారు.

సమస్యలతో సతమతం

శ్రీపర్రు(ఏలూరు గ్రామీణ), న్యూస్‌టుడే: శ్రీపర్రులో ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. దీర్ఘకాలంగా కనీస సదుపాయాలు మెరుగుపడక నివాసితులు అవస్థలు పడుతున్నారు. పాలకులు, అధికారుల దయకోసం ఎదురు చూస్తున్నారు. కైకలూరు ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఈ గ్రామం అభివృద్ధికి దూరంగా ఉంది. మురుగునీటి పారుదల వ్యవస్థ సరిగాలేదు. ప్రస్తుతం గ్రామంలో తాగునీటి సమస్య చాలా కాలంగా వేధిస్తోంది. ప్రజలకు సరఫరా చేస్తున్న నీటిని శుద్ధి చేయకుండా నేరుగా వదులుతున్నారు. కలుషిత నీటితో కలరా, అతిసారం, తదితర వ్యాధులు విజృంభించే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు. సమస్యను పాలకులు, యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కావటంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్రామంలోని మంచినీటి చెరువులోకి కృష్ణా ఏలూరు కాలువ నీటితో నింపుతారు. ఈ కాలువలోకి చేపల చెరువుల్లో బయటికి వదులుతున్న నీరు, పంటకాలువల్లోని వ్యర్థాలతో నీరు కలుషితమవుతోంది. కలుషిత నీటి వల్ల ఫిల్టర్‌బెడ్లు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. ఫిల్టర్‌బెడ్లు మరమ్మతులు చేయించకుండా కలుషిత నీటిని ఫిల్టర్‌బెడ్ నుంచి సంప్‌లోకి నింపి ఆ నీటిని నేరుగా ట్యాంకులోకి ఎక్కించి ప్రజలకు సరఫరా చేస్తున్నారు. గ్రామంలోని సుమారు 3 వేల మంది ప్రజలు తాగునీటి కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారు. చాలా మంది మాదేపల్లి, ఏలూరు నుంచి నీటిని వాహనాలపై డబ్బాల్లో తెచ్చుకుంటున్నారు. మరికొంత మంది ఆటోల్లో తీసుకొచ్చి విక్రయిస్తున్న నీటిని కొంటున్నారు. రోజుకు తాగునీటి కోసం ఒక్కో కుటుంబానికి రూ.20 నుంచి రూ.30లు వరకు ఖర్చు అవుతోందని ఆవేదన చెందుతున్నారు. ఇది ఇలా ఉంటే పంచాయతీ పరిధిలోని బీసీ, ఎస్సీకాలనీతో పాటు శివారు గ్రామాలైన మానూరు, మహేశ్వరపురంలలో పారిశుద్ధ్య నిర్వహణ సరిగాలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగాలేకపోవటం వల్ల కొద్దిపాటి వర్షాలకు కూడా ఎక్కడి నీరు అక్కడ నిలిచి రహదారులమీదకు ప్రవహిస్తోంది. దీనికి తోడు ఈ నిల్వ నీటిలో దోమలు వృద్ధి చెందుతున్నాయి. దోమలు దాటికి తట్టుకోలేకపోతున్నామని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దోమలు నివారణకు ఇళ్లల్లో దోమల చక్రాలు, దోమతెరలు, బ్యాట్లు వాడినా ప్రయోజనం ఉండటంలేదంటున్నారు. దీనిపై ఇంఛార్జి కార్యదర్శి టి.వి.వి వరప్రసాద్ స్పందిస్తూ.. ఫిల్టర్‌బెడ్లకు మరమ్మతులు చేయించి శుద్ధి చేసిన నీటిని సరఫరా చేస్తామని, పారిశుద్ధ్యం, దోమలు నివారణకు చర్యలు చేపడతామని చెప్పారు.


శుద్ధి చేయకుండా నేరుగా సంప్‌లోకి నీటిని నింపుతున్న దృశ్యం

స్వచ్ఛత నిండుగా.. ఆరోగ్యం దండిగా..

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: తాము నిత్యం నడక, వ్యాయామం చేసే మైదానాన్ని స్వచ్ఛంగా ఉంచుకోవాలని స్థానికులంతా భావించారు. అనుకున్నట్టుగానే అంతా ఉదయం నడక ముగించుకున్నాక చీపుర్లు, బుట్టలు, ఇతర పరికరాలు చేతబూని మైదానం మొత్తాన్ని శుభ్రంగా తీర్చిదిద్దారు. జిల్లా కేంద్రమైన ఏలూరులో కోట దిబ్బపై ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిత్యం వందలాదిమంది నగర ప్రజలు ఉదయం, సాయంత్రం వేళల్లో నడక, వ్యాయామం చేస్తుంటారు. దీనికోసం మైదానం చుట్టూ ప్రత్యేక బాట కూడా ఏర్పాటు చేసుకున్నారు. ఇటీవల మైదానంలో పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి పాములకు నిలయంగా మారింది. దీంతో హ్యాపీ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మారం హనుమంతరావు ఆధ్వర్యంలో ఆదివారం నడకకు వచ్చేవారంతా స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొని ఆవరణను శుభ్రం చేశారు. పిచ్చిమొక్కలను తొలగించడంతో పాటు చెత్తాచెదారాన్ని చీపుర్లతో శుభ్రంగా ఊడ్చారు. చెత్తను ఎత్తి నగరపాలక పారిశుద్ధ్య ట్రాక్టర్ల సిబ్బందికి అందించారు. కార్యక్రమంలో సంఘం కోశాధికారి ఎం.సురేష్, ఫుట్‌బాల్ జట్టు ఆర్గనైజర్ డి.రాజ్‌కుమార్, సభ్యులు కె.వరదరాజులు, గంగాధర్, బండ్రెడ్డి వాసు తదితరులు పాల్గొన్నారు.


స్వచ్ఛభారత్ కార్యక్రమంలో హ్యాపీవాకర్స్ అసోసియేషన్ సభ్యులు

గురుకుల విద్యార్థినుల ఆత్మీయ సమ్మేళనం

వట్లూరు (పెద పాడు), న్యూస్ టుడే: వట్లూరులోని ఎస్సీ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థినుల తల్లిదండ్రులతో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, వైజ్ఞానిక ప్రదర్శనలు, పాత నాణేలు, వివిధ దేశాల కరెన్సీలను సేకరించి ప్రదర్శించారు. తల్లిదండ్రులతో కలిసి భోజనాలు చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ టి.ఉమాదేవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


పాత నాణేలు, వివిధ దేశాల కరెన్సీని ప్రదర్శిస్తున్న విద్యార్థినులు


ఎస్సీ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థినులతో తల్లిదండ్రులు

కేసు నమోదు

పెదవేగి, ముండూరు(పెదవేగి), న్యూస్‌టుడే: మండలంలోని ముండూరు గ్రామంలో బలుసు శ్రీరామమూర్తి పొలంలోని విద్యుత్తు పరివర్తకంలోని రాగి తీగలను ఈనెల 2న గుర్తుతెలియని వారు ఎత్తుకుపోయారని ఏఈ నాగరాజు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు పెదవేగి పోలీసులు ఆదివారం తెలిపారు. ఏఈ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.


ఏడో మైలు రాయి వద్ద వర్షంలో నిలబడిన ప్రయాణికులు

వర్షంతో రాకపోకలకు వెతలు

జోగన్నపాలెం(దెండులూరు), న్యూస్‌టుడే: వర్షంతో రాకపోకలు సాగించడానికి ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. రెండో శనివారం కావడంతో పెదవేగిలోని గురుకుల పాఠశాలలోని విద్యార్థుల వద్దకు వారి తల్లిదండ్రులు వచ్చారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకు వాతావరణం అంతా పొడిగానే ఉంది. ఒక్కసారిగా వచ్చిన వర్షంతో అంతా పరుగులు పెట్టారు. వర్షం తగ్గకపోవడంతో ఆటోలలో ఏలూరు-జంగారెడ్డిగూడెం రహదారిలోని ఏడో మైలు రాయివద్దకు చేరుకున్నారు. అక్కడ ప్రయాణికులకు జంగారెడ్డిగూడెం వైపు ఎటువంటి షెల్టరు లేదు. దీనితో అంతా వానలోనే నిల్చుని ప్రయాణాలు సాగించారు. రాట్నాలకుంట వచ్చిన భక్తులు సైతం వానకు ఇబ్బందులు పడ్డారు. రాట్నాలకుంట నుంచి సూర్యారావుపేట, గార్లమడుగు తదితర ప్రాంతాలకు వచ్చేసరికి వాన రావడంతో సుమారు గంటన్నరపాటు ఆయా ప్రాంతాల్లో ఆగిపోయారు. రాట్నాలకుంట వెళ్లే వారికి కూడా ఇదే పరస్థితి ఎదురైంది.


ఏపూరు: జాతర మహోత్సవంలో పాల్గొన్న కమిటీ సభ్యులు, గ్రామస్థులు

వైభవంగా గంగానమ్మ జాతర

తిమ్మనీడు, ఏపూరు, తోటగూడెం, వట్లూరు (పెదపాడు), న్యూస్‌టుడే: మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఆదివారం గంగానమ్మ జాతర మహోత్సవాలను ఆదివారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తిమ్మనీడులోని గంగానమ్మ తల్లిని ప్రత్యేకంగా అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు సగ్గుర్తి శ్రీనివాసరావు, రాజులపాటి రుష్యారావు, రాజులపాటి రాంబాబుల ఆధ్వర్యంలో అన్న సమారాధన నిర్వహించారు. తోటగూడెం, వట్లూరు, కొత్తముప్పర్రు తదితర గ్రామాల్లో గంగానమ్మ జాతరను నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవాలు నిర్వహించి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

18న లక్షగాజుల పూజ

ఆర్‌ఆర్‌పేట(ఏలూరు ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: ఆర్‌ఆర్‌పేటలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా ఈ నెల 18న రాజ్యలక్ష్మి అమ్మవారికి లక్షగాజుల పూజ నిర్వహించున్నారు. ఈమేరకు ఆలయ ఈవో భూపతిరాజు కిషోర్ కుమార్, ఛైర్మన్ శలా రాజాబాబులు ఆదివారం తెలిపారు.

సినిమాలు

ఏలూరు

విజయలక్ష్మి విమ్యాక్స్1	**నేనే రాజు నేనే మంత్రి**
విజయలక్ష్మివిమ్యాక్స్2	**గ్రీన్‌కార్డు**
అంబిక లిటిల్	**టాయిలెట్**
అంబిక డీలక్స్	**దర్శకుడు**
అంబికామినీ	**జయ జనాకి నాయక**
సత్యనారాయణ మినీ	**గౌతమ్‌నంద**
సత్యనారాయణ	**లై**
సాయిబాలాజీ	**లై**
బాలాజీ	**జయ జనకి నాయక**
క్రాంతి	**వాసుకి**

దెండులూరు



గంగానమ్మకు పూజలు చేస్తున్న ప్రభాకర్

గంగానమ్మ సంబరం ప్రారంభం

రామశింగవరం(పెదవేగి), న్యూస్‌టుడే: గ్రామ దేవత గంగానమ్మ అందరినీ చల్లగా చూడాలని ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదవేగి మండలం రామశింగవరంలో గంగానమ్మ సంబరాన్ని ఆయన ఆదివారం ప్రారంభించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గ్రామోత్సవానికి అమ్మవారిని ఎత్తారు. ఉత్సవాలు ముగిసే వరకు అంతా ఐకమత్యంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పెదవేగి సహకార సంఘం అధ్యక్షుడు ఉండవల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

రాట్నాలమ్మ ఆలయానికి
రూ.73,528 ఆదాయం

రాట్నాలకుంట(పెదవేగి), న్యూస్‌టుడే: పెదవేగి మండలం రాట్నాలకుంటలోని రాట్నాలమ్మ అమ్మవారి ఆలయానికి ఆదివారం రూ.73,528 ఆదాయం వచ్చింది. ఉదయం పలు ప్రాంతాలు నుంచి వచ్చిన వారు మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. లడ్డూలు, చిత్రపటాలు, తదితర అమ్మకాలు ద్వారా ఈ మొత్తం ఆదాయం వచ్చింది.



పూల అలంకరణలో రాట్నాలమ్మ అమ్మవారు

వైభవంగా గంగానమ్మ సంబరాలు

సత్రంపాడు, శనివారపుపేట (ఏలూరు గ్రామీణ), న్యూస్‌టుడే: గంగానమ్మ వారికి భక్తులు మొక్కుబడులు తీర్చుకుంటూ హారతులతో నీరాజనాలు సమర్పించారు. సత్రంపాడులోని యాదవులపేట, శనివారపేటలోని మీసాలరాములవారివీధిలో ఉన్న గ్రామదేవత గంగానమ్మ వారి సంబరాలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి 108 కలశాలతో అభిషేకం, పసుపు, కుంకుమలతో పూజలు చేశారు. కుంభం పోసి నివేదన సమర్పించారు. విచిత్ర వేషధారణల మధ్య అమ్మవారిని ఊరేగించారు. పెద్దసంఖ్యలో మహిళలు విచ్చేసి అమ్మవారికి పరమాన్నం, పొంగళ్లు నివేదనలు చేశారు. పసుపు, కుంకుమలు, గాజులు, చీరలు సమర్పించారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డారు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక జ్యూట్‌మిల్ సమీపంలో రైల్వే బ్రిడ్జి కింద ఏర్పాటు చేసుకున్న నివాసాల్లో ఉంటున్న నాగళ్ల వీరాస్వామి (31)కి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. కాగితాలు ఏరుకుని జీవనోపాధి పొందుతున్న ఇతడు మద్యానికి బానిసై తరచూ ఇంటి వద్ద గొడవ పడుతుంటాడు. ఈనేపథ్యంలో భార్యభర్తలిద్దరికీ మనస్పర్థలు రావటంతో మూడు రోజుల క్రితం ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో మనస్తాపం చెందిన వీరాస్వామి ఆదివారం నివాసం పక్కనే ఉన్న పట్టాల వద్దకు వెళ్లి రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి శవాగారానికి తరలించారు. రైల్వే ఏఎస్సై సైమన్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చెరువుకు గండిపై రైతుల ఆందోళన

వట్లూరు (పెదపాడు), న్యూస్‌టుడే: వట్లూరు పరిధిలోని పెదచెరువుకు వెమ్ ఏరోసిటీ సంస్థ ప్రతినిధులు శనివారం రాత్రి గండి పెట్టడంతో రైతులు ఆందోళన నిర్వహించారు. ఆదివారం ఉదయం గండి వద్ద చేరుకున్న రైతులు గండి పెడుతున్న సంస్థ ప్రతినిధులను వారించడంతో వారు వెనుతిరిగారు. గండి కారణంగా చెరువు ఆయకట్టు కింద దాదాపు 1500 ఎకరాలకు సాగు నీరు లేకుండా పోతుందని, భూగర్భ జలాలు అడుగంటి వ్యవసాయబోర్లు పనిచేయని స్థితికి వస్తాయని వాపోయారు. తక్షణమే యంత్రాన్ని తీసుకొచ్చి, వట్లూరు సాగునీటి సంఘం అధ్యక్షుడు కొమ్మన లక్ష్మణమోహన్, వట్లూరు సొసైటీ అధ్యక్షుడు కొమ్మన వెంకటశ్రీధర్(నాని)లు గండి పూడ్చివేయించారు. వారు మాట్లాడుతూ గండి వల్ల రైల్వే వంతెనకు ప్రమాదమేనని, గోభూమి కాలనీ, భోగాపురం కాలనీ, ఎస్సీ కాలనీలు నీటి మునుగుతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



వట్లూరు:పెదచెరువుకు గండి పెడుతున్న వెమ్ ఏరోసిటీ సంస్థ ప్రతినిధులు



రైతులు గండిని పూడ్చివేయించిన దృశ్యం

గట్టును బలోపేతం చేయాలి

విమానాల విడిభాగాలు, రక్షణ రంగానికి చెందిన పలు క్షిపణులు విడిభాగాల తయారీ కోసం వట్లూరు పరిధిలోని 332.50 ఎకరాలు, భోగాపురం పరిధిలోని 17.50 ఎకరాలను ప్రభుత్వం కేటాయించడంతో ఈ ఏడాది మార్చిలో ముఖ్యమంత్రి చంద్రబాబు వెమ్ ఏరోసిటీ నిర్మాణానికి భూమి పూజ చేశారు. వట్లూరు పరిధిలోని 443.57 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పెదచెరువులో 332.50 ఎకరాలు పరిశ్రమ స్థాపించడానికి ప్రభుత్వం కేటాయించగా ఇంకా 111.70 ఎకరాల విస్తీర్ణంలో చెరువు మిగిలింది. ఈ మొత్తం చెరువుకు చుట్టూ గట్టును పటిష్టపర్చాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

✷ పెదచెరువుకు అక్రమంగా గండి పెట్టిన సంఘటనపై ఏలూరు మూడో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు రైతులు తెలిపారు. గండి విషయం రైల్వే శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, వారు వచ్చి గండిని పరిశీలించారని సాగునీటి సంఘం అధ్యక్షుడు కొమ్మన లక్ష్మణమోహన్ తెలిపారు.



పెదచెరువులో నీరు

నగదు కొరతతో ఇబ్బందులు

ద్వారకా తిరుమల గ్రామీణ, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల గ్రామంలోని పలు ఏటీఎంలలో నగదు లేకపోవడంతో వివాహ వేడుకలకు హాజరైన వివిధప్రాంతాల వారు ఇక్కట్లు పాలయ్యారు. వరుసగా సెలవుదినాలు కావడంతో ఏటీఎంలలో నగదు కొరత తీవ్రమైంది. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వేడుకలకు హాజరైన వారు వ్యాపార లావాదేవీల నిమిత్తం ఇబ్బందులు పడ్డారు. స్వైపింగ్ యంత్రాలు పలు దుకాణాల్లో ఇంకా ఏర్పాటుకాకపోవడంతో అవసరమైన సామగ్రి, వస్తువులు కొనుగోలు చేసేందుకు నానాతంటాలు పడుతున్నారు.

వైభవంగా నగర సంకీర్తన

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: తితిదే హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మనగుడి మహోత్సవాల సందర్భంగా గొల్లాయిగూడెం శ్రీరామాలయంలో స్వామికి ఆదివారం విశేష పూజలు చేశారు. ఈ సందర్భంగా రామనామస్మరణ చేస్తూ భక్తులు నగర సంకీర్తన నిర్వహించారు. పరిషత్ కార్యక్రమాల జిల్లా సహాయకుడు బీఎస్ఆర్ సుబ్రహ్మణ్యం, ఆలయ ఛైర్మన్ గెడ్డం నాగరాజు, ధర్మప్రచార మండలి సభ్యుడు జి. వెంకట్రామయ్య, జి.వి. నాగేశ్వరరావు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

❖ దెండులూరు మండలం వేగవరం, కొత్తపల్లి బీసీకాలనీ రామాలయాల్లో మన గుడి మహోత్సవాలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. భక్తులు ఉదయం నగర సంకీర్తన చేశారు. సీతారామస్వామికి తులసీదళార్చన చేశారు.



లక్ష్మీపురంలో నిమ్మతోటలో నిలిచిన నీరు



కొప్పులవారిగూడెంలో రహదారిపై ప్రవహిస్తున్న నీరు

తోటల్లో నిలిచిన వర్షం నీరు

దెండులూరు, పెదవేగి, న్యూస్‌టుడే: దెండులూరు, పెదవేగి మండలాల్లో ఆదివారం మధ్యాహ్నం కురిసిన వర్షంతో తోటల్లో ఎక్కడికక్కడ నీరు నిలిచింది. సుమారు రెండు గంటల పాటు వర్షం పడింది. పెదవేగి మండలం గార్లమడుగు, కవ్వగుంట, వంగూరు, పెదవేగి, లక్ష్మీపురం, కొప్పులవారిగూడెం, విజయరాయి తదితర గ్రామాల్లో వర్షం పడింది. లక్ష్మీపురంలో నిమ్మ, ఆయిల్‌పామ్ తోటల్లో నీరు నిలిచింది. కొప్పులవారిగూడెం పరిధిలో పోలవరం కుడికాలువ వద్ద వర్షం నీరు రహదారిపై ప్రవహించింది. పంటలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని రైతులు తెలిపారు. దెండులూరు మండలంలో ఎక్కువ గ్రామాల్లో వర్షం పడింది. సానిగూడెం, అలుగులగూడెం, తదితర గ్రామాల్లోని ఆయిల్‌ఫామ్, తదితర తోటల్లో నీరు నిలిచింది. పోతునూరు, దోసపాడు, కొవ్వలి గ్రామాల్లోని అంతర్గత రహదారులపై నీరు నిలిచింది. ఎగువ ప్రాంతంలో పడిన వాన నీరు దిగువకు చేరుతోంది.

కృష్ణాష్టమికి ముస్తాబు

కైకరం (ఉంగుటూరు), న్యూస్‌టుడే: పెద్దిరెడ్డి వేణుగోపాల కృష్ణప్రసాదరావు, శేషవేణి ధర్మ నిధి ఆధ్వర్యంలో కైకరంలోని పెద్దిరెడ్డి శేషవేణి, వేణు కల్యాణ మండపం సోమవారం కృష్ణాష్టమి వేడుకలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి శేషవేణి, వేణు కల్యాణ మండపాన్ని పూల దండలతో సుందరంగా తీర్చిదిద్దారు. కృష్ణజననం, కాళీయ మర్దనం, యమునాతీర విహారం, తులాభారం, గోపికలు వెన్న చిలకడం, ఇత్యాది ఘట్టాల నమూనాలను స్థానిక విద్యార్థులచే తయారు చేయించినట్లు ధర్మ నిధి ఉపాధ్యక్షుడు ముత్తంగి శ్రీ వెంకట వేణుగోపాల్ తెలిపారు. వీటిని సోమవారం సందర్శకులు వీక్షించడానికి వీలుగా ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు.



ముస్తాబైన కల్యాణ మండపం

CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజినీరింగ్ కం॥, విజయవాడ. ✆ 88972 67259.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరకు ఇస్తాం, తయారైన సరకు మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. Cont: సాయివిఘ్నేష్ ఏజెన్సీస్. ✆ 90302 68788.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఉంటూ ప్లాస్టిక్ వస్తువులు(మూతలు) తయారు చేయండి, తయారైన సరకు మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. ✆ 90302 68788, రాజమండ్రి.

బెస్ట్‌లైఫ్ గ్రూప్ ద్వారా ప్రతీరోజు అదనపు ఆదాయం సంపాదించుకునే అవకాశం. Contact: 79971 20115, 99088 54766.

ప్రముఖ ఇంజిన్ ఆయిల్ కంపెనీకి జిల్లాల డిస్ట్రిబ్యూటర్లు & ఏరియాల వారీగా డీలర్లు కావలెను. www.mjracer.com ✆ 97044 43788/ 78938 89882.

COMPUTER EDUCATION

"**ఫ్రీడమ్ ఫెస్ట్**" ఆఫర్: మూడే 3 రోజుల్లో ఎమ్.ఎస్. ఆఫీస్ కంప్యూటర్ కోర్సు నేర్చుకోండి! కోర్సు జరుగు తేదీలు 13,14,15 ఆగష్టు 2017 రో.కి 4 గం॥లు "ఫీ" రూ॥ 499/-. సంప్ర॥ 76750 83887.

EDUCATION

S.V.J. AGL Polytechnic College Kaviti - Srikakulam. Seats Available AGL DIP (AD) we need English Lecturer. Cont: 9440212469.

MARRIAGE SERVICES

శ్రీలక్ష్మీగణపతి బ్రాహ్మణ వివాహ సమాచార కేంద్రంవారి ఆధ్వర్యంలో రాజమండ్రి, ఆర్యాపురం సత్యనారాయణస్వామి గుడిలో 20వ తేదీన బ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక జరుగును. సంప్ర: E.V.హనుమంతశర్మ (ఆర్గనైజర్). ✆ 92901 76233.

PEOPLE CARE

OLD AGE HOME

సత్యం ఓల్డేజ్ హోం సత్రంపాడు, ఏలూరు, వృద్ధులు, పక్షవాతం మంచాన ఉన్నవారికి అన్ని సదుపాయాలతో సం॥ 8465922333/ 7288954321.

REAL ESTATE

FLAT FOR SALE

1 లక్షకే తూ॥ఫే 2 BHK అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నల్లజర్లలో మిగిలిన అమౌంట్‌కి బ్యాంక్ లోన్ సదుపాయం ఏవరికైనా!!! 93937 22222, 93942 36699.

HOUSE FOR SALE

ఏలూరు, సత్రంపాడు టెలికం నగర్, రోడ్ నెం. 1 నందు 160 చ॥గ॥లో క్రొత్తగా నిర్మించిన G+1 (2B/R - Each Floor) ఇండిపెండెంట్ హౌస్ అమ్మకమునకు కలదు. ✆ 94901 71955, 91774 33769.

RJY-3 Km బెస్ట్‌ప్రైస్ నుండి పిడింగొయ్యి రోడ్డులో నూతనంగా నిర్మించిన 184 చ॥గ॥ 2 BHK, E/F ఇండిపెండెంట్ హౌసెస్ అమ్మకమునకు కలవు. సెల్: 98855 66143/ 98496 08987.

PLOT FOR SALE

విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్డు, ఇన్నర్ రింగ్‌రోడ్డు దగ్గర ప్లాట్లు. చ.గ. రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సంప్ర: 99897 89749.

రాజధాని అమరావతికి అతిచేరువలో నిడుముక్కలలోని VL హౌసింగ్ వారి CRDA LP No. 24/2017/Gntలో 177 చ॥గ॥ ప్లాట్లు స్పాట్ రిజిస్ట్రేషన్‌తో కలవు. లోన్ సౌకర్యం కలదు. ✆ 83329 22223.

AP రాజధానిలో SRM, VIT యూనివర్సిటీలకు చేరువలో CRDA అప్రూవల్‌తో 114 ఎ. గేటెడ్ కమ్యూనిటీ "శ్రీసిటి" లే-అవుట్‌లో లోన్ సౌకర్యంతో విల్లాస్ & ఓపెన్ ప్లాట్స్‌కై సంప్ర: 094904 50177.

ఆంధ్రారాజధాని అమరావతికి 5kms దూరంలో CRDA అప్రూవల్ ఎక్స్‌ప్రెస్ హైవే & IRR ఆనుకొని వెంచర్లు కలవు. బ్యాంక్ లోన్ కలదు. ✆ 9951365143.

JOBS

A **highly** reputed Aqua, Poultry and Veterinary product manufacturing company requires young and dynamic sales personnel to be based in A.P., Tamilandu, Orissa, West Bengal and Gujarat for the following positions: 1) Zonal Technical Managers: Must be a Post Graduate in Fishery/ Veterinary Science. A Ph.D. in Microbiology/ Bio Technology will be an added advantage. 2) Regional Technical Managers: Must be a post graduate in Fishery/ Veterinary Science. Post-graduate in Business administration (MBA) will be an added advantage. 3) Area Sales Officers: Must be a graduate in Fishery/ Veterinary Science. A Master's degree in either of the sciences will be an added advantage. Experience: A minimum of 5 years' experience in sales in a reputed Aqua/ Vaterinary feed supplements/ Pro-biotics manufacturing company for all the above positions. A very attractive compensation package (Salary + incentive + perks) will be offered to deserving candidates. Apply in confidence with detailed resume to: nvrgroup22555@gmail.com

Indian Homestores Supermarkets in EG & WG Dists. Walk-in- Interviews for Trainee. Branch Managers/ Exp. Branch Managers- 12,000/- to 15,000/- (CTC), Trainee Asst. Branch Managers- 8000/- to 10,000/- (CTC). ESI & PF. Cont. ✆ 87909 22667, 87909 22668, 87903 22772.

రాజధాని అమరావతికి అతి సమీపంలో నిడుముక్కల గ్రామంలో CRDA అప్రూవల్‌తో ప్లాట్లు మీ జిల్లాలోనే ఉండి మార్కెటింగ్ చేయుటకు అనుభవజ్ఞులైన లీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 83318 22223.

అర్జెంట్‌గా కావలెను. హైద్రాబాద్, రాజమండ్రి, వైజాగ్, నక్కపల్లిలో ప్రముఖ MNC ఫార్మాసిటీ కం॥లో హెల్పర్స్, ప్యాకర్స్, సె॥గార్డ్స్, టెలికాలర్స్ కావలెను. అ: 5th - డిగ్రీ. జీ॥ 12,600/- to 18,000/- ✆ 7661801231

శ్రీ సత్యనారాయణ స్పిన్నింగ్ మిల్స్ లి. తణుకు వార్కి 6వ తరగతి పాసై 26 సం॥ల లోపు వయస్సు వర్కర్లు కావలెను. జీతం రోజుకు రూ.300. పర్మినెంట్ 3 సం॥లకు. జీతం: నెలకు రూ. 13000.

డైరెక్ట్ జాబ్ నర్సింగ్ కేర్, పేషెంట్ కేర్ (M/F) స్టాఫ్ కావలెను. జీ॥ 8000-16000/- వరకు ఉచిత వసతి + భోజనం చదువున్నా లేకున్నా ✆ 9966310431/ 9010137634.

ఏలూరులో ప్రముఖ హాస్పటల్ నందు పనిచేయుటకు స్టాఫ్ కావలెను. సంప్రదించండి: 97014 48781.

హోటల్ నందు టిఫిన్‌మాస్టర్, సౌత్‌ఇండియన్ దోసామాస్టర్ మరియు అసిస్టెంట్స్ అనుభవం కల్గినవారు వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 91778 22472, 8886688442, 45.

Idea Celluar Ltd లో పని చేయుటకు సేల్స్ ప్రమోటర్స్ కావలెను. భీమవరం, నర్సాపురం, పాలకొల్లు, ఆకివీడు, తాడేపల్లి గూడెం, తణుకు, నిడదవోలు పరిసరప్రాంతల్లో వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. జీ: 12000/- సంప్ర: 98481 03228.

ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్స్‌కి లోన్స్ మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్, టెలీకాలర్స్, ఏజంట్స్ కావలెను. P/F టైం. Sal./ కమీషన్ బేస్. ✆ 94944 86489, 98663 10906.

ఏలూరులో ప్రముఖ ల్యాబ్ నందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన ల్యాబ్ టెక్నీషియన్లు (MLT), రిసెప్షనిస్ట్ & ఆఫీస్ బాయ్స్ కావలెను. ✆ 99899 65777, 91773 43222.

ఏలూరు జిరాక్స్ షాపులో పనిచేయుటకు అవివాహితులైన లేడి వర్కర్స్ అర్జంటుగా కావలెను. జీ॥ 4 వేలు, చదువు అనుభవం అవసరం లేదు. వెంటనే సంప్ర: లతా జిరాక్స్, కోర్టు సెంటర్.

తాడేపల్లిగూడెంలో వాల్యుయర్ ఆఫీస్‌నందు పనిచేయుటకు అనుభవం కల కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 98481 44556.

వెంటనే ఉద్యోగం. పవర్ ప్లాంట్, రెడ్డి ల్యాబ్స్, కూల్‌డ్రింక్స్, నికోమెట్, టైల్స్, టెక్స్‌టైల్స్, పేపర్‌మిల్ కం॥లో పర్మినెంట్ రిసెప్షనిస్ట్, టెలీకాలర్స్, B.Sc. కెమిస్ట్రీ, ITI, డిప్లొమా, ఆల్ ట్రేడ్స్, గార్డ్స్, సూ॥ కావలెను. జీ: 16-26 వేలు, భోజనం, రూం ఫ్రీ. చదువులేనివారికి హెల్పర్స్. సంప్ర: Rjy, 79935 62898 & 96182 18582.

తాడేపల్లిగూడెం, పాలకొల్లు ఏరియాలలో పనిచేయుటకు అంబులెన్స్ డ్రైవర్లు కావలెను. ✆ 92464 77594, 93944 78999.

శ్రీరాఘవేంద్ర ITI భీమవరం వారికి ఎలక్ట్రికల్, మెకానికల్, ఆటోమొబైల్ నందు డిప్లొమో గాని, ఇంజనీరింగ్ గాని పూర్తిచేసినవారు ఇన్‌స్ట్రక్టర్‌గా పనిచేయుటకు కావలెను. ✆ 94408 44990.

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24 గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 8 వేలు, భో+వసతి ఫ్రీ. సం॥ పాస్టర్ శామ్యేల్. ✆ 95736 02911/ 83418 26233.

TO-LET

ఏలూరు – సత్రంపాడు మండవ టవర్స్‌లో 3 బెడ్‌రూమ్ ఫ్లాట్ నెం -401 అద్దెకు కలదు. సెల్: 94937 42370.

TOURS & TRAVELS

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd., ✆ 97016 95555.

కావేరి పుష్కరాలు మొదటిరోజు శ్రీరంగ పట్నంలో స్నానమాచరించే 20 క్షేత్రాల గోవా & కర్ణాటకకు AC యాత్ర SEP 4న & రామేశ్వరం 30 క్షే॥త్రాలు AC యాత్ర SEP 15న దసరాకి SEP 26న పూరి 5రో॥ యాత్ర లక్ష్మీ టూర్స్. 98662 46466.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ గోదావరి జోన్
రైతు ధర రూ. 3.55 పై॥
★ తూర్పుగోదావరి జోన్
రైతు ధర రూ. 3.55 పై॥

మార్కెట్ సమీక్ష

మార్కెట్ కూడలి (తాడేపల్లి గూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం బ్రహ్మానందరెడ్డి మార్కెట్ కూరగాయలు, ఎండు చేపలు, అపరాలు, పచ్చి చేపల మార్కెట్లలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజానీకం, చిన్న చిన్న వ్యాపారులు ప్రతీ ఆదివారం ఇక్కడకొచ్చి ఆయా సరకులను కొనుగోలుచేసి తీసుకెళ్తుంటారు. ఈ వారం వాటి ధరలు కిలో రూపాయల్లో ఇలా ఉన్నాయి.

కూరగాయల ధర

పచ్చిమిర్చి	40
బీన్స్	80
కంద	40
క్యాప్సికం	80
బీర	20
పెండ్లం	40
క్యారెట్	40
గోరుచిక్కుడు	50
మామూలు చిక్కుడు	80
తెల్లవంకాయలు	40
చామదుంప	40
కాకర	40
అల్లం	6
బీట్‌రూట్	5
టమాటా	60
క్యాబేజీ	30
బెండ	30/20
బంగాళదుంపలు	20
దొండ	25
దోస	20
ఆనబకాయ	10/15
ఉల్లి	30
పొట్లకాయ	10/15
కొత్తిమీర కట్ట	10
పుదీనా కట్ట	5
గోంగూర 3 కట్టలు	10
తోటకూర 3 కట్టలు	10
చుక్కకూర 3 కట్టలు	10

అపరాల ధర

కందిపప్పు	100
వెల్లులి	100
వేరుశనగగుళ్ళు	120
చింతపండు	100
ధనియాలు	120
మెంతులు	120
పంచదార	42
పసుపుకొమ్ములు	120
పెసరపప్పు	90
పొద్దుతిరుగుడునూనె	90
వేరుశెనగ నూనె	90
మినపప్పు	90
జీలకర్ర	240
ఆవాలు పెద్దవి	70
ఆవాలు చిన్నవి	110
పామాయిల్	70
బెల్లం	50/55
ఎండుమిర్చి కారం	80/100
ఎండుమిర్చి పచ్చడి	220/250

ఎండు చేపల ధర

పండుగప్ప	వెయ్యి
ఎర్రరొయ్యలు	1200/1300
గొరసలు	200
మట్టగుడసలు	400
సావిడాలు	200
కొర్రమేను	800
ఖానాగంతులు	200
బొమ్మిడాలు	200
తెల్లరొయ్యలు	200
మెత్తలు	500

పచ్చిచేపల ధర

చేపలు	120
రొయ్యలు	200
పీతలు	200
చుక్కపీతలు	150
కొర్రమేను	400
కట్టిపరిగలు	120
పిత్తపరిగలు	50
బొమ్మిడాలు	450
నత్తలు	300

సబ్ జూనియర్ బేస్‌బాల్ జట్ల ఎంపిక

పెదవేగి, న్యూస్‌టుడే: కడప జిల్లా జమ్మలమడుగులో ఈనెల 18 నుంచి 20 వరకు జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బేస్‌బాల్ పోటీలకు బాల బాలికల జిల్లా జట్ల ఎంపిక పెదవేగి గురుకుల పాఠశాలలో ఆదివారం నిర్వహించారు. బేస్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఎంపికలకు జిల్లా నలుమూలలు నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ నోముల సంజీవరావు, అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కె.రంగారావు, పీడీలు కె.జయరాజు, సునీల్, సాయిలక్ష్మి, పద్మ, పీఈటీలు అరుణ, రమణ, ప్రేమ్‌కుమార్, బసవరాజు, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


బాలికల జట్టుకు ఎంపికైన వారితో పీడీలు, పీఈటీలు


బాలుర జట్టుకు ఎంపికైనవారితో పీడీలు, పీఈటీలు

ఎంపికైన బాలుర జట్టు: డి.గౌతమ్, బి.వినయ్, డి.కుమార్, జి.గౌతమ్, కె.సుమంత్, కె.బాబి(పెదవేగి గురుకుల పాఠశాల), డి.రాజేష్, కె.సందీప్, వి.స్రవంత్, యు.రవితేజ, టి.చంద్రమౌళి, ఎన్.లోకేష్(ఆరుగొలను గురుకుల పాఠశాల), కె.సత్యవర్ధన్(పెదవేగి ఎస్ఎంసీ పాఠశాల), ఐ.శేఖర్, ఎన్.అశోక్(ఎల్‌బీ చర్ల), ఎం.పార్ధవ(వట్లూరు) ఎంపికయ్యారు.

ఎంపికైన బాలికల జట్టు: ఎన్.సౌజన్య, ఎం.శ్రీలత, టి.బేబీరాణి(జంగారెడ్డిగూడెం), పి.మృదుల, బి.సునీత, డి.మేఘన. జి.వదన, సీహెచ్.జాన్సీరాణి(వట్లూరు), బి.పూజిత, ఎం.శ్రావణి(కొవ్వూరు), ఎస్. ఎస్‌వీఎస్ వైష్ణవి, వి.మహిమజ్యోతి, విఆర్ఎన్ హర్షిత(చిన నిండ్రకొలను), ఎం.శిరీష(కె.గోకవరం), పి.ప్రియాంక, సాయి సంయుక(పెదవేగి, ఎస్ఎంసీ).

శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.లక్ష విరాళం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు దాతలు రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. విశాఖపట్టణానికి చెందిన పీవీఎస్ నారాయణ రాజు, విశాలాక్షి దంపతులు రూ.50 వేలు, పాలకొల్లుకు చెందిన పోలిశెట్టి పార్వతి రూ.50 వేలు విరాళాన్ని ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావుకి ఆదివారం అందజేశారు. ఈసందర్భంగా ఈఓ దాతలను అభినందించి ప్రత్యేక దర్శన సౌకర్యం కల్పించారు. అనంతరం అన్నదాన పత్రాలను అందజేశారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)

(వెన్‌కాబ్) (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర -78, రిటైల్ ధర -92, చికెన్ విత్ స్కిన్ - 129, చికెన్ స్కిన్‌లెస్ - 152

పాలకొల్లు కొబ్బరి మార్కెట్



కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (వెయ్యింటికి రూ. లలో)
పాత కాయ పెద్దసైజు	8,200
పాత కాయ చిన్నసైజు	7,000
పాత కాయ రాశి (పెద్ద,చిన్నసైజు)	9,000
కొత్త కాయ పెద్దసైజు	7,500
కొత్త కాయ చిన్నసైజు	5,000
కొత్త కాయ రాశి (పెద్ద, చిన్నసైజు)	8,000
కురుడి	
గండేరా పెద్దసైజు	6,600
గటగట పెద్దసైజు	5,200



చేపల ధరలు (భీమవరంలో)

(కిలో రూపాయల్లో)

శీలావతి	– రూ.100
బొచ్చె	– రూ.110
మోసు	– రూ.65
ఫంగస్	– రూ.60
కొర్రమేను	– రూ.400
పండుగొప్ప	– రూ.450
పీతలు	– రూ.600

వెనామీ రొయ్యలు

20 కౌంటు	– రూ.720
30 కౌంటు	– రూ.430
40 కౌంటు	– రూ.380
50 కౌంటు	– రూ.330
60 కౌంటు	– రూ.320
70 కౌంటు	– రూ.280
80 కౌంటు	– రూ.270
90 కౌంటు	– రూ.250
100 కౌంటు	– రూ.230



వసతి.. రూ.500: అక్టోబరు 10, 11, 15, 16, 25 నుంచి డిసెంబరు 6 వరకు ఖాళీలున్నాయి.

రూ.100: అక్టోబరు 10, 11, 15, 16, 25 నుంచి డిసెంబరు 6 వరకు ఖాళీలున్నాయి.

రూ.50: ఖాళీలు లేవు.

శ్రీనివాసం(రూ.200): సెప్టెంబరు 14, 17, 18 నుంచి 20 వరకు, అక్టోబరు 4, 8 నుంచి డిసెంబరు 6 వరకు ఖాళీలున్నాయి.

దర్శనం.. రూ.300 (శీఘ్ర దర్శనం): ఆగస్టు 21 నుంచి 23 వరకు, 27 నుంచి సెప్టెంబరు 4 వరకు, 6 నుంచి 18 వరకు, 20 నుంచి 26 వరకు, 27 నుంచి నవంబరు 31 వరకు ఖాళీలున్నాయి.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబరు ఏలూరు: 08812-232073

ప్రతి మంగళవారం సెలవు వెబ్‌సైట్: www.ttdsevaonline.com

సాగు 'నీరు'గారి.. ఆశలు తడారి..!

(మొదటిపేజీ తరువాయి) నెర్రెలు తీయడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. గత రెండురోజులుగా వర్షాలు కురవడంతో పరిస్థితిలో కొంతమేర మార్పు వచ్చినా ఇది తాత్కాలికమే. కృష్ణా కాలువకు పూర్తి స్థాయిలో నీరు వదలకపోతే తమకు కష్టాలు తప్పవని రైతులు అభిప్రాయపడుతున్నారు.



ఏలూరు వద్ద కృష్ణా కాలువ దుస్థితి

ప్రణాళికా లోపమే శాపం

పశ్చిమ గోదావరి జిల్లాలో కృష్ణా ఆయకట్టు కింద ఉన్న 55 వేల ఎకరాలకు పూర్తిస్థాయిలో నీరిస్తామని అధికారులు చెప్పడంతోనే తాము సాగుకు ఉపక్రమించామని.. ఇప్పుడు అధికారులు చేతులు ఎత్తేశారని రైతులు ఆవేదన చెందుతున్నారు. పట్టిసీమ నుంచి పోలవరం కుడి కాలువ ద్వారా జానంపేట వద్ద గోదావరి నీటిని తమ్మిలేరు ద్వారా మళ్లించి కృష్ణా కాలువకు మళ్లిస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు చెప్పుకొస్తున్నారు. ఇప్పటికీ ఇది కార్యరూపం దాల్చలేదు. అయితే ఏలూరు కృష్ణా జూట్ మిల్లు వద్ద మాత్రం ఇటీవల అడ్డుకట్ట వేశారు. ప్రస్తుతానికి ఏలూరు వద్ద ఉన్న తూర్పులాకుల వద్ద మోటార్లు బిగించి గోదావరి నీటిని తోడే పని చేపట్టారు. గత రెండేళ్లుగా ఇదే ప్రక్రియ కొనసాగుతోంది. దీనివల్ల పెద్దగా ప్రయోజనం కనిపించడం లేదని రైతులు వాపోతున్నారు. ఇలా తోడిన నీటిని చేపల చెరువులకు కూడా మళ్లిస్తున్నారనే విమర్శలున్నాయి. గోదావరి నీరు తమ్మిలేరులోకి మళ్లించినా అనుకున్నంత స్థాయిలో ఉపయోగం ఉండదని రైతులు చెబుతున్నారు. ఈ పనిని పదిహేనురోజుల ముందు చేసి ఉంటే కొంత మందికైనా లాభం చేకూరేదని అంటున్నారు. ఇదిలా ఉంటే కృష్ణా ఆయకట్టు రైతులు నీటి తీరువాకు కొంత మొత్తాన్ని చెల్లిస్తూ వస్తున్నారు. ఇది కాకుండా ఏలూరు తూర్పులాకుల వద్ద మోటార్లు బిగించి తోడుతున్నామని చెప్పి కొందరు ఒక్కో రైతు నుంచి రూ.500 వసూలు చేస్తున్నట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పర్యవేక్షణ నామమాత్రం

వాస్తవానికి ఏలూరు కృష్ణాకాలువపై అజమాయిషీ అంతా విజయవాడ జలవనరుల డివిజన్ పరిధిలో ఉంటుంది. ఏలూరులో ఆ డివిజన్‌కు సంబంధించి ఒక సహాయ ఇంజినీరు మాత్రమే ఉంటారు. ఆయన సేవలు నామమాత్రమే. తమ పరిధి కాదనే నెపంతో పశ్చిమగోదావరి జిల్లా జలవనరుల శాఖ ఇక్కడి రైతులను పట్టించుకోదు. అటు కృష్ణా అధికారులు స్పందించరు. ఇక్కడి రైతులు తమ సమస్య గురించి ఎవరితో చెప్పుకోవాలో కూడా తెలియని పరిస్థితి. ఇక పోణంగిపుంత ద్వారా ఆయకట్టుకు నీరందిస్తారనుకుంటే ఈ ఏడాది అసంపూర్తి పనులతోనే ప్రారంభించేశారు. ఇది కూడా పూర్తిస్థాయిలో నీరు అందించే పరిస్థితి లేదు. ప్రభుత్వం జోక్యం చేసుకుని దీర్ఘకాల ప్రణాళిక తయారుచేసి సమగ్రంగా సాగునీరు అందించే ఏర్పాట్లు చేయాలని రైతులు కోరుతున్నారు.

పంట వేద్దామంటే భయమేస్తోంది

ఒకప్పుడు మూడు పంటలు సాగుచేసేవాళ్లం. ఇప్పుడు పంట వేద్దామంటే భయమేస్తోంది. అరకొర సాగకపోతే జీవన ప్రయాణం ఆందోళనలో పడిపోతుంది. ఏంచేయాలి. ప్రభుత్వం నీళ్లిస్తామని చెబుతూ వచ్చింది. తీరా చూస్తే ఖరీఫ్ ఇప్పుడు నడిచే పరిస్థితి లేదు. పొలాలు బీళ్లు వారుతున్నాయి. ఇంత ఆలస్యమైతే దిగుబడి ఏమి వస్తుంది. ప్రభుత్వం తక్షణం నీరు అందించే ఏర్పాట్లు చేయాలి.

- గొర్రెల సాంబశివరావు, మల్కాపురం

శాశ్వత ప్రాజెక్టులు నిర్మించాలి

కృష్ణా ఏలూరు కాలువకు కొన్నాళ్లుగా సాగునీరు వదలడం లేదు. రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్న విషయం ఇక్కడి ప్రజాప్రతినిధులకు, అధికారులకు తెలుసు. తమ సంఘాల ద్వారా ఇప్పటికే పలుమార్లు వినతిపత్రాలు అందజేశాం. తాత్కాలిక చర్యలతో ప్రయోజనం ఎంత? 58 వేల ఎకరాల్లో పంట పోతుంటే చూస్తూ ఊరుకుంటారా? శాశ్వత ప్రాజెక్టులపై దృష్టిపెట్టాలి. గోదావరి నీటిని నేరుగా మళ్లించడమే ఉత్తమ మార్గం.

- కె.శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం

మత్తు.. యువత చిత్తు!

(మొదటిపేజీ తరువాయి) తీసుకుని నిషేధిత ఔషధాలను అక్రమార్కులు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. తరచూ జిల్లా నుంచి గంజాయి, మత్తు పదార్థాలు రవాణా అవుతుండగా.. సమాచారం అందిన వాటిని మాత్రమే అధికారులు నిలువరించగలుగుతున్నారు. జిల్లా నుంచి స్థానిక కళాశాలలకు, విజయవాడ, హైదరాబాద్ నగరాల్లోని కళాశాలలకు తరచూ గంజాయి రవాణా జరుగుతోందని నిఘా పోలీసులు గుర్తించారు. జిల్లా నుంచి మాదకద్రవ్యాలు రవాణా అవుతున్నా జిల్లా అధికారులు సమష్టిగా వాటిని అడ్డుకోలేకపోతున్నారనే చెప్పాలి.

ఘనంగా వినియోగం.. చర్యలు శూన్యం

గతంతో పోలిస్తే జిల్లా నుంచి విజయవాడ, హైదరాబాద్ ఆసుపత్రుల్లో మాదక ద్రవ్యాలకు బానిసలైన యువకుల కేసులు అయిదురెట్లు పెరిగాయని వైద్యులు చెబుతున్నారు. జిల్లాలో గత నాలుగేళ్లుగా అధికారులు గాలింపు చర్యలు, తనిఖీల్లో పట్టుకున్న గంజాయి నిల్వలు యదార్థ పరిస్థితులకు భిన్నంగా ఉన్నాయన్న ఆరోపణలున్నాయి. ప్రత్యేకంగా సమాచారం వస్తే తప్ప జిల్లాలో సాధారణ తనిఖీలు జరగడం లేదని చెప్పాలి. జిల్లాలో గుట్కాల వినియోగం, గంజాయి విక్రయాలు అధిక మొత్తంలో ఉన్నట్లు సమాచారం. గడచిన నాలుగేళ్లలో అధికారుల లెక్కల ప్రకారం 60 కేసుల్లో సుమారు రూ.60 లక్షల విలువైన గుట్కాలను స్వాధీనం చేసుకున్నారు. అయితే గుట్కాల వ్యాపారం రూ. కోట్లలో జరుగుతోందన్నది వాస్తవం. గ్రామాలు, పట్టణాల్లోని చిల్లర దుకాణాల్లో, సినిమా హాళ్లలో, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో యథేచ్ఛగా గుట్కాల విక్రయం జరుగుతోంది. అలాగే క్షేత్ర స్థాయి సిబ్బంది, నేతల అండదండలతో రూ. కోట్లు విలువైన గంజాయి ఏటా జిల్లాకు రవాణా అవుతూ.. జిల్లా నుంచి రాష్ట్ర రాజధానికి సరఫరా అవుతోంది.

నాలుగేళ్లలో 21 కేసుల్లో అధికారులు 21 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో గంజాయి రవాణా చేస్తున్న 59 మందిని అదుపులోకి తీసుకుని రూ. 2,66,96,250 విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గత నాలుగేళ్లతో పోలిస్తే ఈ ఏడాది జిల్లాలో పట్టుబడ్డ గంజాయిని చూస్తే ఆందోళన కలిగిస్తోంది.

జిల్లాలో గత నాలుగేళ్లగా నమోదైన గంజాయి కేసుల వివరాల్ని పరిశీలిస్తే..

సంవత్సరం	కేసులు
2014	3
2015	5
2016	6
2017	7(జూన్ నెలాఖరు వరకు)

యువతే లక్ష్యం..

జిల్లాలోని కళాశాల యువతే లక్ష్యంగా జిల్లాకు గంజాయి, గుట్కాలు, మత్తు పదార్థాలు, మత్తు ఇంజక్షన్లు సరఫరా అవుతున్నాయి. కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాలకు చెందిన ముఠాలు విశాఖ మన్యం ప్రాంతంలో గంజాయి సాగును ప్రోత్సహిస్తున్నారు. అలాగే జిల్లాలోని జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం, పోలవరం మన్యం ప్రాంతం, అడవుల మధ్యలో గంజాయి సాగు చేస్తున్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల తూర్పు గోదావరి జిల్లాలో పట్టుకున్న గంజాయి, మాదకద్రవ్యాల ముఠా సభ్యుల నుంచి పోలీసులు పలు ఆసక్తికర అంశాలను రాబట్టారు. ఆ ముఠా సభ్యుల నుంచి పశ్చిమగోదావరి జిల్లా భీమవరం, ఏలూరు పవర్‌పేటలోని మందుల దుకాణాలకు నిషేధిత మందులు, మత్తును కలగచేసే మందులు పెద్ద మొత్తంలో సరఫరా అవుతున్నట్లు అధికారులు గుర్తించారు. జిల్లాలోని ఏలూరు, భీమవరం, తాడేపల్లిగూడెం పట్టణాల్లోని ఇంజినీరింగ్ కళాశాలల్లోని విద్యార్థులకు గంజాయి, మాదకద్రవ్యాలు పెద్ద మొత్తంలో పలు ముఠాల నుంచి అందుతున్నట్లు సమాచారం.



జిల్లాలో పట్టుబడిన గంజాయి బస్తాలు

గంజాయి రవాణాపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం

తూర్పుగోదావరి, విశాఖ జిల్లాల నుంచి పశ్చిమ మీదుగా గంజాయి రవాణా ఎక్కువగా జరుగుతోంది. దాని రవాణాను అరికట్టడానికి ప్రత్యేక దృష్టి సారించాం. జిల్లా సరిహద్దు జీలుగుమిల్లిలో ప్రత్యేక తనిఖీ కేంద్రం ఏర్పాటు చేశాం. కొవ్వూరు టోల్‌గేట్ వద్ద మా సిబ్బంది ఎప్పటికప్పుడు అనుమానం ఉన్న వాహనాలను ఆపి తనిఖీలు చేస్తున్నారు. ఇకపై జిల్లా నుంచి రవాణాను అరికట్టడానికి కొవ్వూరు, జీలుగుమిల్లి తనిఖీలు పటిష్టం చేస్తాం.

- వై.వి భాస్కరరావు, డిప్యూటీ కమిషనరు ఎక్సైజ్‌శాఖ, ఏలూరు

మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాల రవాణా, వినియోగం నిరోధించే విషయంలో వివిధ శాఖల విధులు పరిశీలిస్తే...

పోలీసు శాఖ... దాడులు, తనిఖీలు, యువత, వినియోగం, అమ్మకాలు వంటి వాటిని నిరోధించడం, నిందితులను అదుపులోకి తీసుకోవడం.

ఆబ్కారీ శాఖ.. బార్‌లు, పబ్‌లు, మద్యం దుకాణాల్లో మత్తు పదార్థాల విక్రయాన్ని అడ్డుకోవడం, అనుమానాస్పద ప్రదేశాలు, వాహనాలను తనిఖీలు, దాడులు చేయడం

ఇంటలిజెన్స్ శాఖ... జిల్లా కేంద్రంగా జరుగుతున్న రవాణా, జిల్లాలో సరఫరా అవుతున్న ప్రాంతాలు, వినియోగిస్తున్న వ్యక్తుల వివరాలు పసిగట్టడం, పలువురి నుంచి సమాచారాన్ని రాబట్టి మాదకద్రవ్యాల రవాణాను, వినియోగాన్ని అరికట్టడం

నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో.. జిల్లాలో ఏఏ వ్యక్తులు, సంస్థలు, ముఠాలు, దుకాణాల నుంచి మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు సరఫరా అవుతున్నాయో అన్వేషించాల్సి ఉంది.

ఆరోగ్య శాఖ, తనిఖీ విభాగం.. జిల్లాలోని ఆరోగ్య శాఖ అధికారులు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు మందుల దుకాణాల్లో నిషేధిత ఔషధాలు, అధిక సామర్థ్యం కలిగిన ఉత్ప్రేరకాలు, నిషేధించిన దగ్గు మందులు, మత్తు పదార్థాలతో కూడిన ఇంజక్షన్లు విక్రయించకుండా అడ్డుకోవడం, దాడులు చేయాల్సి ఉంది.

కస్టమ్స్... ఇతర దేశాల నుంచి దిగుమతులు అయ్యే మాదకద్రవ్యాలు, మత్తు ఇంజక్షన్లు, మత్తు పదార్థాలను నిరోధించాలి.

రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యాన శాఖలు... జిల్లాలోని వ్యవసాయ భూముల్లో గంజాయి సాగు పరిస్థితులపై ఈ మూడు శాఖలు దృష్టి సారించాల్సి ఉంది.

అటవీ శాఖ... ఉభయ గోదావరి జిల్లాల సరిహద్దుల్లో, జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో ఉన్న అటవీ భూముల్లో గంజాయి సాగు జరగకుండా చూడాల్సిన అవసరం ఉంది.

విద్యాశాఖ, ఉన్నత విద్యాశాఖ... జిల్లా వ్యాప్తంగా కళాశాల యువతే లక్ష్యంగా మాదకద్రవ్యాల రవాణా జరుగుతోంది. ఈ నేపథ్యంలో కళాశాలలు, పాఠశాలల యాజమాన్యాలు, విద్యాశాఖ సమష్టిగా విద్యార్థులకు అవగాహన కల్పించడం, మత్తు పదార్థాలు చేరవేస్తున్న వ్యక్తులను పోలీసులకు అప్పగించడం, ప్రత్యేకంగా పర్యవేక్షించడం వంటివి విద్యా శాఖ ఆధ్వర్యంలో జరగాల్సి ఉంది.

ఏలూరు	భీమవరం	తాడేపల్లిగూడెం	తణుకు	నరసాపురం	పాలకొల్లు	కొవ్వూరు	నిడదవోలు	జంగారెడ్డిగూడెం
జనాభా: 2.17 లక్షలు	జనాభా: 1.42 లక్షలు	జనాభా: 1.10 లక్షలు	జనాభా: 94 వేలు	జనాభా: 60 వేలు	జనాభా: 65 వేలు	జనాభా: 40 వేలు	జనాభా: 45 వేలు	జనాభా: 48 వేలు
డివిజన్లు: 50	వార్డులు: 39	వార్డులు: 35	వార్డులు: 34	వార్డులు: 31	వార్డులు: 31	వార్డులు: 23	వార్డులు: 28	వార్డులు: 20
ప్రజలు చెల్లించే నీటి పన్ను: రూ.4.40 కోట్లు	పన్ను: రూ.2.54 కోట్లు	పన్ను: రూ. 1.57 కోట్లు	పన్ను: రూ.23 లక్షలు	పన్ను: రూ.1.35 కోట్లు	పన్ను: రూ.2.09 కోట్లు	పన్ను: రూ.37 లక్షలు	పన్ను: రూ.53 లక్షలు	పన్ను: రూ.కోటి

ఇదిగో లెక్క..



జాడ లేదు చుక్క

నిడదవోలు, న్యూస్‌టుడే

- పట్టణం - నిడదవోలు
- ఉన్న మంచినీటి పథకాలు - 6 అవసరం - 2
- రిజర్వాయర్లు - 2, అవసరం - ప్రస్తుతం లేదు
- ట్యాంకులు - 4, అవసరం - రెండు
- పైపులైన్ల పొడవు - 50 కి.మీ, అవసరం - 5 కి.మీ
- ఇవన్నీ ఎప్పుడు ఏర్పాటు చేశారు - 20 ఏళ్ల కిందట
- అప్పట్లో ఎంత మంది జనాభా - 30 వేల జనాభా
- ప్రస్తుతం ఉన్న జనాభా - 45,465 మంది
- 2025 నాటికి పెరిగే జనాభా - 48 వేలు
- ప్రస్తుతం నీరు అందని ప్రాంతాలు - లేవు
- 2025 నాటికి అందని ప్రాంతాలు - తీరుగూడెం వద్ద ప్రస్తుతం నూతనంగా ఏర్పాటు చేయాలని ప్రతిపాదన చేసిన ప్రాంతం


ఎన్నో ఏళ్ల కిందట నిర్మించిన సర్వీస్ రిజర్వాయర్

నిడదవోలు పట్టణంలో ప్రస్తుతం మంచినీటి సమస్య అంతగా లేదు. నిత్యం 5.63 లక్షల ఎమ్‌ఎల్‌డీ నీటిని ప్రజలకు అందిస్తున్నారు. నిత్యం ఒక్కో మనిషికి 130 లీటర్ల మంచినీటిని అందించాల్సి ఉండగా ప్రస్తుతం 120 లీటర్ల వరకు ఇస్తున్నారు. రానున్న రోజుల్లో నీటి ఇబ్బందులు లేకుండా సీఐఐపీ పథకం కింద రూ.8.42 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించారు. ఆ నిధులు మంజూరైతే నూతనంగా రక్షిత మంచినీటి పథకాలు, పైపులైన్ విస్తరణ వంటి పనులు చేపట్టాలనే ప్రతిపాదన ఉంది.

పాలకొల్లు, న్యూస్‌టుడే

- పట్టణం : పాలకొల్లు
- ఉన్న మంచినీటి పథకాలు : రెండు మంచినీటి చెరువుల సామర్థ్యం 336 మిలియన్ లీటర్లు, మూడు మంచినీటి శుద్ధి యంత్రాలు
- ఇంకా అవసరం : 25 ఎకరాల మంచినీటి చెరువు, ఒక నీటిశుద్ధి యంత్రం
- రిజర్వాయర్లు : 3 అవసరం : 2
- పైపులైన్ల పొడవు : 65 కిలోమీటర్లు
- ఇంకా అవసరం : 25 కిలోమీటర్లు
- పాతవి ఎప్పుడు ఏర్పాటు చేశారు : 1930
- ఎంతమంది జనాభా కోసం కట్టారు : 45 వేలు
- ప్రస్తుతం ఉన్న జనాభా : సుమారు 65 వేలు
- 2025 నాటికి పెరిగే జనాభా : సుమారు 80 వేలు
- ప్రస్తుతం నీరందని జనాభా : 20 వేల మంది
- నీరందని ప్రాంతాలు: అల్లు వెంకటసత్యనారాయణ కాలనీ, హౌసింగ్‌బోర్డుకాలనీ, నాగరాజుపేట, బ్రాడీపేట, శంభునిపేట, బెత్లహాంపేట, వెలమగూడెం, అచ్చుగట్లపాలెం, బద్దావానిపేట, వడలివానిపేట, లజపతిరాయపేట, రాజీవ్ నగర్, బంగారువారిచెరువుగట్టు, ఆదిత్యకాలనీ, సూర్యతేజస్‌నగర్, కృష్ణానగర్, భార్గవినగర్, కొత్త లేఅవుట్ కాలనీలు.


తాగునీటి అవస్థలు ఇలా..


భీమవరం ఒకటో పట్టణ పరిధిలోని బుధవారం మార్కెట్ కూడలిలో మంచినీటి ట్యాంకు ఇది. దీని ద్వారా నాలుగు వార్డుల్లోని ప్రజలకు నీరివ్వాలనే లక్ష్యంతో 1975లో నిర్మించారు. అప్పట్లో పట్టణ జనాభా 80 వేలు కాగా ప్రస్తుతం జనాభా 1.43 లక్షలు. వార్డులు 39కి చేరాయి. ప్రస్తుతం 10 వార్డుల ప్రజలకు ఈ ట్యాంకు ద్వారా నీరుఇవ్వాలిన పరిస్థితి. విశేషం ఏమిటంటే 1135 కిలోలీటర్ల సామర్థ్యంతో నిర్మించారు. ఇప్పటికీ అదే నీటిని అందించాల్సి రావడంతో ప్రజలకు కష్టాలు తప్పడం లేదు. ఇటువంటి పరిస్థితి ఒక్క భీమవరంలోనే కాదు చాలా పట్టణాల్లో ఉంది.


భీమవరం : ఆరేటి నగర్‌లో నిత్యం ఇవే కష్టాలు

నరసాపురం పురపాలకం, న్యూస్‌టుడే

- పట్టణం - నరసాపురం
- మంచినీటి పథకాలు - 1 అవసరం - లేదు
- రిజర్వాయర్లు - 2
- ట్యాంకులు -4
- పైపులైను పొడవు - 11.2 కి.మీ
- పాత పైపులైన్లు ఎప్పుడు వేశారు - 40 ఏళ్ల క్రితం
- ప్రస్తుత జనాభా - 60 వేలు
- 2025 నాటికి జనాభా - లక్ష
- ప్రస్తుతం ఎంత మంది జనాభాకు నీరు అందటం లేదు - 500 మందికి
- ఎన్ని ప్రాంతాలు - 4
- 2025 నాటికి ఎన్ని ప్రాంతాలు - 9

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే

- పట్టణం: భీమవరం
- మంచినీటి పథకాలు: రెండు చెరువులు (90 ఎకరాలు) అవసరం: మరొకటి (60 ఎకరాలు)
- రిజర్వాయర్లు: 8 అవసరం: 5
- ట్యాంకర్లు: 4 అవసరం: 6
- పైపులైన్ల పొడవు: 116.02 కి.మీ అవసరం: సుమారు 3 కి.మీ
- ఇవన్నీ నిర్మించింది: పదేళ్ల క్రితం, అత్యధికం 1982కి ముందు
- అప్పట్లో ఎంత మందికి సరిపడేలా నిర్మించారు: సుమారు 90 వేల మంది
- ప్రస్తుత జనాభా: 1.42 లక్షలు
- 2025 నాటికి పెరిగే జనాభా : 2 లక్షలకు పైగా
- ప్రస్తుతం నీరు అందని ప్రాంతాలు: 12
- 2025 నాటికి వీటి సంఖ్య: కాలనీలు విస్తరిస్తే మరొక 10 ప్రాంతాలు


భీమవరం పట్టణంలోని 37,38,39,29,30 వార్డుల్లో గత కొన్నేళ్ల క్రితమే ఒక్కొక్క ప్రాంతంలో సుమారు రూ.16 లక్షలు వెచ్చించి భూగర్భ పైపులైన్లు అమర్చారు. ఇంతకీ ఆయా ప్రాంతాలకు పైపుల ద్వారా నీరందాలంటే గత 40 ఏళ్ల క్రితం నిర్మించిన రిజర్వాయర్లే దిక్కు. దాంతో నీరందక రూ.లక్షల నిధులు భూమిలో ఇంకిపోగా ప్రజలు ట్యాంకర్ల రాకకోసం ఎదురుచూస్తున్నారు.

ఏలూరు నగరం, న్యూస్‌టుడే

- నగరం: ఏలూరు
- ఉన్న మంచినీటి పథకాలు: 2 అవసరం: 2
- రిజర్వాయర్లు: 2 అవసరం: 2
- ట్యాంకులు: 26 అవసరం: 3
- పైపులైన్ల పొడవు: 260 కి.మీ అవసరం: 20 కి.మీ.
- పాతవన్నీ ఎప్పుడు ఏర్పాటు చేశారు: 20 ఏళ్ల క్రితం
- ఎంతమంది జనాభా కోసం కట్టారు: 2.30 లక్షలు
- ప్రస్తుతం ఉన్న జనాభా: 2.17లక్షలు
- 2025 నాటికి పెరిగే జనాభా: 3 లక్షలు
- ప్రస్తుతం నీరు అందని జనాభా: శివారు ప్రాంతాల్లో మోటార్లు వేయడంతో ఒక్కోసారి నీరు అందని పరిస్థితి)
- 2025 నాటికి అందని ప్రాంతాలు: 290



భీమవరం పట్టణం, న్యూస్‌టుడే

దక్షిణ భారత గంగానదిగా పిలిచే గోదావరి 1465 కిలోమీటర్ల పొడవునా ప్రవహిస్తుంది. ఉభయగోదావరి జిల్లాల ప్రజలకు తాగు, సాగునీటిని అందిస్తోంది. గోదావరి చెంతనే ఉన్న పశ్చిమలోని పట్టణాలను పరిశీలిస్తే ఏటా రూ.కోట్లు వ్యయం చేస్తున్నా దాహం కష్టాలు 'కడ'తేరడం లేదు. శివారు ప్రాంతాల్లోని ప్రజలైతే మంచినీటి ట్యాంకర్ల కోసం ఎదురుచూడాల్సిందే. అలాంటప్పుడు ఆర్థిక సంఘ నిధులు, పురపాలక, ప్రజా ప్రతినిధుల ప్రత్యేక నిధులు ఎక్కడ ఇంకిపోతున్నాయో తెలియడం లేదు. ఏటేటా పెరుగుతున్న పట్టణాల విస్తీర్ణం, జనాభాకు అనుగుణంగా రక్షిత మంచినీటి పథకాల నిర్మాణం జరగడం లేదు. ప్రస్తుతం ఏలూరు కార్పొరేషన్, పట్టణాల్లో ఉన్న పథకాలు, పైపులైన్లు 30 నుంచి 40 ఏళ్ల క్రితం నిర్మించినవే. అవే నేటికీ దాహం తీరుస్తున్నాయి.

1200 కిలోలీటర్లు సామర్థ్యమే



సాధారణంగా 1200 కిలోలీటర్ల సామర్థ్యం ఉన్న సర్వీసు రిజర్వాయరు నుంచి 9 వేల మందికి అంటే సుమారు 2 వేల కుటుంబాలకు తాగునీరు అందించవచ్చు. జిల్లాలోని చాలా పట్టణాల్లో ఉన్న రిజర్వాయర్లు 1200 కిలోలీటర్లకే పరిమితం అయ్యాయి. ఉదా: భీమవరం పట్టణం గత పదేళ్ల కాలంలో సుమారు 9 కాలనీలతో విస్తరించింది. 8 సర్వీసు రిజర్వాయర్లు ఉండగా వాటి నుంచి సుమారు లక్ష మందికే నీటిని అందించే అవకాశం ఉంది. మిగిలిన 40 వేల మంది పరిస్థితి ఏమిటో? రెండు పూటలా నీరు అందిస్తున్నామని చెబుతున్నా నీరు అందని పరిస్థితి.

మోటార్లతో తోడేస్తున్నారు



కుళాయిల ద్వారా నీటిని సరఫరా చేసే సమయంలో ఎక్కడా మోటార్లను ఉపయోగించరాదు. పట్టణాల్లో ఈ నిబంధన పాటించే వారిని వెతికినా కష్టమే. ఎందుకంటే అందరి కంటే తన ఇంటిపైన ఉన్న ట్యాంకు ముందుగా నిండాలనే దురాశ పరులే అధికం. అందుకే ఏటా వేసవిలో ఉదయం, సాయంత్రం నీటి సరఫరా సమయంలో గంట సేపు విద్యుత్తును నిలిపివేస్తుంటారు. దానివల్ల శివారు ప్రాంతాల వారికి నీరు అందుతుందని అధికారుల ఆశ. గృహాలు, వాణిజ్య అవసరాలకు ఉపయోగించే సమయంలో నీటి మీటర్లు ఏర్పాటు చేయాలి. జిల్లాలో కనీసం అయిదు శాతం కూడా లేకపోవడం కొసమెరుపు.

ఖర్చు అధికం.. కష్టాలు నిరంతరం

ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనల ప్రకారం పట్టణంలో ఒక వ్యక్తికి రోజుకు 135 లీటర్ల నీటిని సరఫరా చేయాలి. అయితే పలు పట్టణాలు 120 లీటర్లు ఇస్తున్నామని చెబుతూ కేవలం 70 లీటర్లకే పరిమితమవుతున్నాయి. ప్రధాన పైపులైన్ వ్యవస్థ సుమారు 145 కిలోమీటర్ల పొడవునా ఉండగా, ఇంటింటా సరఫరా చేసేవి సుమారు 457 కిలోమీటర్ల పొడవునా ఉంది. జిల్లాలో ఉన్న 11 ప్రధాన కాలువల ద్వారా తాగునీరు అందుతోంది.



- కార్పొరేషన్: ఏలూరు
- పురపాలక సంఘాలు: తాడేపల్లిగూడెం, భీమవరం, పాలకొల్లు, నిడదవోలు, తణుకు, నరసాపురం, కొవ్వూరు, జంగారెడ్డిగూడెం
- పట్టణాల్లో జనాభా: 8.66 లక్షలు
- కుళాయి కనెక్షన్లు: 1.04 లక్షలు
- రోజుకు నీటి సరఫరా: సుమారు 7.16 కోట్ల లీటర్లు
- పురపాలక సంఘాల ఖర్చు: రూ.24 కోట్లు
- ప్రజలు శుద్ధి జలాలకు వెచ్చించే ఖర్చు: రూ.44 కోట్లు
- నీటి కష్టాలు ఎదుర్కొనే శివారు ప్రాంతాలు: సమారు 46

నీటి సరఫరా ట్యాంకర్లు

ఆర్థిక సంఘ నిధులతో నీటి సరఫరాకు అవసరమైన వాహనాలు కొనుగోలు చేసుకునే అవకాశం ఉంది. కానీ.. ఇప్పటికీ పలు పట్టణాలు అద్దె ట్యాంకర్లతోనే నీటిని సరఫరా చేస్తున్నారు. పురపాలక సంఘాలకు చెందిన వాహనాలు మరమ్మతులకు గురైతే పట్టించుకోరు. అద్దె ట్యాంకర్లల్లో చాలా కౌన్సిలర్లవే. ఈ ఏడాది వేసవి కార్యాచరణలో పలు పురపాలక సంఘాలు రూ.50లక్షల వరకు అద్దె రూపంలో చెల్లించాయి. ఆ నిధులతో వాహనాలు కొనుగోలు చేసుకుంటే శాశ్వతంగా ఉపయోగపడేవి.



ముక్కుపిండి మరీ వసూలు

ఏటా నీటి పన్ను రూపంలో పురపాలక సంఘాలు రూ.కోట్లు ముక్కుపిండి వసూలు చేస్తున్నాయి. అయినా నీటి కొనుగోలుకు ప్రజలు అదనంగా ఖర్చు చేయక తప్పడం లేదు. నలుగురు సభ్యులు ఉన్న ఒక కుటుంబం రోజుకు రూ.20 ఖర్చు చేస్తోంది. ఈ భారం పట్టణాల్లో ఉన్న సుమారు 60 వేల కుటుంబాలపై ఏటా రూ.44 కోట్లు పడుతోంది.

అమృత్‌తో ఇబ్బందులు తొలగనున్నాయి

పట్టణాల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు అమృత్ పథకం ఉపయోగపడనుంది. ఇప్పటికే ఏలూరు, తాడేపల్లిగూడెం, భీమవరంలో నిధులు కేటాయించడంతో అదనంగా మంచినీటి సర్వీసు రిజర్వాయర్లు నిర్మించనున్నాం. మిగిలిన పట్టణాల్లో శివారు ప్రాంతాలు గుర్తించి భవిష్యత్తులో ఇబ్బందులు లేకుండా ప్రణాళిక రూపొందిస్తున్నాం.

- టి.సకలారెడ్డి, పురపాలక ఆర్డీ


సుబ్బంపేట ప్రధాన రహదారిలో కుళాయి లీకు

- పట్టణం: జంగారెడ్డిగూడెం
- మంచినీటి పథకాలు: ఒకటి; అవసరం: మరొకటి
- రిజర్వాయర్లు: జంగారెడ్డిగూడెం సమీపంలో కరాటం కృష్ణమూర్తి ఎర్రకాలువ జలాశయం ఉంది.
- ట్యాంకులు: నాలుగు; అవసరం: మరో నాలుగు
- పైపులైన్ల పొడవు: ప్రస్తుతం పట్టణంలో 28 కి.మీ.
- కొత్త లైన్లు వేయాల్సిన అవసరం: కొత్త కాలనీల్లో వేయాలి.
- ఎప్పుడు ఏర్పాటు చేశారు : పాతవన్నీ దాదాపు 15 సంవత్సరాల కిందట ఏర్పాటు చేశారు.
- ఎంతమంది జనాభా కోసం కట్టారు: 25 వేల మంది కోసం..
- ప్రస్తుత జనాభా: 48,994
- 2025 నాటికి పెరిగే జనాభా: దాదాపు రెండు లక్షలు
- ప్రస్తుతం నీరు అందని జనాభా: సుమారు, 20 వేల మందికి సక్రమంగా అందడం లేదు.
- ప్రాంతాలు : ఎస్సీకాలనీ, ఉప్పలమొట్ట, డాంగేనగర్, ఎన్టీఆర్ నగర్, వాసవీకల్యాణ మండపం రోడ్డు, రామునికుంటచెర్వు, సూరపురాజుకాలనీ, బాలాజీనగర్, గరుడపక్షినగర్, శేషాద్రినగర్, పాతబస్టాండు కొంత ఏరియా, కొత్తపేట తదితర ప్రాంతాలు.
- 2025 నాటికి ప్రాంతాలు: పట్టణం బాగా విస్తరిస్తోంది. ఇప్పటికే సమీప పంచాయతీలను పట్టణంలో కలపాలని ప్రతిపాదనలు పంపారు. ఎన్టీఆర్ అర్బన్ గృహాలు కింద దాదాపు 3,000 మందికి గృహాలు నిర్మించడానికి అన్ని అనుమతులు వచ్చాయి. అధికారిక లెక్కల ప్రకారం జనాభా 48,994 ఉన్నా అనధికారికంగా మరో 20 వేలకు పైగా రికార్డుల్లో ఎక్కకుండా ఉన్నారు.


మంచినీటి సమస్య తీర్చాలంటూ ఎమ్మెల్యే పీతల సుజాతను నిలదీస్తున్న ఎస్సీ కాలనీ మహిళలు (దాచినచిత్రం)



న్యూస్‌టుడే, తణుకు

- పట్టణం: తణుకు
- ఉన్న మంచినీటి పథకం: గోదావరి జలాలను పట్టణ ప్రజలకు అందించాలని రూ.28 కోట్లతో చేపట్టారు.
- పథకం అవసరం: ఉంది.
- రిజర్వాయర్లు: అవసరం లేదు
- పాత ట్యాంకులు ఎప్పుడు ఏర్పాటు చేశారు: తణుకు కొమ్మాయి చెరువు వద్ద 670 కిలో లీటర్ల సామర్థ్యం గల ట్యాంకు 1989 సంవత్సరం, సజ్జాపురంలో వెయ్యి కిలో లీటర్ల సామర్థ్యం గల ట్యాంకు 1998 సంవత్సరం, సంతమార్కెట్ సమీపంలో 1667 కిలోలీటర్ల సామర్థ్యం గత ట్యాంకును 2012 సంవత్సరంలో ఏర్పాటు చేశారు.
- ఎంత మంది జనాభా కోసం కట్టారు: లక్ష మంది జనాభాకు నీటిని సరఫరా చేసే విధంగా నిర్మించారు.
- ప్రస్తుతం ఉన్న జనాభా: 94 వేలు
- 2025 నాటికి పెరిగే జనాభా: 1.20 లక్షలు.
- ప్రస్తుతం నీరు అందని జనాభా: సుమారు 15 వేలు
- నీటి ఎద్దడి ప్రాంతాలు: ఎన్జీవో కాలనీ, ఇరగవరం కాలనీ, ఇందిరమ్మ కాలనీ.


సాలిపేట (తాడేపల్లిగూడెం (గ్రామీణ), న్యూస్‌టుడే:

- పట్టణం : తాడేపల్లిగూడెం
- పథకాలు : పంపుల చెరువు. రెండో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు ఇటీవల మంజూరైంది.
- రిజర్వాయర్లు: 6. (ప్రస్తుతం రెండు నిర్మాణ దశలో ఉన్నాయి) అవసరం: ఒకటి
- ట్యాంకర్లు : 3 సరిపోతాయి..
- పైపులైన్ పొడవు : 167 కి.మీ. అవసరం: 20 కి.మీ
- ఎప్పుడు ఏర్పాటుచేశారు : 1975లో (గతంలో కొన్నింటిని పునరుద్ధరించగా.. అమృత్ పథకం ద్వారా 35 వార్డుల్లో హెచ్‌డీ పైపు లైన్లు కొత్తగా ఏర్పాటుచేస్తున్నారు.)
- ఎంత జనాభా కోసం కట్టారు : 40 వేల జనాభాకు
- ప్రస్తుత జనాభా : 1.10 లక్షల మంది
- 2025 నాటికి పెరిగే జనాభా : 1.50 లక్షల మంది
- ప్రస్తుతం నీరందని జనాభా : 10 వేల మంది
- ప్రాంతాలు : హౌసింగ్‌బోర్డు కాలనీ, జువ్వలపాలెం, మిలట్రీకాలనీ, రాజీవ్ గృహకల్ప, కెఎస్ఎన్‌కాలనీ, కడకట్ల తదితర ప్రాంతాలు

హాయ్! బుజ్జీ!!

కృష్ణా ముకుందా ముకుందా!

చిన్ని కన్నయ్య పుట్టిన రోజు కృష్ణాష్టమి. ఈ పండగ వచ్చిందంటే మన దేశమంతా సందడే సందడి. వీధి వీధినా ఉట్లు కొడుతూ, గోపాలుణ్ని భక్తిగా ఆరాధిస్తూ అన్ని చోట్లా వేడుకలే. ఈ సందర్భంగా కృష్ణుడికి సంబంధించిన కొన్ని విశేషాలు తెలుసుకుందామా!





ఎత్తైన గుడి!

- ప్రపంచంలోనే ఎత్తైన కృష్ణుడి గుడిగా 'బృందావన చంద్రోదయ మందిర్' రికార్డులకెక్కింది.
- దీని ఎత్తు 700 అడుగులు అంటే దాదాపు 70 అంతస్తుల భవనమంత ఎత్తు.
- ఇదున్నది ఉత్తర్‌ప్రదేశ్‌లోని బృందావన్‌లో.
- 2014లో ప్రారంభమైన దీని నిర్మాణం మరికొంత కాలంలోనే పూర్తికానుంది.
- పండగ సందర్భంగా ఇక్కడి రాధాకృష్ణుల విగ్రహ మూర్తులకు భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తారు.



శ్రీకృష్ణునికీ ఉందో మ్యూజియం

- ఈ మ్యూజియం పేరు 'శ్రీకృష్ణ సంగ్రహాలయ్.'
- హరియాణాలోని కురుక్షేత్రలో ఉంది.
- రకరకాల కృష్ణుడి ప్రతిమల్ని ఇక్కడ చూడొచ్చు. కళాకారులు వేసిన కళాఖండాలు ఓవైపు కనువిందు చేస్తాయి. శిలలతో చెక్కిన శిల్పాలొకవైపు; మట్టి, కంచుతో తయారుచేసిన రకరకాల విగ్రహాలు మరోవైపు దర్శనమిస్తాయి.
- అర్జునుడికి కృష్ణుడు భగవద్గీతను బోధించడం, అంపశయ్యపై ఉన్న భీష్ముడు... లాంటి మహాభారతంలోని సన్నివేశాలు ఇక్కడ నిలువెత్తు బొమ్మల రూపంలో కనువిందుచేస్తాయి.

చేత వెన్నముద్ద!

- చిన్ని కృష్ణుడి వెన్న ముద్ద తమిళనాడులోని మహాబలిపురంలో ఉంది.
- వాస్తవానికి ఇది ఓ పెద్ద రాయి. దీని పేరే 'కృష్ణుని వెన్న ముద్ద'.
- కన్నయ్య ఓసారి అమ్మ మజ్జిగ కుండలోని వెన్నముద్దను దొంగిలించి తెచ్చాడని, అదే ఇక్కడ రాయి రూపంలో మారిందని చెబుతారు.




- దాదాపు ఆరు మీటర్ల ఎత్తు, ఐదు మీటర్ల వెడల్పు ఉన్న ఇది 250 టన్నులకు పైగా బరువుంటుందట.
- పూర్తిగా ఏటవాలు ప్రదేశంలో కొంచెం మాత్రమే భూమిపై ఆనుకుని ఉంటుందిది. చూస్తే అమ్మో కిందికి దొర్లి పడిపోతుందేమోనని భయమేస్తుంది. అలా ఎప్పుడైనా జారిపోతుందేమోనని దీన్ని ఇక్కడి నుంచి కదల్చడానికి చాలా ప్రయత్నించారు. 1908లో ఒకసారి ఏడు ఏనుగులతో దీన్ని పక్కకి లాగించారు. అంతకంటే ముందు పల్లవ రాజైన నరసింహ వర్మన్ సైతం దీన్ని జరిపించేందుకు ప్రయత్నించారు. అయితే 1200 ఏళ్లుగా ఇది ఒక్క అంగుళమైనా కదలకుండా అలానే ఉంది.



మీకు తెలుసా?

- ఈ పండగను మనతోపాటు నేపాల్, బంగ్లాదేశ్, ఫిజి, పాకిస్థాన్... దేశాల్లోనూ చేసుకుంటారు.

ఐదు తేడాలు కనుక్కోండి



కలలుకంటూ కూర్చుంటే
పని అణువంతైనా ముందుకు
సాగదు, కష్టపడితేనే
పూర్తవుతుంది
- *భగవద్గీత*

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- flute = వేణువు
- నవనీతం = తాజావెన్న

నవ్వుల జల్లులు!

మొదటివ్యక్తి: నాలుగో నెంబరు ప్లాట్‌ఫారానికి ఎలా వెళ్లాలండీ?
రెండో వ్యక్తి: ప్లాట్‌ఫారం టిక్కెట్టు కొనుక్కుని!

- దండెం రాజయ్య, *డోర్నకల్*

టీచర్: గోపీ అదేంటి? సగం పుస్తకం చింపేశావు?
గోపి: మీరే కదా టీచర్ పొదుపుగా ఉండాలన్నారు. అందుకే మరో సగం ఇంట్లో దాచా.

- ఎం. లింగమూర్తి, *నల్లగొండ*

చిలిపి ప్రశ్న

వేగంగా పరిగెత్తే నది?

- రెడ్డి రామలక్ష్మి, కాకినాడ

చెప్పగలరా?

మాటలో ఉన్నా కానీ ఆటలో లేను,
ధరంలో ఉన్నా కానీ వరంలో లేను,
ఆవులో ఉన్నా కానీ ఆకులో లేను,
పాడులో ఉన్నా కానీ పాములో లేను.
ఇంతకీ నేనెవరో చెప్పగలరా?

కిట్టయ్యవే అన్నీ!

ఇక్కడున్న సినిమా పేర్లు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి.

శ్రీకృష్ణ పాండవీయం, శ్రీకృష్ణ విజయం, శ్రీకృష్ణ సత్య, శ్రీకృష్ణమాయ, శ్రీకృష్ణతులాభారం, కృష్ణ లీలలు. ముకుంద, మురారి, గోపాల గోపాల, కన్నయ్యకిట్టయ్య, శ్రీకృష్ణార్జునయుద్ధము

గో	శ్రీ	కృ	ష్ణ	స	త్య	శ్రీ	ము
పా	కృ	ష్ణ	కు	క	ణి	రా	ద్ధ
ల	ష్ణ	లీ	య	న్న	రి	శ్రీ	యు
గో	తు	ల	మా	య్య	ము	కృ	న
పా	లా	లు	ష్ణ	కి	కుం	ష్ణ	ర్జు
ల	భా	రా	కృ	ట్ట	ద	వి	ష్ణా
రు	రం	ధ	శ్రీ	య్య	స	జ	కృ
శ్రీ	కృ	ష్ణ	పాం	డ	వీ	యం	శ్రీ

కృష్ణయ్య నామాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

L	H	R	S	H	I	K	E	S	H	A
Y	M	A	F	X	Y	T	Q	Y	Q	P
Z	U	L	C	T	R	V	K	A	H	A
F	R	Z	L	Y	G	N	D	M	R	R
P	L	M	U	K	U	N	D	A	D	M
T	I	G	N	L	I	T	D	L	B	A
Z	D	G	F	V	M	O	A	V	L	D
X	H	L	O	C	M	R	Z	R	D	H
K	A	G	G	A	Y	K	R	L	G	A
L	R	Q	D	C	N	R	M	D	G	V
M	A	D	H	U	S	U	D	A	N	A

GOVINDA, MUKUNDA, HRSHIKESHA, MADHAVA, MURLIDHARA, ACYUTA, DAMODARA, MADHUSUDAN

ఇచ్చేది ఇసుమంత.. ఖర్చు చాంతాడంత!

✷ కాస్మోటిక్ ఛార్జీల కింద చెల్లించేది రూ.62 ✷ ఆరేళ్లనాటి ధరల ప్రామాణికంగా అందజేత ✷ ప్రతినెలా పిల్లల తల్లిదండ్రులపై ఆర్థికభారం ✷ వసతి గృహ విద్యార్థులకు అవస్థలు



తూర్పుతాళ్ళు, న్యూస్‌టుడే

రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల వారికి రాయితీలు ఇస్తోంది కానీ వసతిగృహాల్లో ఉండే పేద విద్యార్థుల కనీస అవసరాలను మాత్రం తీర్చలేకపోతోంది. కాస్మోటిక్ ఛార్జీలను పెంచడం మరిచిపోవడంతో విద్యార్థులు దయనీయ పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నారు.

ప్రభుత్వ వసతిగృహాల్లో చదువుతున్న పేద విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు పెరగడం లేదు. మార్కెట్ ధరలతో పోలిస్తే పావు వంతు కూడా సర్కారు అందించడం లేదని విద్యార్థులు వాపోతున్నారు. జిల్లాలో ఎస్సీ వసతి గృహాలు 90 ఉండగా బాలురు 3,524 మంది, బాలికలు 3,877 మంది మొత్తం 7,401 మంది, బీసీ వసతి గృహాలు 57 ఉండగా బాలురు 3,401 మంది, బాలికలు 1,692 మంది మొత్తం 5,093 మంది ఉన్నారు.

ఆరేళ్ల నాటి ధరలకనుగుణంగా..

వసతిగృహాల విద్యార్థులకు ప్రభుత్వం పుస్తకాలు, కాస్మోటిక్ ఛార్జీలను చెల్లిస్తుంది. అయితే 2011 నాటి ధరలకు అనుగుణంగా నిధులందిస్తోంది. ప్రస్తుతం మార్కెట్లో కాస్మోటిక్ ధరలు రెట్టింపుకావడంతో ప్రభుత్వం చెల్లిస్తున్న ఛార్జీలు సరిపోక విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. వసతి గృహంలో ఉంటున్న 3వ తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు రూ. 62, 3 నుంచి 8వ తరగతి చదివే బాలికలకు రూ. 55, 8 నుంచి 10వ తరగతి వరకు చదివే బాలికలకు రూ. 75 చెల్లిస్తోంది. ఈ ఛార్జీలను ప్రతినెలా ఇవ్వాల్సి ఉండగా సక్రమంగా పంపిణీ చేయకపోవడంతోనూ విద్యార్థులకు ఇక్కట్లు తప్పడం లేదు.

రూ.62 సరిపోయేదెలా..?

ప్రభుత్వం బాలురకు రూ. 62 ఇస్తోంది. ఇందులో రూ. 12 తల వెంట్రుకల కత్తిరింపునకు (క్షవరం), మిగిలిన రూ. 50లో శరీరం, దుస్తులను శుభ్రపరిచే సబ్బులు, దంతాలకు పేస్టు, తలవెంట్రుకలకు నూనె కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వం అందించే ఛార్జీలు వారానికి మాత్రమే సరిపోతున్నాయని విద్యార్థులు అంటున్నారు. ఇదిలా ఉంటే బాలికల పరిస్థితి మరీ దయనీయంగా ఉంది. వారు వాడే వస్తువుల ధరలు ఇంకా ఎక్కువగా ఉండటంతో చేతి నుంచి పెట్టుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ప్రభుత్వం వేసిన కాకి లెక్కలు విద్యార్థులకు తిప్పలు తెచ్చిపెడుతున్నాయి.

క్షవరానికే సగంపైనే..

జిల్లాలోని ప్రధాన పట్టణాలు, గ్రామాల్లో ఒక విద్యార్థి క్షవరం చేయించుకోవడానికి రూ. 30 నుంచి 50 వరకు చెల్లించాల్సి వస్తోంది. ప్రభుత్వం కాస్మోటిక్ ఛార్జీల కింద ఇచ్చే రూ. 62లలో క్షవరానికే సగానికి పైగా ఖర్చవుతోంది. ఇంకా మిగిలిన ఖర్చులకు ఎలా అని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం క్షవరానికి రూ. 12 మాత్రమే చెల్లిస్తుండటం గమనార్హం.

విద్యార్థినులకు న్యాప్‌కిన్లు లేవు

బాలికలు రుతుస్రావం సమయంలో న్యాప్‌కిన్లు వినియోగిస్తుంటారు. ప్రభుత్వం వీటిని సరఫరా చేయకపోవడంతో బయటమార్కెట్లో కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఇందుకు నెలకు రూ. 42 పైగా ఖర్చు అవుతుంది. కానీ ప్రభుత్వం ఇందుకు అందిస్తున్న ఛార్జీలు, క్షేత్ర స్థాయిలో బాలికలకు అవుతున్న ఖర్చు చూస్తే అందులో పావు వంతు కూడా చెల్లించడం లేదు. తమ వ్యక్తిగత అవసరాల నిమిత్తం తల్లిదండ్రులు ఇస్తున్న నగదు కాస్మోటిక్ ఛార్జీలకే సరిపోతున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి సారించి ఛార్జీలను పెంచాలని కోరుతున్నారు.

మరీ ఇంత తక్కువా..?

వాస్తవానికి నెలవారీ ఖర్చు విద్యార్థికి దాదాపు రూ. 200, విద్యార్థినికి రూ. 250 వరకు అవుతుంది. కానీ ప్రభుత్వం అరకొరగానే ఇస్తుండటంతో పిల్లల అవస్థలు అన్నీ ఇన్నీ కావు. ప్రభుత్వమిచ్చే నిధులు ఏ మూలకూ సరిపోవడం లేదని వాపోతున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల తల్లిదండ్రులపై అదనపు భారం పడుతోంది.

కేటాయింపు పెంచాలి

మాకు అలంకరణ వస్తువుల కోసం నెలకు రూ. 50, క్షవరానికి రూ. 12తో కలిపి రూ. 62 మాత్రమే ఇస్తున్నారు. ఈ మొత్తం సబ్బులకు కూడా చాలడం లేదు. నిధులు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రతి నెలా తల్లిదండ్రుల నుంచి అదనంగా డబ్బులు తెప్పించుకోవాల్సి వస్తోంది. ఇప్పటికైనా ధరలు పెంచితే బాగుంటుంది.



-ఆర్.ప్రవీణ్, ఎ.శివనగేష్, ఎన్.జగదీష్, వి.వీరభద్రం, వసతిగృహం విద్యార్థులు

డబ్బులు సరిపోవు

మేము వసతి గృహంలో ఉంటూ తొమ్మిదో తరగతి చదువుతున్నాం. అలంకరణ వస్తువులకు నెలకు రూ. 75 ఇస్తున్నారు. చిన్న పిల్లలకు రూ. 55 కేటాయిస్తున్నారు. ఇవి ఏ మాత్రం చాలడం లేదు. మాకు నెలకు రూ. 250 వరకు ఖర్చవుతుంది. ఫలితంగా ప్రతి నెలా మా తల్లిదండ్రుల నుంచి తెచ్చుకుంటున్నాం.

-సరిత, లక్ష్మి, నాగమణి, వసతిగృహం విద్యార్థినులు

నెలకు ఇస్తున్న మొత్తం ఇలా..

బాలురకు: మూడు నుంచి పదో తరగతి వరకు రూ.50
క్షవరానికి: రూ.12

నెలకు విద్యార్థికి అయ్యే ఖర్చు ఇలా..

వస్తువులు	ధర (రూ.ల్లో)
స్నానపు సబ్బులు	64
దుస్తుల సబ్బులు	50
కొబ్బరి నూనె	25
బ్రెష్, టూత్ పేస్టు	35

బాలికలకు: మూడు నుంచి ఏడో తరగతి వరకు రూ.55
ఎనిమిది నుంచి పదో తరగతి వరకు రూ.75

నెలకు అయ్యే ఖర్చు ఇలా..

వస్తువులు	ధర (రూ.ల్లో)
స్నానపు సబ్బులు	64
దుస్తుల సబ్బులు	50
పౌడర్లు	20
రిబ్బన్లు	20
రబ్బరు బ్యాడ్లు తదితరాలు	75
బ్రెష్, పేస్టు	35

ఆదేశాలు పాటిస్తున్నాం...



కాస్మోటిక్ ఛార్జీల పెంపు అంశం మా పరిధిలో లేదు. దీనిపై ప్రభుత్వం నిర్ణయంతీసుకోవాలి. ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాలను పాటిస్తున్నాం.

-జి.లక్ష్మీప్రసాద్, జిల్లా వెనుకబడిన తరగతులు సంక్షేమాధికారి

నేడు మావుళ్లమ్మకు బంగారు వడ్డాణం అలంకరణ

మావుళ్లమ్మగుడి వీధి (భీమవరం ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: శ్రావణమాసం పురస్కరించుకుని భీమవరం ఆరాధ్యదేవత మావుళ్లమ్మ అమ్మవారికి భక్తుల సహకారంతో తయారు చేయించిన సుమారు 1.300 కిలోల బంగారు వడ్డాణం సోమవారం ఉదయం 9.30 గంటలకు అలంకరించనున్నారు. ముఖ్యఅతిథిగా శాసనసభ్యుడు పులపర్తి రామాంజనేయులు పాల్గొని అమ్మవారికి వడ్డాణం అందజేస్తారని ఆలయ ఇన్‌ఛార్జి ఈవో ఎన్‌ఎస్. చక్రధరరావు ఆదివారం తెలిపారు.

నేడు క్షీరారామంలో సామూహిక లక్ష పసుపుకొమ్ముల పూజ

పెదగోపురంప్రాంతం (పాలకొల్లు పట్టణం), న్యూస్‌టుడే: శ్రావణమాసాన్ని పురస్కరించుకొని పంచారామక్షేత్రం పాలకొల్లు క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో నెలకొన్న లక్ష్మీ, పార్వతి అమ్మవార్లకు సామూహిక లక్ష పసుపుకొమ్ములపూజ సోమవారం ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమవుతుంది. పూజలో పాల్గొనే భక్తులు ఆలయ కార్యాలయంలో సంప్రదించాలని కార్యనిర్వహణాధికారి యర్రంశెట్టి భద్రాజి తెలిపారు.

మావుళ్లమ్మకు ఆడపడుచు 'సారె'

మావుళ్లమ్మగుడి వీధి (భీమవరం ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: భీమవరం పట్టణ ఇలవేల్పు మావుళ్లమ్మ ఆలయంలో అమ్మవారికి శ్రావణమాసం పురస్కరించుకుని పట్టణ దేవంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మావూరి సుందరరావు కుటుంబ సభ్యులు ఆదివారం 'ఆడపడుచు సారె' అందజేశారు. అమ్మవారికి పసుపు, కుంకుమ, గాజులు, చీర, రవికులగుడ్డ, సుమారు 20 రకాల స్వీట్స్, పండ్లతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. ఆలయ ప్రధానార్చకుడు కొడమంచిలి సుబ్రహ్మణ్యంకు సారెను సమర్పించారు. ప్రత్యేక పూజల అనంతరం సారెను భక్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఈవో ఎన్‌ఎస్. చక్రధరరావు, ధర్మకర్తల మండలి ఛైర్మన్, సభ్యులు పాల్గొన్నారు.



సారెతో సుందరరావు కుటుంబ సభ్యులు, ధర్మకర్తల మండలి సభ్యులు

నవ్వులపువ్వులు

కనుల పండువగా రేలంగి జయంతి

సుబ్బారావుపేట (తాడేపల్లి గూడెం నందిబొమ్మకూడలి), న్యూస్‌టుడే: అక్కడ ఆనందం అలుముకుంది. చిరునవ్వులు పులకరించాయి. నవ్వలేక అల్లాడారు. వీటన్నిటికీ వేదికైంది తాడేపల్లిగూడెంలోని బీవీఆర్ కళాకేంద్రం. శ్రీధవళ సత్యం కళామిత్ర మండలి నిర్వహణలో రాష్ట్ర భాషా, సాంస్కృతిక వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక బీవీఆర్ కళాకేంద్రంలో హాస్యచక్రవర్తి రేలంగి వెంకట్రామయ్య జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, హాస్యవల్లరి నాటిక పోటీలు ప్రముఖులను విశేషంగా ఆకట్టుకున్నాయి. హాస్యనాటికలు అక్కడివారితో నవ్వుల పువ్వులు పూయించాయి. అనంతరం రేలంగి కుటుంబ సభ్యులతో జ్యోతి వెలిగింపజేసి సభను ప్రారంభించారు. ముఖ్యవక్తగా పాల్గొన రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రి పైడికొండల మాణిక్యాలరావు మాట్లాడుతూ హాస్యం పేరు చెప్పగానే మొదటి గుర్తొచ్చే పేరు రేలంగి వెంకట్రామయ్య అన్నారు. నాటి తరం నుంచి నేటితరం వరకు రేలంగి మాట చెబితే హాస్యం ఉరకలేస్తుందని శ్లాఘించారు. దేశంలో మొట్టమొదటిగా హాస్యంతో పద్మశ్రీ అవార్డు గ్రహించిన ఘనత ఆయనకే చెందుతుందన్నారు.



కవిత చెబుతున్న దిలీప్‌కుమార్



హాస్య వల్లరి నిర్వహిస్తున్న కళాకారులు



రేలంగి వేషధారణలో

దవళ సత్యం కళామిత్రమండలి అధ్యక్షుడు, చిత్ర దర్శకుడు దవళ సత్యం మాట్లాడుతూ ఎంతమంది హాస్యనటులు వస్తున్నా రేలంగికి ఎవరూ సాటి రారన్నారు. చిత్ర పరిశ్రమలో ఆయన తిరుగులేని స్థానాన్ని కైవసం చేసుకున్నారన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు రేలంగి నరసింహారావు, రేలంగి మనవరాలు గాయత్రి దేవి, బీవీఆర్ కళా కేంద్రం వ్యవస్థాపకుడు బుద్దాల రామారావు, ప్రజా కళాకారుడు కాళ్ల నారాయణరావు, పలువురు ప్రముఖులు, కళాప్రియులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి మాణిక్యాలరావు

అందరి సహకారంతోనే భూసేకరణ విజయవంతం

కేఆర్‌పురం (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: ఆర్‌అండ్‌ఆర్, ఐటీడీఏ సిబ్బంది అందించిన సహకారంతో పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల కోసం చేపట్టిన భూసేకరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశానని ఉపకలెక్టర్, ఐటీడీఏ పీవో ఎస్.షణ్మోహన్ తెలిపారు. పదోన్నతిపై అమరావతి సీఆర్‌డీఏకు అదనపు కమీషనర్‌గా బదిలీ అయిన ఆయనకు ఐటీడీఏ వద్ద అధికారులు, సిబ్బంది శనివారం రాత్రి అభినందన సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సిబ్బంది తోడ్పాటుతో భూసేకరణలో అనుకున్న లక్ష్యాన్ని సాధించడం సంతృప్తిగా ఉందని పేర్కొన్నారు. రాజధాని అభివృద్ధి, పునర్నిర్మాణంలో తాను భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని అన్నారు. కేఆర్‌పురంలోని యువత శిక్షణ కేంద్రం ద్వారా అధిక సంఖ్యలో యువతకు శిక్షణలు అందించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. అనంతరం షణ్మోహన్‌ను సత్కరించారు. గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు మల్లికార్జునరెడ్డి, ఏపీవో సీహెచ్ శ్రీనివాసరావు, పీహెచ్‌వో ఆనంద్‌కుమార్, జేడీఎం కృష్ణారెడ్డి, డీఎంవో ఎంవీ రాథోడ్, వైటీసీ మేనేజరు ఒ.సత్యనారాయణ, సమన్వయాధికారి ఎస్వీ సత్యనారాయణ, ఓఎస్‌డీ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉపకలెక్టర్ షణ్మోహన్

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: స్పెషల్ ఆరాధన శ్రీకృష్ణాష్టమి సందర్భంగా ద్వారకలోని శ్రీకృష్ణ ఆలయ విశేషాలు, బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ ప్రత్యేక ప్రవచనం 'శ్రీకృష్ణ శరణంమమ', 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: స్పెషల్ శుభమస్తు: అనుకున్నపనులు జయప్రదం కావాలంటే శ్రీకృష్ణుడిని ఎలా పూజించాలి...? బ్రహ్మశ్రీ చాగంటి విశేష ప్రవచనం? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆడుతూ పాడుతూ... (శ్రీకాంత్, గాయత్రి).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'గసగసాలరైస్', మీచేతివంట 'మూంగ్‌దాల్ కోఫ్తాకర్రీ', 'కొబ్బరి పెసరపొంగలి', జస్ట్ ఎమినిట్ 'పల్లీపోహ' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00:వసంతం(డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (సుప్రీండాన్స్‌షో) (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్‌తో.., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00జబర్దస్త్ రిమిక్స్
01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్
01:15 ది బ్రేకప్ కన్సల్టంట్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 హంగామా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా.ఈటీవీ – (ఉ.6:30, 11:00, మ. 3:30, సా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ.8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ. 03:00, సా. 4:00, రా. 9:00)
- ★ ఆయుష్ (ఉ.9:30)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ.10:00)
- ★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ - (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ. 2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ. 2:30, రా. 9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: ముద్దమందారం (ప్రదీప్, పూర్ణిమ), 10-00: మార్నింగ్ షో: గోవుల గోపన్న (ఏఎన్నార్), మధ్యాహ్నం: 1-00: మాటీ్న: శ్రీవారికి ప్రేమలేఖ (నరేశ్, పూర్ణిమ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: అనుబంధం (ఏఎన్నార్, సుజాత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: శ్రీకృష్ణావతారం (ఎన్టీఆర్), 10-00: సెకండ్‌షో: అమాయకుడు కాదు అసాధ్యుడు (కృష్ణ).

ఈటీవీ అభిరుచి

కృష్ణాష్టమి స్పెషల్

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోవా ఉండల పాయసం & చుక్కకూర పెరుగు వడలు, ఉ.6.30: టేస్ట్ ఆఫ్ ఇండియా - తిల్ గుల్ వాడి & మటర్ కారాంజీ, ఉ.7.00: వావ్ ఏమి రుచి – టమోట సాస్ & ఇటాలియన్ పాస్తా, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – అంజీర్ కొబ్బరి బర్ఫీ & పప్పు చెక్కలు, ఉ.9.30: మమ్మీస్ కిచెన్ – రాగి లడ్డులు, ఉ.9.45: ప్రముఖ గేయ రచయిత రఘు కుంచె తో "చట్‌పట్" – జామకాయ పచ్చడి, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – బ్రౌన్ రైస్ కిరాన్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – రాగి కుడుములు, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - వెన్న ఉండలు & శ్రీ ఖండ్, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - అంజీర్ ఆల్మండ్ కి కట్లీ, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – అటుకుల ప్రసాదం విత్ జబర్దస్త్ ఆర్టిస్ట్ నిహాంత్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ధనియ బర్ఫీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అరికెల పాయసం, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (స్కివర్స్ స్పెషల్) – చికెన్ పెప్పర్ స్కివర్స్ & ఫ్లావర్డ్ యోగర్ట్ అసోర్టెడ్ వెజిటబుల్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఓట్స్ పాయసం, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – ట్రెస్ లిచి, మ.2.15, రా.10.30: చెఫ్స్ స్పెషల్ – మెంతి పులిహోర, మ.2.30: చోటా షెఫ్ – స్వీట్ పోహా, మ.3.15: ఈవారం – మిక్స్ రవ్వ కిచిడి, సా.5.15: స్నాక్స్ – చిట్టి ఆవడలు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ కృష్ణాలయం, ఉడిపి, కర్ణాటక, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ కృష్ణాలయం, ఉడిపి, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 14-08-2017

SVBC — ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం - నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారిసేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 గోపాలుడే గోవిందుడు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 శ్రీమహాలక్ష్మి వైశిష్ట్యం - మైలవరపు శ్రీనివాసరావు, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ ఆలయ వైభవం, 09-30 శ్రీ కృష్ణతత్వం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీకృష్ణ జయంతి - వద్దిపర్తి.

భక్తి TV — ఉదయం: 06-00 శ్రీశివసహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణసోమవార వైభవం (లైవ్), 08-00 పుణ్యక్షేత్రం, 08-30 లక్ష్మీవైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 భజరే నందబాలం, 08-30 హరే రామ.. హరే కృష్ణ, 09-00 శ్రీకృష్ణతత్వం, 09-30 ద్వారక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — ఉదయం: 07-30 ఓంకారం, 08-00 సినిమా: **తడాఖా**, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: **బాబు బంగారం.**

మా — ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: **చూడాలని ఉంది, మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

జెమిని — ఉదయం: 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: **మేజర్ చంద్రకాంత్, మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: శౌర్యం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు. 10-00 సినిమా: పటాస్.

HBO — ఉదయం: 06-00 ఎనీగివెన్ సన్‌డే, 08-22 ఎంపైర్ ఆఫ్ ది సన్, 11-04 10000 బీసీ, 12-59 విస్కీ ట్యాంగో ఫాక్స్‌ట్రాట్, **మధ్యాహ్నం:** 12-14 గెట్ స్మార్ట్, 02-47 కుంగ్ పూ పాండా, **సాయంత్రం:** 04-21 13 అవర్స్, **రాత్రి:** 09-00 మిషన్ ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 11-22 షావొలిన్ సాకర్.

రైతేరాజు

వేరుసెనగలో ఎర్రగొంగళి పురుగు

ప్రస్తుతం జూన్, జులై మాసాల్లో విత్తిన వేరుసెనగను ఎర్రగొంగళి పురుగులు ఆశించాయి. ఇవి ఒక పొలం నుంచి మరో పొలంలోకి ప్రవేశించి ఆ ప్రాంతంలోని వేరుసెనగను నష్టపరుస్తాయి. రైతులు సామూహికంగా కొన్ని నివారణ చర్యలు చేపడితే ఎర్రగొంగళిని పూర్తిగా అరికట్టవచ్చని శాస్త్రవేత్తలు వివరించారు.

రెక్కల పురుగులు: జూన్, జులై నెలల్లో పడే వర్షాలకు భూమిలోని కోశస్థదశ నుంచి బయటకు వస్తాయి. ఈ రెక్కల పురుగులు తెలుపుతో కూడిన లేత గోధుమ రంగులో ఉండి పైరెక్కల అంచున పసుపు చార కల్గి ఉంటాయి. తల్లి రెక్కల పురుగులు ఒక్కొక్కటి దాదాపు వెయ్యికి పైగా పసుపు పచ్చని/తెల్లని గుడ్లను గుంపులు గుంపులుగా వేరుసెనగ ఆకులపై, గడ్డి మొక్కలపైన, కరెంట్ స్తంభాలపైన అలాగే పరిసర ప్రాంతాల్లో ఎక్కడబడితే అక్కడ పెడతాయి.

గొంగళి పురుగు దశ: గొంగళి పురుగు 5 దశలలో పెరిగి పెద్దదవుతుంది. గుడ్ల నుంచి వచ్చిన పిల్ల పురుగులు పొలంలోని వేరుసెనగ, కంది, అలసంద, జొన్న వంటి పంటలను ఆశించి వాటి పచ్చదనాన్ని గోకి తింటాయి. బాగా ఎదిగిన గొంగళి పురుగులు ఆకులను, ఈనెలను పూర్తిగా తినేసి కొమ్మలు, మొదళ్లు మాత్రమే మిగులుస్తాయి. గొంగళి పురుగు చివరి దశలో, భూమి లోపలికి వెళ్లి కోశస్థ దశలోకి ప్రవేశిస్తాయి. ఈ దశలో 6-8 నెలలుండి, తదుపరి సంవత్సరం మే, జూన్ నెలల్లో పడే వర్షాలకు రెక్కల పురుగులుగా బయటకు వస్తాయి. వీటిని సకాలంలో నివారించకపోతే పూర్తి పంటను నాశనం చేసి తీవ్ర నష్టాన్ని కల్గిస్తాయి.

చేపట్టాల్సిన చర్యలు

● వర్షం పడిన మరుసటి రోజు రాత్రి 7-10 గంటల మధ్య రైతులు సామూహిక మంటలు వేయడం ద్వారా లేదా దీపపు ఎరలను అమర్చడం ద్వారా రెక్కల పురుగులను నాశనం చేయవచ్చు. ● గుడ్ల సముదాయాలను అప్పుడే గుడ్ల నుంచి వచ్చిన పిల్ల పురుగులను నాశనం చేయాలి. ● అలసంద లేదా ఆముదం ఎర పంటలను వేయడం వల్ల ఎర్రగొంగళి పురుగులు వేరుసెనగ కంటే వీటికే ఎక్కువ ఆకర్షింపబడతాయి. ● గుడ్ల సముదాయం లేదా పిల్ల పురుగులను గమనించిన వెంటనే వేపనూనె 5 మి.లీ./లీటరు నీటికి లేదా 5 శాతం వేప గింజల కషాయం పిచికారి చేయాలి. ● జిల్లేడు కొమ్మలను పొలంలో అక్కడక్కడా ఉంచడం వల్ల, పొలం చుట్టూ లోతు సాలు తీసి జిల్లేడు కొమ్మలను ఉంచడం ద్వారా పురుగులు ఆకర్షితమవుతాయి. తర్వాత పురుగులను ఏరి నాశనం చేయవచ్చు. ● చిన్న గొంగళి పురుగులను గమనించినప్పుడు పిచికారి చేయడానికి నీటి సదుపాయం లేనట్లయితే, మిథైల్ పారాథియాన్ పొడి మందును ఎకరాకు 10 కిలోల చొప్పున చల్లాలి. ● ఎదిగిన గొంగళి పురుగుల నివారణకు మోనోక్రోటోఫాస్ 320 మి.లీ. 200 లీటర్ల నీటికి కలిపి ఎకరా పొలంలో పిచికారి చేయాలి.



విషపు ఎరలు: పురుగుల మీద ఒత్తుగా ఉన్న వెంట్రుకల వల్ల పురుగుల మందు పిచికారి చేసినప్పటికీ అంతగా ప్రభావం ఉండకపోవచ్చు. ఈ పరిస్థితిలో విషపు ఎరల ద్వారా ఈ పురుగులను నియంత్రించవచ్చు. వరి తవుడు 10 కిలోలు + బెల్లం ఒక కిలో + ఒక లీటరు క్వినాల్‌ఫాస్ తగినంత నీరు కలిపి చిన్న ఉండలుగా చేసి ఎకరా పొలంలో అక్కడక్కడా చల్లి పురుగు ఉధృతిని తగ్గించవచ్చు.

పశువుల్లో మందగుది సమస్య

మందగుది(చిలక్కొట్టుడు) సమస్య వల్ల పశువులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటాయి. ఈ సమస్య ఉంటే వడి వడిగా నడవలేవు. దీంతో పశుపోషకులు వీటిని అయినకాడికి అమ్మేస్తుంటారు. ఈ సమస్య నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకుంటే మంచి ఫలితాలు కనబడతాయని ఆత్రేయపురం పశువైద్యాధికారిణి ఎం.స్వర్ణలత సూచించారు.

మందగుదిని శస్త్రచికిత్స ద్వారా సరిచేయవచ్చు. మందగుది పశువులు పడుకొని లేచి నడిచినప్పుడు ఈ సమస్య బాగా కనబడుతుంది. నడిచేటప్పుడు కాళ్ల గిట్టలు నేలకు రాసుకొని అరిగిపోతాయి. పాడి పశువుల పాలదిగుబడి తగ్గిపోతుంది. ఈ సమస్యను తెలంగాణ ప్రాంతంలో దిల్ల, తిమ్మిరి, రాయలసీమలో చిలక్కొట్టుడు, కోస్తాలో మందగుది అని పిలుస్తుంటారు. నివారణకు పశువైద్యులను సంప్రదించి శస్త్రచికిత్స చేయించాలి.

కొంతమంది రైతులు మందగుది ఉన్న పశువులను హీనంగా చూస్తూ అమ్మి వేస్తుంటారు. ఈ సమస్య ఉన్న పశువును పడుకోబెట్టి ఆపరేషన్ చేసి తొడ కాలు భాగాన్ని శుభ్రపరిచి, కీలు భాగంలో గల లిగమెంట్‌ను గుర్తించి, శస్త్రచికిత్స ద్వారా కట్ చేయాలి. ఈ చికిత్స అయిన తరువాత అవసరం అనుకుంటే కట్టువేస్తారు. అవసరమైన మందులు వాడి నయం చేసుకోవచ్చు. శస్త్రచికిత్సను అనుభవం గల వైద్యునితో చేయించాలి. శస్త్రచికిత్స చేసిన పశువులు మామూలుగా నడవగలుగుతాయి.

– న్యూస్‌టుడే, ఆత్రేయపురం (తూర్పుగోదావరి జిల్లా)




జిమ్నాస్టిక్స్‌లో క్రీడాకారుల విన్యాసాలు

ముగిసిన జిమ్నాస్టిక్స్ పోటీలు

కాకినాడ, న్యూస్‌టుడే: కాకినాడలో మూడురోజుల పాటు జరిగిన రాష్ట్ర స్థాయి జిమ్నాస్టిక్స్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రిథమిక్ విభాగంలో ఆల్‌రౌండ్ ఛాంపియన్‌షిప్ విన్నర్స్‌గా తూర్పు గోదావరి, రన్నర్స్‌గా విశాఖ జిల్లాలు నిలిచాయి. అండర్-10 బాలికల విభాగంలో కృష్ణా ప్రథమ, గుంటూరు ద్వితీయ స్థానం కైవసం చేసుకోగా, బాలుర విభాగంలో విశాఖ ప్రథమ, తూర్పుగోదావరి జిల్లా జట్టు ద్వితీయ స్థానాలు సాధించాయి. అండర్-12 బాలుర విభాగంలో గుంటూరు, కడప, అండర్-14 బాలుర విభాగంలో గుంటూరు, కడప తొలి రెండు స్థానాల్లో నిలిచాయి. విజేతలకు లయన్స్ ఎలైట్ క్లబ్ వ్యవస్థాపకులు మంజులూరి విశ్వేశ్వరరావు, ఓఎన్‌జీసీ ఏడీ అలోక్‌నందన్ బహుమతులు అందజేశారు. క్రీడలకు ఓఎన్‌జీసీ, రిలయన్స్, ప్రగతి, శాప్, లయన్స్ ఎలైట్ క్లబ్ తదితర సంస్థలు ఆర్థిక సహకారం అందించినందుకు సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంఘ సెక్రటరీ రామరాజు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ అధికారుల సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ఎక్స్‌టెన్షన్ అధికారుల సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక ఆదివారం ఏలూరులో ఏపీ ఎన్జీవో హోంలో ఆదివారం జరిగింది. జిల్లా అధ్యక్షురాలిగా వి.మల్లిక, ఉపాధ్యక్షురాలిగా ఎం.ఆశా రోహిణి, కార్యదర్శిగా సీహెచ్‌కే దుర్గాభవాని, సంయుక్త కార్యదర్శిగా ఆర్.యస్.జి లక్ష్మి, కోశాధికారిగా ఎం.రత్నమాంబలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు కార్యవర్గ సభ్యులుగా పీఆర్ రత్నకుమారి, ఎ.నయామీ రాణి, పి.బైల, డీవీ మాణిక్యాంబ, పీబీవీ శర్రైణి, ఎ.లలితలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మల్లిక తెలిపారు. నూతన కార్యవర్గాన్ని ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు ఆర్ఎస్ హరనాథ్, కార్యదర్శి చోడగిరి శ్రీనివాస్ అభినందించారు.



జిల్లా అధ్యక్షురాలిగా ఎన్నికైన మల్లికను అభినందిస్తున్న ఎన్జీవో సంఘం నాయకులు

నాణ్యమైన నగల విక్రయమే లక్ష్యం

సుబ్బారావుపేట (తాడేపల్లిగూడెం నందిబొమ్మకూడలి), న్యూస్‌టుడే: వినియోగదారులకు నాణ్యమైన నగలు విక్రయించడమే లక్ష్యమని శ్రీ న్యూ వెంకటేశ్వర జ్యూయలర్స్ మార్ట్ అధినేత కొత్త బుల్లిస్వామి పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం పట్టణంలో ఆదివారం నూతన వెండి, బంగారు నగల దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కొత్త రాజా, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డీకేడీ పుట్టినరోజు వేడుకలు

జంగారెడ్డిగూడెంఅర్బన్, న్యూస్‌టుడే: మహాత్మజోతిరావు పూలే అవార్డు గ్రహీత ప్రముఖ సంఘ సేవకర్త డీకేడీ పుట్టినరోజు వేడుకలను జంగారెడ్డిగూడెంలో అభిమానులు ఘనంగా చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో పేదలకు అన్నదానం, ఇతర కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక అమ్మనాన్న సేవా సంస్థలో అన్నదానం జరిపి అక్కడ ఉన్న విభిన్నప్రతిభావంతులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రాంతీయ ఆసుపత్రిలో దాదాపు 100 మంది రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్త నాని, గుబ్బలప్రసాద్ ఎంపీటీసీ నల్లూరి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ప్రాంతీయ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న డీకేడీ అభిమానులు

శ్రీవారి క్షేత్రం కిటకిట

గదులు దొరకక భక్తులకు ఇక్కట్లు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: వివాహాది శుభకార్యాలు ఉండటం, వరుస సెలవుల కారణంగా ద్వారకా తిరుమల శ్రీవారి క్షేత్రం భక్తులతో కిటకిటలాడుతోంది. శుక్రవారం, శనివారం రాత్రి వరకు 200లకు పైగా వివాహాలు జరగగా.. వధూవరుల వెంట వచ్చిన కుటుంబ సభ్యులు, బంధువులకు గదులు ఇబ్బందులుపడ్డారు. తలదాచుకోవడానికి కొంత చోటు దొరికినా చాలు హమ్మయ్య అనుకునే పరిస్థితి నెలకొంది. రెండు నెలల కిందటే పెళ్లిళ్ల వారు కాటేజీలు, గదులు, కల్యాణ మండపాలను బుక్ చేసుకున్నారు. అరకొరగా మిగిలిన వాటిని నెలరోజుల కిందటే ఆలయ అధికారులు సర్దుబాటు చేశారు. అలాగే గ్రామంలోని ప్రైవేటు గదులు, కల్యాణ మండపాలు సైతం నెల రోజుల ముందే నిండి పోవడంతో ముందు జాగ్రత్తపడని వారు శ్రీవారి మెట్లపై, ఆలయ పరిసరాల్లో పెళ్లిళ్లు చేసుకున్నారు.

విశ్రాంతి తీసుకోవడానికి చోటు దొరక్క చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వివాహ కార్యక్రమాలు ముగిసిన తర్వాత కొంత మంది పెళ్లిజనం ఆలయ తూర్పువైపున, మెట్లపైన, చెట్ల కింద నేలపై పడుకొని సేదతీరారు. నేలపై పడుకోలేని కొంత మంది కూర్చొని కునుకుపాట్లు పడుతూ ఎప్పుడు తెల్లవారుతుందా అని ఎదురు చూశారు. కాగా, ఆదివారం దాదాపు 30కి పైగా వివాహాలు జరగగా.. వధూవరుల వెంట బంధువులు పెద్దఎత్తున తరలివచ్చారు. స్వామి వారిని దర్శించుకున్నారు.



సమాచార కేంద్రం వద్ద ఉన్న చెట్టుకింద నిద్రపోతున్న భక్తులు



ఆలయ మెట్లపై సేదతీరుతున్న భక్తులు

ఊపందుకున్న వంతెన నిర్మాణ పనులు



పూర్తయిన వంతెన ఫైల్ క్యాప్

ఇదీ పరిస్థితి...

- వంతెన నిర్మాణానికి మంజూరైన నిధులు రూ.11.75 కోట్లు
- వంతెన నిర్మాణంలో రెండు ఫైల్ క్యాప్‌లు నిర్మిస్తారు.
- వంతెన నిర్మాణంలో అయిదు పిల్లర్లు నిర్మిస్తారు.
- డిసెంబరు చివరి నాటికి వంతెన పూర్తి చేసేందుకు పనులు వేగవంతం చేసినట్లు రహదారులు భవనాల శాఖ ఏఈ టి.నిక్కిక్రజ్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

కొప్పర్రు (నరసాపురం గ్రామీణ), న్యూస్‌టుడే: రెండు నియోజకవర్గాలు, మూడు మండలాలు, 40 గ్రామాల ప్రజలు రాకపోకలకు ఉపయోగపడే గొంతేరు డ్రెయిన్‌పై వంతెన నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. నరసాపురం మండలం కొప్పర్రు వీరవాసరం మండలం మత్స్యపురి గ్రామాల సరిహద్దులో గొంతేరు డ్రెయిన్‌పై బ్రిటీషు ప్రభుత్వ హయాంతో నిర్మించిన వంతెన శిథిల స్థితికి చేరుకోవడంతో దాని స్థానే రహదారులు భవనాల శాఖ ఆధ్వర్యంలో నూతన వంతెన నిర్మాణం చేపట్టారు.



పిల్లర్ల మధ్య మట్టిని సర్దుతున్న పొక్లెయిన్

తల్లిదండ్రులు మందలించారని యువకుడి ఆత్మహత్య

తూర్పు, పడమరచోడవరం, తెలికిచర్ల (నల్లజర్ల), న్యూస్‌టుడే: సరిగా పనికి వెళ్లడం లేదని.. ఇలాగైతే ఎలా ప్రయోజకుడివి అవుతావని తల్లిదండ్రులు మందలించడంతో మనస్తాపం చెందిన జంగారెడ్డిగూడెంకి చెందిన షేక్ ఫరీద్ (21) అనే యువకుడు నల్లజర్ల మండలం తెలికిచర్ల సమీపంలో పెట్రోలు పోసుకుని నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అనంతపల్లి ఎస్సై చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. జంగారెడ్డిగూడెంకి చెందిన షేక్ దాజీ, షేక్ షాజీనా దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్దకుమారుడు షేక్ ఫరీద్. కుమారులు ఇద్దరూ తాపీ పని చేస్తూ కుటుంబానికి చేదోడువాదోడుగా ఉంటున్నారు. తండ్రి దాజీ గ్యాస్‌స్టౌవ్‌లు మరమ్మతులు చేస్తుంటారు. ఇటీవల ఫరీద్ సరిగా పనికి వెళ్లకుండా ఖాళీగా తిరుగుతుండటంతో తల్లిదండ్రులు మందలించారు. ఈనేపథ్యంలో ఫరీద్ ఆదివారం ఉదయం ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై చోడవరం, తెలికిచర్ల మధ్యలో ఎర్రకాలువ పక్కనే ఉన్న పామాయిల్ తోటలోకి వెళ్లాడు. వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను ఒంటిపై పోసుకుని నిప్పంటించుకున్నాడు. మంటలకు హాహాకారాలు చేస్తుండటంతో యువకుడు పామాయిల్ తోటలోకి వెళ్లడం చూసిన పక్క పొలాల్లోని వారు వెళ్లి మంటలు అదుపుచేసే యత్నం చేశారు. అప్పటికే పూర్తిగా కాలిపోయాడు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించామన్నారు.



కాలిపోయిన షేక్ ఫరీద్ మృతదేహం

రహదారి ప్రమాదంలో యువకుడి దుర్మరణం

సమిశ్రగూడెం,విజ్జేశ్వరం(నిడదవోలు), న్యూస్‌టుడే: రహదారి ప్రమాదంలో యువకుడొకరు ఆదివారం దుర్మరణం చెందిన సంఘటన ఇది. దీనికి సంబంధించి సమిశ్రగూడెం ఎస్ఐ కె.నరేంద్ర తెలిపిన వివరాలు ... నిడదవోలు మండలం విజ్జేశ్వరానికి చెందిన అరుగుల గణపతి(27) అనే యువకుడు టైల్స్ వేస్తుంటారు. దీనిలో భాగంగా పెరవలిలో చేసిన టైల్స్ పనికి సంబంధించి డబ్బుల నిమిత్తం ఉదయం 11 గంటల సమయంలో ఇంటి నుంచి బయలుదేరి వెళ్లినట్లు తెలిపారు. తిరిగి ద్విచక్ర వాహనంపై వస్తుండగా నిడదవోలు మండలం సమిశ్రగూడెం వద్దకు వచ్చేసరికి డి.ముప్పవరం వైపు నుంచి నిడదవోలు వస్తున్న లారీ వెనుక నుంచి ఢీకొనడంతో గణపతి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. దీనిపై అరుగుల సత్యనారాయణ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

19న యోగా పోటీలు

రైల్వేస్టేషన్‌కూడలి(నిడదవోలు), న్యూస్‌టుడే: జిల్లా యోగా అసోసియేషన్ నిర్వహించే జిల్లాస్థాయి యోగా ఛాంపియన్‌షిప్-2017 పోటీలను ఈ నెల 19న నిడదవోలులో యోగా హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు నిప్పులేటి వెంకటరమణ, కార్యదర్శి శింగంశెట్టి సత్యసాయిరామ్‌లు తెలిపారు. స్థానిక రైల్వే స్టేషన్ రహదారిలోని రామకృష్ణా ఫొటోస్టూడియోలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రోజు ఉదయం 9.30 గంటల నుంచి రంగా సుబ్బారావు, సత్యవతి కాపు కల్యాణ మండపంలో నిర్వహించే పోటీల్లో పాల్గొనాలనే వారు వెంటనే తమ పేర్లను నమోదు చేయించుకోవాలని కోరారు. బాలురు, బాలికల విభాగంలో 8 నుంచి 11 ఏళ్లు, 11 నుంచి 14 ఏళ్లు, 14 నుంచి 17 ఏళ్లు, 17 నుంచి 21 ఏళ్ల వరకు విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు. అలాగే పురుషులు, మహిళల విభాగంలో 21 నుంచి 25 ఏళ్లు, 25 నుంచి 35 ఏళ్లు, 35 ఏళ్లు పైబడిన విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారు నవంబరు 1న చిత్తూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవుతారన్నారు.



ఆధునిక కాలంలో సార్వభౌమ దేశాలన్నింటిలోనూ కేంద్ర బ్యాంక్‌ను ఒక ముఖ్య ద్రవ్య సంస్థగా భావిస్తున్నారు. ఆ దేశాల్లో జరిగే అన్ని బ్యాంకింగ్ కార్యకలాపాలను అది నియంత్రిస్తుంది. దేశ ఆర్థిక విధానాలను అమలు పరచడంలో కేంద్ర బ్యాంకు ప్రముఖ పాత్ర వహిస్తుంది. మన దేశంలో స్వాతంత్ర్యానంతరం ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధిని త్వరితగతిన సాధించడానికి ప్రభుత్వ స్వాధీనంలో ఉండే కేంద్ర బ్యాంక్ అవసరమని భావించి, ఆర్‌బీఐని ఏర్పాటు చేశారు.

ప్రతిభ

అంతిమ రుణదాత ఎవరు...?

భారత రిజర్వ్ బ్యాంక్, ద్రవ్య విధానం

ఆర్థిక వ్యవస్థ ఉత్పాదక రంగంలో అవసరమైన పెట్టుబడులను పొదుపు ద్వారా సమీకరించడంలో బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలకు అవసరమైన పెట్టుబడులను అందించడానికి వాణిజ్య బ్యాంకులు పరపతిని సృష్టిస్తున్నాయి. ఈ ప్రక్రియలో అప్పుడప్పుడు వ్యాపార కార్యకలాపాల్లో వచ్చే ఒడిదొడుకుల ఫలితంగా వ్యాపార చక్రాలు ఏర్పడతాయి. ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్యలు కూడా తలెత్తుతాయి. ధరల స్థాయిల్లోని ఒడిదొడుకులను అదుపులో పెట్టడానికి పరపతి, ద్రవ్య పరిమాణాలను నియంత్రించడం అవసరం. కాగితపు ద్రవ్యం, దాని మార్పిడి రేటును స్థిరీకరించడం కూడా అవసరం. తద్వారా మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థ, ద్రవ్య వ్యవస్థ చివరికి ఆర్థికాభివృద్ధికి దారితీయాలి. దీన్ని సాధించడానికి, బ్యాంకింగ్ వ్యవస్థను నియంత్రించడానికి అధికారం కలిగి ఉన్న అత్యున్నత సంస్థ అవసరం. భారతదేశంలో భారత రిజర్వ్ బ్యాంక్ అనే కేంద్ర బ్యాంకు ఈ కార్యకలాపాలను నిర్వహిస్తుంది.

పుట్టు పూర్వోత్తరాలు

మొట్టమొదటి కేంద్ర బ్యాంక్ 1656 లో స్వీడన్ రిక్స్ బ్యాంకు స్థాపనతో మొదలైనా, కేంద్ర బ్యాంక్ అనే భావన ఈ మధ్యకాలంలో బాగా ప్రసిద్ధి చెందింది. 1694 లో స్థాపించిన 'బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్' ఒక కేంద్ర బ్యాంక్ నిర్వహించాల్సిన అన్ని విధులను నిర్వహించింది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌ను అనుసరించి 19 వ శతాబ్దంలో యూరప్‌లో మరెన్నో కేంద్ర బ్యాంకులు పుట్టుకొచ్చాయి.

1800 లో స్థాపించిన 'బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్స్' దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అన్ని కార్యకలాపాలను నిర్వహించింది. బ్యాంక్ ఆఫ్ నెదర్లాండ్స్‌ను 1814 లో, 'బ్యాంక్ ఆఫ్ రష్యా'ను 1860 లో ఏర్పాటు చేశారు. దేశీయ ద్రవ్య పద్ధతిని క్రమపరచడానికి 1882 లో 'బ్యాంక్ ఆఫ్ జపాన్'ను స్థాపించారు. 'ఇటలీ సెంట్రల్ బ్యాంకు' 1893 లో ఏర్పడగా, స్విస్ జాతీయ బ్యాంకు 1907 లో స్థాపితమైంది. ప్రపంచంలో అతి పెద్ద పెట్టుబడిదారీ దేశమైన అమెరికాలో 'ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్'ను 1913 లో, కెనడాలో 1934 లో స్థాపించారు.

1920 లో బ్రెస్సెల్స్‌లో జరిగిన అంతర్జాతీయ విత్త సమావేశంలో కేంద్ర బ్యాంకు లేని దేశాల్లో వీలైనంత తొందర్లో కేంద్ర బ్యాంకులను స్థాపించాలని తీర్మానించారు. దీనికి అనుగుణంగా చాలా దేశాల్లో కేంద్ర బ్యాంకులను స్థాపించారు.

కేంద్ర బ్యాంకు నిర్వచనం

కేంద్ర బ్యాంకు నిర్వచనం అది నిర్వహించే విధులను అనుసరించి ఉంటుంది. కేంద్ర బ్యాంకు విధులు వివిధ దేశాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. ఒకే దేశంలో వివిధ కాలాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. అందువల్ల కేంద్ర బ్యాంకుకు అందరికీ ఆమోదయోగ్యమైన నిర్వచనాన్ని ఇవ్వడం కష్టం.

- కేంద్ర బ్యాంకు ప్రధానమైన విధి స్థిరత్వాన్ని కాపాడటం. అంటే ద్రవ్య ప్రవాహాన్ని నియంత్రించడం. - కిచ్, ఎల్‌కిన్
- ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్య పరిమాణాల పెరుగుదల, తరుగుదలను అజమాయిషీ చేయడం కేంద్ర బ్యాంకు ముఖ్య విధి - కెంట్
- కేంద్ర బ్యాంకు అనేది వాణిజ్య బ్యాంకులకు అంతిమంగా రుణాలిచ్చి ఆదుకునే వ్యవస్థ - హాత్రే
- ద్రవ్య విధానాన్ని అమలు పరచడం కేంద్ర బ్యాంకు ముఖ్యవిధి - సేయర్స్
- కేంద్ర బ్యాంకు ద్రవ్య, బ్యాంకింగ్ నిర్మాణంలో శిఖరం ఆక్రమిస్తున్న బ్యాంకు. ఇది కరెన్సీ నోట్లను జారీ చేయడంలో గుత్తాధిపత్యాన్ని కలిగి ఉండటంతోపాటు అంతిమ రుణదాతగా వ్యవహరిస్తుంది - డికాక్

భారత రిజర్వ్ బ్యాంక్

☆ భారతదేశ కేంద్ర బ్యాంక్ రిజర్వ్ బ్యాంక్. దీన్ని RBI చట్టం 1934 కు అనుగుణంగా 1935 ఏప్రిల్ 1 న రూ. 5 కోట్ల మూలధనంతో వాటాదార్ల బ్యాంకుగా (Share holders bank) స్థాపించారు.

జనరల్ స్టడీస్

ఇండియన్ ఎకానమీ

☆ 1949 జనవరి 1 న రిజర్వ్ బ్యాంక్‌ను జాతీయం చేశారు. ప్రారంభంలో రిజర్వ్ బ్యాంక్ కేంద్ర కార్యాలయం కలకత్తాలో ఉండేది. 1937 లో దీన్ని శాశ్వతంగా ముంబయికి మార్చారు. సమర్థవంతంగా విధులను నిర్వహించడానికి వీలుగా కోల్‌కతా, దిల్లీ, బెంగళూరు, నాగ్‌పుర్, చెన్నై, హైదరాబాద్, పట్నా నగరాల్లో శాఖలను ఏర్పాటు చేశారు. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. నలుగురికి మించకుండా ఉపగవర్నర్లు ఉంటారు. ఆర్‌బీఐ ప్రస్తుత గవర్నర్ ఉర్జిత్ పటేల్.

ఆర్‌బీఐ లక్ష్యాలు

ఎ) కరెన్సీని క్రమబద్ధం చేయడం

బి) ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య స్థిరత్వాన్ని, సుస్థిరతను సాధించడం

సి) పటిష్ఠమైన ద్రవ్య విధానాన్ని అమలుపరుస్తూ, పరపతిని నియంత్రించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం.

డి) దేశంలో వాణిజ్య బ్యాంకులకు స్నేహితుడిగా, తత్వవేత్తగా, మార్గదర్శకుడిగా వ్యవహరించడం.

ఇ) దేశవ్యాప్తంగా ఒకే రీతిలో పరపతి విధానాన్ని అమలు చేయడం.

ఎఫ్) దేశ ఆర్థిక, కోశ విధానాల్లో ప్రభుత్వానికి సలహాదారుగా వ్యవహరించడం.

ఆర్‌బీఐ విధులు

ఆదర్శమైన ఒక కేంద్ర బ్యాంక్ నిర్వహించే అన్ని ప్రాచీన, ఆధునిక విధులను భారత రిజర్వ్ బ్యాంక్ నిర్వహిస్తుంది. భారత రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 ప్రకారం ఆర్‌బీఐ ఈ కింది విధులను నిర్వహిస్తుంది.

1. ద్రవ్యాన్ని ముద్రించి, చలామణి చేసే గుత్తాధిపత్యం:

భారత రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 సెక్షన్ 22 ప్రకారం కరెన్సీ నోట్లను ముద్రించే గుత్తాధిపత్య అధికారం భారత రిజర్వ్ బ్యాంకుకు ఉంటుంది. రెండు రూపాయల కరెన్సీ నుంచి రూ. 2 వేల నోట్ల వరకు ఆర్‌బీఐ ముద్రించి, పంపిణీ చేస్తుంది.

☆ ఒక రూపాయి నోటు, ఒక రూపాయి నాణేలను భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ జారీ చేసినా, వాటి పంపిణీ బాధ్యత మాత్రం ఆర్‌బీఐదే.

☆ 1956 కు ముందు ఆర్‌బీఐ కరెన్సీ నోట్ల జారీకి అనుపాత నిల్వల పద్ధతిని పాటించింది. 1956 లో అనుపాత నిల్వల పద్ధతిని రద్దు చేసి, 'కనిష్ఠ నిల్వల పద్ధతి' (Minimum Reserve System) ప్రవేశపెట్టింది.

☆ కరెన్సీ జారీకీ రూ. 400 కోట్లు కనీస నిల్వలుగా నిర్ణయించారు. ఇందులో రూ. 200 కోట్ల మేర బంగారం, రూ. 200 కోట్ల విదేశీ మారక ద్రవ్యం ఉండాలి. 1957 లో కరెన్సీ నిల్వల పరిమాణాన్ని రూ. 400 కోట్ల నుంచి రూ. 200 కోట్లకు తగ్గించారు. ఇందులో రూ. 115 కోట్ల మేరకు బంగారం నిల్వలు, రూ. 85 కోట్ల మేరకు విదేశీ మారక ద్రవ్యం ఉండాలి.

2. ప్రభుత్వ బ్యాంకు:

ఆర్‌బీఐ నిర్వహించే రెండో ముఖ్య విధి- ప్రభుత్వ బ్యాంకుగా వ్యవహరించడం. కేంద్ర ప్రభుత్వానికి, జమ్మూకశ్మీర్ రాష్ట్రాన్ని మినహాయించి మిగిలిన అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రభుత్వ బ్యాంకుగా, ప్రభుత్వ ఏజెంటుగా ఇది వ్యవహరిస్తుంది. ఆర్థిక, ద్రవ్య విధానాల విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాదారుగా ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరఫున రుణాలను స్వీకరిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 90 రోజుల కాలపరిమితితో స్వల్పకాలిక రుణాలను మంజూరు చేస్తుంది. వీటిని 'వేస్ అండ్ మీన్స్' అడ్వాన్స్ అంటారు. కొన్ని అత్యవసర పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఓవర్ డ్రాఫ్టు సౌకర్యాన్ని కూడా కల్పిస్తుంది.

3. బ్యాంకులకు బ్యాంకు:

వాణిజ్య బ్యాంకులకు నాయకత్వం వహించి, వాటి కార్యకలాపాలను నియంత్రిస్తుంది. వాణిజ్య బ్యాంకులు తమ లావాదేవీలను ఎప్పటికప్పుడు ఆర్‌బీఐకి పంపాల్సి ఉంటుంది. ఒక కొత్త బ్యాంకు ఆవిర్భవించాలన్నా, ఒక కొత్త శాఖను ఏర్పాటు చేయాలన్నా వాణిజ్య బ్యాంకులు ఆర్‌బీఐ నుంచి లైసెన్సు పొందాల్సి ఉంటుంది.

4. అంతిమ రుణదాత:

అర్హత కలిగిన బిల్లులను రీ-డిస్కౌంట్ చేయటం ద్వారా గానీ, అర్హమైన సెక్యూరిటీల మీద రుణాలు, అడ్వాన్సుల రూపంలో వాణిజ్య బ్యాంకులు రిజర్వ్ బ్యాంక్ నుంచి ఆర్థిక సహాయం పొందవచ్చు. బ్యాంకింగ్ వ్యవస్థలో సంక్షోభం ఏర్పడే పరిస్థితుల్లో వాణిజ్య బ్యాంకులను ఆదుకోవటానికి ఆర్‌బీఐ అందుబాటులో ఉంటుంది. అందుకే ఆర్‌బీఐని అంతిమ రుణదాత అంటారు.

5. పరపతి నియంత్రణ ద్వారా ఆర్థిక స్థిరత్వం:

వాణిజ్య బ్యాంకులు సృష్టించే పరపతి పరిమాణం ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణ, ప్రతిద్రవ్యోల్బణానికి దారితీసి ఒడిదొడుకులు ఏర్పడవచ్చు. పరిమాణాత్మక, గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలను ఉపయోగించడం ద్వారా ఆర్‌బీఐ పరపతి నియంత్రణ చేస్తుంది.

6. అంతర్జాతీయ ద్రవ్యనిధుల పరిరక్షణ:

విదేశీ ద్రవ్య వ్యవహారాలన్నీ ఆర్‌బీఐ ద్వారానే నడుస్తాయి. అంతర్జాతీయ చెల్లింపుల శేషంలో ఏర్పడే లోటును పూరించడానికి విదేశీ మారకంగా ఉపయోగించే బంగారు నిల్వలను, విదేశీమారక ద్రవ్య నిల్వలను పరిరక్షించడం ఆర్‌బీఐ విధుల్లో ఒకటి.

7. క్లియరింగ్ హౌస్‌ల నిర్వహణ:

బ్యాంకుల నిత్యావసరాల్లో పనులను సులభతరం చేసే నిమిత్తం కొన్ని ముఖ్య కేంద్రాల్లో ఆర్‌బీఐ క్లియరింగ్ హౌస్‌లను నిర్వహిస్తోంది. క్లియరింగ్ హౌస్‌ల ద్వారా జరిగిన వ్యవహారాల వల్ల ఏయే వాణిజ్య బ్యాంకులు ఎక్కువ రుణాలు ఇస్తున్నాయో ఆర్‌బీఐకి తెలుస్తుంది.

8. పర్యవేక్షక విధులు:

భారతదేశ బ్యాంకింగ్ వ్యవస్థలో రిజర్వ్ బ్యాంకు శిఖరాగ్ర సంస్థ. బ్యాంకింగ్ సంస్థలపై నియంత్రణ, పర్యవేక్షణ ద్వారా డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడుతుంది. ఆర్థిక వ్యవస్థలో మోసపూరిత కార్యకలాపాల నియంత్రణకు అవసరమైన విధివిధానాలను అమలుపరచడం ద్వారా బ్యాంకు నిధులు సమర్థవంతంగా ఆర్థికాభివృద్ధికి ఉపయోగపడేలా చూస్తుంది.

9. అభివృద్ధిపరమైన విధులు:

భారతీయ రిజర్వ్ బ్యాంక్ అనేక అభివృద్ధిపరమైన, ప్రగతి పూర్వకమైన విధులను నిర్వహిస్తుంది. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి, అవస్థాపన సౌకర్యాల కల్పనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అవసరమైన చర్యలను ఆర్‌బీఐ చేపడుతుంది.

☆ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి కోసం 1963 లో వ్యవసాయ పునఃవిత్త కార్పొరేషన్‌ను, 1982 లో నాబార్డ్‌ను స్థాపించారు.

☆ పారిశ్రామికాభివృద్ధి సాధించడానికి 1948 లో భారత పారిశ్రామిక విత్త కార్పొరేషన్‌ను, 1953 లో రాష్ట్ర విత్త కార్పొరేషన్‌లు, 1964 లో భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు (ఐడీబీఐ), భారతదేశ యూనిట్ ట్రస్ట్ (యూటీఐ)ను ఆర్‌బీఐ స్థాపించింది.



రచయిత

-సి.హెచ్.వెంకట్ రెడ్డి

అసిస్టెంట్ ప్రొఫెసర్

ఆర్‌బీఐ ద్రవ్యవిధానం

ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య పరిమాణం ముఖ్యంగా పరపతి రూపంలో బ్యాంకులు సృష్టించే ద్రవ్యం ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది. కానీ, అదే సమయంలో ద్రవ్యోల్బణం, స్పెక్యులేటివ్ కార్యకలాపాలకు, ఆదాయ అసమానతలు పెరగడానికి, వ్యాపార చక్రాలు ఏర్పడటానికి ద్రవ్య పరిమాణం కారణం అవుతుంది. కాబట్టి ఈ సమస్యలను అధిగమించి, నిర్దిష్ట లక్ష్యాలను సాధించడానికి భారత రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధానాన్ని అమలు చేస్తుంది.

ద్రవ్య విధానం ముఖ్య లక్ష్యాలు:

ఎ) ధరల స్థాయి నియంత్రణ, వ్యాపార చక్రాల నియంత్రణ

బి) సంపూర్ణ ఉద్యోగిత సాధించడం

సి) త్వరిత ఆర్థికాభివృద్ధికి తోడ్పడటం

డి) ఆదాయ అసమానతలు తగ్గించడం

ఇ) విదేశీ మారకపు రేట్ల స్థిరత్వానికి కృషి చేయడం

ఎఫ్) చెల్లింపుల శేషంలో సమతౌల్యం సాధించడం

జి) ప్రాంతీయ సమానాభివృద్ధికి కృషి చేయడం

ద్రవ్య విధాన/ పరపతి నియంత్రణ సాధనాలు

రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య పరిమాణం, ఉపయోగాలను నియంత్రించడానికి చేపట్టే విధానాన్నే 'ద్రవ్యవిధానం' అంటారు. ద్రవ్య విధాన సాధనాలు లేదా పరపతి నియంత్రణ సాధనాలు రెండు రకాలు: అవి.

1. పరిమాణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు
2. గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు

☆ పరిమాణాత్మక పరపతి నియంత్రణలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ దేశంలో పరపతి పరిమాణాన్ని, ద్రవ్య సరఫరాను నియంత్రిస్తుంది.

☆ గుణాత్మక పరపతి విధానం అంటే పరపతి, ద్రవ్య సరఫరా ఉపయోగాన్ని నియంత్రించడం. దీనికోసం మార్జిన్లను మార్చడం, విచక్షణాత్మక వడ్డీరేటు, వినియోగదారుల పరపతి నియంత్రణ, పరపతి రేషనింగ్, నైతికోద్బోధ, ప్రత్యక్ష చర్యలు లాంటి విధానాలను ఆర్‌బీఐ పాటిస్తుంది.

ఉద్యోగాలు

గెస్ట్ ఫ్యాకల్టీ

హైదరాబాద్‌లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: గెస్ట్ ఫ్యాకల్టీ/ పార్ట్ టైమ్ లెక్చరర్
- సబ్జెక్టులు: తెలుగు, ఇంగ్లిష్, హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, బోటనీ, జువాలజీ, మైక్రోబయాలజీ, బయో టెక్నాలజీ, కామర్స్
- అర్హత: సంబంధిత సబ్జెక్టులో కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. నెట్/ సెట్, ఎంఫిల్/ పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
- ఎంపిక: అకడెమిక్ మెరిట్, డెమో/ ఇంటర్వ్యూ ఆధారంగా.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో. చివరి తేది: 18 **ఆగస్టు**

వెబ్‌సైట్: **www.tgtwgurukulam.telangana.gov.in**

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 Maximum Marks: 80 Time: 45 Mts.

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

Reasoning Ability

Directions (1-5): In each of the following questions, relationship between different elements is shown in the statements. The statements are followed by two Conclusions numbered I and II. Study the Conclusions based on the given statements and mark the appropriate answer: Give answer

1) If both the Conclusion I and Conclusion II are true
2) If either Conclusion I or Conclusion II is true
3) If neither Conclusion I nor Conclusion II is true
4) If only Conclusion I is true
5) If only Conclusion II is true

1. Statements: $A \le R \le N = G \ge T > S$

Conclusions: I. $A < S$ II. $A = S$

(2 - 3):

Statements: $C > R \le E = T$; $R < Y$; $U \ge E$

2. Conclusions: I. $C > Y$ II. $U \ge Y$

3. Conclusions: I. $U \ge R$ II. $T \le U$

(4-5):

Statements: $P \ge R = B \le S$; $C \le B > Z$

4. Conclusions: I. $Z = P$ II. $S \le Z$

5. Conclusions: I. $C < S$ II. $C = S$

Directions (6 - 7): These questions are based on the position of English alphabets.

6. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to the group?

1) LOJ 2) FID 3) RUP
4) ILN 5) CFA

7. Which of the following will be the next letter in the following letter series?

B C E H L ?

1) Q 2) P 3) O
4) Cannot be determined 5) None of these

Directions (8 - 10): Study the following information to answer the given questions:

A building has seven floors numbered one to seven, in such a way that the ground floor is numbered one, the floor above it, number two and so on such that the topmost floor is numbered seven. One out of seven people viz. A, B, C, D, E, F and G lives on each floor. A lives on fourth floor. E lives on the floor immediately below F's floor. F does not live on the second or the seventh floor. C does not live on an odd numbered floor. B does not live on a floor immediately above or below C's floor. D does not live on the top-most floor. G does not live on any floor below E's floor.

8. Who lives on the topmost floor?

1) B 2) C 3) E 4) G
5) Cannot be determined

9. Who lives immediately above D's floor?


1) A 2) B 3) C 4) F 5) G

10. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to that group?

1) F 2) D 3) B 4) G 5) C

Directions (11 - 15): Study the following information to answer the given questions:

In a Group of 5, each person has an exclusive and different preference (has/ likes) for a pen, a watch and a car. Pen preferences are



Parker, Lamy, Pointer, Lexi and Cello. Car preferences are WagonR, Swift, Santro, Mica and City. Watch preferences are Timex, Titan, Fastrack, Samay and Citizen. Suman has Mica and Parker but does not prefer among watches -Titan or Fastrack. The one who has Swift, likes Fastrack. Mrudula has preference for City, Cello and Citizen. Amit has preference for Lamy and Timex. Veena prefers WagonR and Lexi. Harsh's preference for a watch is not Titan.

11. Which watch is Suman's preference?

1) Titan 2) Fastrack 3) Samay
4) Cannot be determined 5) None of these

12. Which pen is Harsh's preference?

1) Lamy 2) Pointer 3) Lexi
4) Cannot be determined 5) None of these

13. Which watch is Harsh's preference?

1) Samay 2) Fastrack 3) Timex
4) Cannot be determined 5) None of these

14. Who's preference is Swift?

1) Harsh 2) Amit 3) Veena
4) Cannot be determined 5) None of these

15. Which watch is Veena's preference?

1) Samay 2) Fastrack 3) Titan
4) Cannot be determined 5) None of these

Directions (16 - 18): In each question below is given a statement followed by two assumptions numbered I and II. An assumption is something supposed or taken for granted. You have to consider the statement and the following assumptions and decide which of the assumptions is implicit in the statement. Give answer

1) If only assumption I is implicit.
2) If only assumption II is implicit.
3) If either assumption I or II is implicit.
4) If neither assumption I nor II is implicit.
5) If both assumptions I and II are implicit.

16. Statement: Please send an official letter rather than semiofficial on this subject this time.

Assumptions:

I. The format and emphasis of different types of letters is different.

II. We can send different types of letters on the same subject.

17. Statement: Please check the availability of 2 tickets from Delhi to Lucknow.

Assumptions:

I. Person checking knows the desired mode of travel.

II. Person checking knows the details of the person travelling.

18. Statement: If you want to increase your writing speed, use 0.7 pen.

Assumptions:

I. There are different types of pens available.

II. The person being told understands what is 0.7 pen.

Directions (19 - 20): Each of the questions below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question.
2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.
3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.
4) If the data in both the statements I and II together are not sufficient to answer the question.
5) If the data in both the statements I and II together are necessary to answer the question.

19. On which day was Yasir born? (His date of birth is February 29)

I. He was born between year 2005 and 2011.

II. He will complete 4 years on February 29, 2012.

20. Out of 64 students, 38 play both chess and cricket. How many students play only chess?

I. Out of 64 students, 22 students don't play any game. 4 students play only cricket.

II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (21 - 25): Study the following information carefully and answer the questions given below:

Nine persons – P, Q, R, S, T, U, V, W and X - are seated in a straight line facing north but not necessarily in the same order. T sits fourth to the left of W. Neither T nor W sits at the extreme ends of the line. Only one person sits between X and R. Neither X nor R is an immediate neighbour of W. P sits second to the right of X. Only two persons sit between P and S. Q is not an immediate neighbour of S or P. V is not an immediate neighbour of X.

21. What is the position of V with respect to Q?

1) Fifth to the right
2) Immediate neighbour
3) Second to the right
4) Third to the right
5) Other than those given as options

22. Which of the following represents persons seated at two extreme ends of the line?

1) S, R 2) Q, S 3) R, P
4) X, Q 5) V, X

23. How many persons are seated between R and P?

1) One 2) Two 3) Three
4) Four 5) None

24. If T is related to V and Q is related to P in a certain way, to which of the following would X be related to following the same pattern?

1) Q 2) T 3) R 4) S 5) W

25. Who amongst the following sits exactly in the middle of the persons who sits seventh from the left and the person who sits sixth from the right?

1) P 2) Q 3) T 4) S 5) V

Directions (26 - 30): Study the following information carefully and answer the questions given below :

Seven persons namely, M, N, O, P, Q, R and S attended seminars in seven different cities viz, London, Paris, Bangkok, New York, Madrid, Tokyo and Seoul on seven different days of the same week starting from Monday to Sunday, but not necessarily in the same order. S attended Seminar on Wednesday. Only one person attended Seminar between S and the person who attended Seminar in Seoul. Only three persons attended Seminars between R and the person who attended Seminar in Seoul. Only one person attended Seminar between Q and the person who attended Seminar in Seoul. O attended Seminar immediately before P. Only two persons attended Seminars between P and the person who attended Seminar in Bangkok. M did not attend Seminar on Saturday. M attended Seminar immediately before the person who attended Seminar in Tokyo. N attended Seminar immediately before the person who attended Seminar in London. O did not attend Seminar in New York. N attended Seminar in Madrid but not on Monday.

26. Four of the following five are alike in a certain way as per the given arrangement and hence form a group. Which is the one that does not belong to that group?

1) O – Wednesday 2) N – Friday
3) M - Thursday 4) Q – Saturday
5) S - Tuesday

27. Which of the following represents the day on which N attended a Seminar?

1) Saturday 2) Sunday 3) Thursday
4) Tuesday
5) Other than those given as options

28. Who amongst the following attended Seminar in Seoul?

1) M 2) O 3) Either M or P 4) P
5) Cannot be determined

29. Which of the following combinations of Day-Person-City is definitely true?

1) Monday – Q – Bangkok
2) Friday – M – London
3) Saturday – R – Tokyo
4) Tuesday – N – Madrid
5) Thursday – O – Paris

30. Which of the following statements is true as per the given arrangement?

1) The one who attended Seminar in New York attended on Tuesday.
2) N attended Seminar on Saturday immediately after P.
3) M attended Seminar exactly between S and O
4) P attended Seminar on Tuesday in Paris
5) None of the given statements is true

Key

1-3	7-1	13-2	19-3	25-1
2-3	8-4	14-1	20-1	26-3
3-1	9-3	15-3	21-5	27-1
4-3	10-5	16-5	22-2	28-4
5-2	11-3	17-1	23-3	29-5
6-4	12-2	18-5	24-4	30-2.

(మిగతా ప్రశ్నలు రేపటి పేజీల్లో)

Mail your feedback to..
pratibhadesk@eenadu.net

కొత్తదనానికి సన్నద్ధం..!

ఏపీ నిట్‌లో 2017-18 విద్యా సంవత్సరంలో కొత్తగా చేరబోయే విద్యార్థుల వసతి, బోధనకు ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ప్రవేశాలు పొందిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఈనెల 16న పెదతాడేపల్లిలోని నిట్ తాత్కాలిక ప్రాంగణంలో వృత్యంతర అవగాహన కార్యక్రమాన్ని(ఓరియంటేషన్ ప్రోగ్రామ్) నిర్వహించనున్నారు. 17 నుంచి తరగతులను ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు. విద్యార్థులు ఒకరోజు ముందుగానే ప్రాంగణానికి చేరుకోవాల్సి ఉంది.

నిట్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు 16న వృత్యంతర అవగాహన

17 నుంచి తరగతులు ప్రారంభం

ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

తాడేపల్లిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే

ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఉదయం 7.45 గంటల నుంచి 11 గంటల వరకూ థియరీ, సాయంత్రం 5 గంటల నుంచి ప్రాక్టికల్స్ ఉంటాయి. రెండో సంవత్సరం విద్యార్థులకు ఉదయం 7 నుంచి 9 గంటల వరకూ ప్రాక్టికల్స్, 9 నుంచి 12 గంటల వరకూ థియరీ, మూడో సంవత్సరం విద్యార్థులకు ఉదయం 11 గంటల నుంచి 3 గంటల వరకూ థియరీ, సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకూ ప్రాక్టికల్స్ ఉంటాయి. ప్రయోగశాలలను ఏర్పాటు చేసుకునేందుకు తాత్కాలిక ప్రాంగణంలో సరైన స్థలం లేకపోవడంతో విద్యార్థులు వాసవి కళాశాలకు చెందిన ప్రయోగశాలలనే ఉపయోగించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. కెమికల్స్, బయెటెక్నాలజీ, మెటలర్జికల్ విభాగాలకు సంబంధించిన విద్యార్థులు మాత్రం ఓ ప్రయోగం నిమిత్తం వరంగల్ నిట్‌కు వెళ్లాల్సి ఉంటుంది.

రాజపత్రం విడుదల

దేశంలోని 31వ నిట్‌గా ఏపీ నిట్‌ను గుర్తిస్తూ రాష్ట్రపతి ఆమోదం పొందిన గెజిట్ ఆఫ్ ఇండియా (రాజపత్రం)ను కేంద్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసింది. దీనివల్ల ఫైనాన్స్, బిల్డింగ్ బోర్డులతోపాటు బోర్డు ఆఫ్ గవర్నెన్స్ (పాలక మండలి)ని ఏర్పాటుచేసుకునే వెసులుబాటు కలిగింది. దీంతోపాటు ఏపీ నిట్ శాశ్వత డైరెక్టర్ పోస్టును కూడా భర్తీ చేసుకోవచ్చు. ఇప్పటివరకూ అధికారులతో కూడిన పాలకమండలి మాత్రమే కొనసాగుతోంది. రాజపత్రం విడుదలతో పూర్తిస్థాయి పాలకమండలిని ఏర్పాటుచేసుకోవచ్చని అధికారులు చెబుతుండటం విశేషం.



ఏపీ నిట్‌కు కేటాయించిన భవనం

రెగ్యులర్ పోస్టుల భర్తీకి సన్నాహాలు

రాజపత్రం విడుదలతో రెగ్యులర్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి మార్గం సుగమమైంది. ఫలితంగా ఏపీ నిట్‌కు కేంద్రం కేటాయించిన 67 టీచింగ్, 73 నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి సంబంధించి ఈనెలాఖరులోగా నోటిఫికేషన్‌ను విడుదల చేసి, ఆయా పోస్టులను త్వరితగతిన భర్తీ చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం రెండేళ్లకుగాను మొత్తం 800 మంది విద్యార్థులు నిట్‌లో విద్యనభ్యసిస్తుండగా వీరికి అదనంగా మరో 438 మంది రెండు రోజుల్లో రానున్నారు. వీరందరికీ పాఠ్యాంశాలను బోధించనున్నారు. వీరుకాకుండా ఒప్పంద పద్ధతిపై మొత్తం 70 మంది అడ్‌హక్ ఫ్యాకల్టీని ఎంపిక చేశారు. ఏపీ నిట్‌కు కేటాయించిన 172 ఎకరాల విమానాశ్రయ భూముల్లో శాశ్వత భవనాల నిమిత్తం మొదటి విడతగా రూ.220 కోట్లను విడుదల చేసే అవకాశాలున్నాయి. ఈ నిధులు కూడా త్వరలోనే విడుదలయ్యే అవకాశాలున్నాయని అధికారులు ధీమా వ్యక్తంచేస్తుండటం విశేషం.

చురుగ్గా వసతి ఏర్పాట్లు

కొత్తగా చేరిన బాలుర వసతి సౌకర్యార్థం జీఎంఆర్ డీఎడ్ కళాశాలలోను, వాసవీ ఇంజినీరింగ్ కళాశాలలోని ఫార్మాసిస్ట్ పైఅంతస్తును ఎంపిక చేశారు. ఆయా వసతిగృహాల్లో విద్యుత్తు సౌకర్యాన్ని కల్పించడంతోపాటు మంచాలు, పంకాలు వంటివి ఏర్పాటు చేస్తున్నారు. ఆయా పనుల్ని నిట్ రెసిడెంట్ కో ఆర్డినేటర్ ఎస్.శ్రీనివాసరావు, సీనియర్ ఆచార్యులు నాగేశ్వరరావు పర్యవేక్షిస్తున్నారు. నిట్‌లో ప్రవేశాలు పొందిన 438 మందిలో 334 మంది బాలురే కావటంతో వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రెండు చోట్ల వసతి సౌకర్యాన్ని కల్పించారు. మిగిలిన 104 మంది బాలికలకు మాత్రం వాసవి కళాశాలలో కేటాయించిన వసతిగృహాల్లోనే సదుపాయాన్ని కల్పించారు. తరగతుల వరకూ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులుండవు.


ఓరియంటేషన్ ప్రోగ్రాం నిమిత్తం ఏర్పాటు చేస్తున్న వేదిక


రాట వద్ద పూజల్లో దర్శకుడు వీవీ వినాయక్, కమిటీ సభ్యులు

ఆధ్యాత్మిక భావనతో ఉత్సవాలు నిర్వహించాలి

గణేష్‌చౌక్‌కూడలి,తిమ్మరాజుపాలెం (నిడదవోలు), న్యూస్‌టుడే: వినాయకచవితి వేడుకలు ఆధ్యాత్మిక భావనతో నిర్వహించాలని ప్రముఖ దర్శకుడు వీవీ వినాయక్ అన్నారు. నిడదవోలు పట్టణంలో ఏటా ఘనంగా నిర్వహించే గణేష్‌చౌక్‌కూడలిలోని శ్రీపూజ గణపతి, కుమారస్వామి ఆలయం వద్ద వినాయకచవితి వేడుకల్లో భాగంగా రాటా మూహూర్త కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. నిడదవోలు సీఐ బాలకృష్ణ మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం లేకుండా వినాయకచవితి ఉత్సవాలను కమిటీల వారు నిర్వహించాలన్నారు. అందుకు పోలీసులకు పూర్తిగా సహకరించాలని కోరారు. నిర్వాహకులు కారింకి సాయిబాబు, మున్సిపల్ కమిషనర్ జి.కృష్ణమోహన్, పట్టణ తెదేపా అధ్యక్షుడు గూడపాటి వెంకట్రావు, సత్తి వేణుమాధవరెడ్డి, రంగా రమేష్, కుమారస్వామి, విగ్రహదాత ఉప్పులూరి వీరభద్రరావు, నులకా బాబూరావు, ఆనందం వెంకటేశ్వరరావు, కేఎస్ఎస్ రాము, కారింకి నాగేశ్వరరావు, నందిగం సుబ్బారాయుడు, భాస్కర్ల రాజారామ్మోహన్ రాయ్, ముప్పిడి విద్యాసాగర్, గంగుల గోపి తదితరులు ఉన్నారు.

తలసేమియా బాధితులను ఆదుకుంటాం

ఏలూరు ప్రభుత్వాసుపత్రి, న్యూస్‌టుడే: తలసేమియా బాధితులను ఆదుకుంటామని.. వారికి సకాలంలో రక్తాన్ని అందించాలనే లక్ష్యంతో రూ. 50 లక్షల వ్యయంతో ఏలూరు ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్సీ, రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ రాము సూర్యారావు చెప్పారు. దీని కోసం నూతనంగా నిర్మిస్తున్న భవనాన్ని ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తం కావాలంటే హైదరాబాదు వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో 13 జిల్లాలకు చెందిన తలసేమియా బాధితులకు అవసరమైన రక్తాన్ని, వైద్యసేవలను అందించేందుకు ఏలూరులో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. నవంబరు 16 నాటికి భవన నిర్మాణం పూర్తి చేస్తే తలసేమియా బాధితులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రోగులు ఇక్కడ సేవలు పొందవచ్చన్నారు. ఇక్కడకు వచ్చేవారికి అవసరమైన భోజన, వసతి సౌకర్యాలు కల్పించేందుకు జిల్లా కలెక్టర్ భాస్కర్ నిధులు విడుదల చేశారని చెప్పారు. పనుల్లో జాప్యం జరిగితే సహించబోమని.. యుద్ధ ప్రాతిపదికపై పనులు పూర్తి చేయాలని గుత్తేదారును ఆదేశించారు.



అంకెలతో ఆటలొద్దు..

- వాహనాల సంఖ్యా ఫలకాలపై అధికారుల దృష్టి
- నిబంధనలకు విరుద్ధంగా ఉంటే కేసులు
- మొదలైన కసరత్తు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాలను నిరోధించడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాహన, రవాణా చట్టాలను కఠినతరం చేశాయి. వాహనానికి సంబంధించి ఏ నిబంధన పాటించకపోయినా పోలీసు, రవాణా శాఖల అధికారులు కేసులు నమోదు చేస్తున్నారు. దీనిలో భాగంగా వాహనాల సంఖ్యా ఫలకాల (నంబరు ప్లేట్లు)పై కూడా దృష్టి సారించారు. గత కొద్ది రోజులుగా నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాహనాలను గుర్తించి వాటి యజమానులకు అవగాహన కల్పిండంతో పాటు అక్కడికక్కడే సంఖ్యా ఫలకాలను సరిచేయిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి వాటిపై కేసులు నమోదు చేసి రూ. 500 నుంచి వెయ్యి వరకు జరిమానా విధిస్తామని చెబుతున్నారు.

మోటారు వాహనాల చట్టం- 1980 సెక్షన్-80(ఎ) ప్రకారం సంఖ్యాఫలకాలు సక్రమంగా లేని వాహనాలను నడిపితే చోదకులపై చర్యలు తీసుకోవచ్చు. కానీ క్షేత్రస్థాయిలో ఈ నిబంధనలు సక్రమంగా అమలు కావడం లేదు. కొందరు సంఖ్యా ఫలకాలపై పేర్లు రాయించడంతో పాటు వివిధ అలంకరణలు చేయిస్తున్నారు. సంఖ్యల్లో స్పష్టత లేకుండా డిజైన్ల రూపంలో వేయిస్తున్నారు. ఇలాంటి వాహనాలు నిత్యం రోడ్లపై దర్శనమిస్తున్నాయి. దీనివల్ల ప్రమాదాలు, నిబంధనలు ఉల్లంఘించిన సందర్భాల్లో వాహనాలను గుర్తించడం కష్టంగా మారుతుంది. దీనిపై దృష్టి సారించిన పోలీసు, రవాణాశాఖ అధికారులు సమన్వయంతో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతానికి వాహనదారులకు అవగాహన కల్పించి ఫలకాల్లో మార్పులు చేయిస్తున్నారు. రాబోయే రోజుల్ల కేసులు నమోదు చేసి అపరాధ రుసుములు వసూలు చేయనున్నారు.



హైసెక్యూరిటీ నెంబర్ ప్లేట్ నమూనా

కొత్త వాటికి నేరుగా..

కొత్తగా కొనుగోలు చేసే వాహనాలకు సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు హైసెక్యూరిటీ సంఖ్యాఫలకాలు తప్పనిసరిగా ఉండాలి. 2015 జనవరి 17 నుంచి ఇది అమలులోకి వచ్చింది. అప్పటి నుంచి వాహనానికి రిజిస్ట్రేషన్ చేసే సమయంలోనే హైసెక్యూరిటీ సంఖ్యాఫలకానికి కూడా రుసుం చెల్లించే విధంగా నిబంధన పెట్టారు. ద్విచక్రవాహనాలకు రూ.245, ఆటోలకు రూ. 282, కార్లకు రూ.619, లారీలు, ఇతర భారీ వాహనాలకు రూ.649 రుసుం చెల్లించాలి. వాహనచోదకులు ఈ రుసుము కూడా చెల్లిస్తేనే రిజిస్ట్రేషన్ రసీదు వచ్చే విధంగా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేశారు. హైసెక్యూరిటీ సంఖ్యా ఫలకాల వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. దీనిపై రాష్ట్రం, జిల్లా కోడ్, ఆర్టీఏ కార్యాలయం కోడ్‌తోపాటు వాహన సంఖ్య, లేజర్ కోడ్ ఉంటుంది. వాహనం దేశంలో ఎక్కడికి వెళ్లినా ఈ సంఖ్యాఫలకం ఆధారంగా అంతర్జాలం ద్వారా క్షణాల్లో పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు. వాహనం చోరీకి గురైతే ఆచూకీ కనుక్కోవడానికి ఆస్కారం ఉంటుంది.

నిబంధనలు ఇలా..

ద్విచక్ర వాహనాలు, కార్లు, వ్యక్తిగత, రవాణా వాహనాలకు సంఖ్యా ఫలకాలు ఎలా ఉండాలనే దానిపై కొన్ని నిబంధనలు ఉన్నాయి. కొత్తగా కొనుగోలు చేసిన వాహనాలకు హైసెక్యూరిటీ నెంబరు ప్లేట్లు అమర్చుకోవడం తప్పనిసరి కావడంతో వాటి విషయంలో ఎలాంటి సమస్య తలెత్తడం లేదు. పాతవాహనాలకు వచ్చేసరికి ఎవరికి నచ్చినట్లు వారు సంఖ్యా ఫలకాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో సంఖ్యా ఫలకాలపై రవాణాశాఖ నిబంధనలు ఎలా ఉన్నాయో చూద్దాం.

★ వ్యక్తిగత వావాహనాలకు తెలుపు రంగు ఫలకంపై నలుపు రంగుతో సంఖ్యలు రాయాలి. రవాణా వాహనాలకు అయితే పసుపు రంగు ఫలకంపై నలుపు రంగు సంఖ్యలు ఉండాలి.

★ తెలుపు లేదా పసుపు బోర్డుపై నలుపు రంగుతో సంఖ్యలు గుండ్రంగా, స్పష్టంగా ఉండాలి. అక్షరాలు, సంఖ్యలు వంకర టింకరగా ఉండకూడదు.

★ మధ్యలో ఎలాంటి గీతలు, రాతలు ఉండకూడదు.

చర్యలు తప్పవు

మోటారు వాహన చట్ట ప్రకారం సంఖ్యా ఫలకాల వినియోగంపై మార్గదర్శకాలు ఉన్నాయి. కొందరు ఫ్యాన్సీ నెంబర్లంటూ ఇష్టానుసారంగా బోర్డులు రాసుకుంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఫలకాలు ఉన్న వాహనాలను గుర్తించి చర్యలు తీసుకుంటాం. వీటికి సంబంధించి నెలకు సుమారు వంద లోపు కేసులు నమోదు చేస్తున్నాం.

- సీహెచ్ సత్యనారాయణమూర్తి, డీటీసీ

580 ఫలకాలు ఏర్పాటు..

నంబరు ప్లేట్లు లేకుండా, తికమకగా ఉన్న నెంబర్లు ప్లేట్లతో ఉన్న వాహనాలపై దృష్టి సారించాం. ముందుగా చోదకులకు అవగాహన కల్పిస్తున్నాం. ప్రత్యేక డ్రైవ్ ద్వారా ఇప్పటి వరకు 580 ద్విచక్ర వాహనాలు, కార్లకు నిబంధనల మేరకు సంఖ్యా ఫలకాలను ఏర్పాటు చేయించాం. త్వరలో ఇలాంటి వాహనదారులపై కేసులు నమోదు చేసి రూ.500 నుంచి రూ. వెయ్యి వరకు జరిమానా విధిస్తాం.

- ఎ. శ్రీనివాసరావు, ట్రాఫిక్ డీఎస్పీ